


తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక




హైదరాబాద్ సంపుటి:05 సంచిక :202 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 12, వెల. 6రూ/ మంగళవారం- 27 - జనవరి - 2026

## రూ.400 కోట్లతో తిరుపతి రావాల్సిన కంటైనర్ దోపిడీ... స్పందించిన కర్ణాటక హోంమంత్రి



- గోవా-కర్ణాటక సరిహద్దుల్లోని చర్లకొండ మార్గంలో
- రూ.400 కోట్లతో తరలిస్తున్న కంటైనర్ దోపిడీ
- మహారాష్ట్ర పోలీసులు విచారణ జరుపుతున్నట్లు తెలిపిన హోంమంత్రి
- నాసిక్ ప్రాంతంలో కొంతమంది అనుమానితులను అరెస్టు చేసినట్లు వెల్లడి

ఢిల్లి : రూ. 400 కోట్లను తరలిస్తున్న కంటైనర్‌ను దొంగిలించినట్లు మహారాష్ట్ర పోలీసులు తెలిపారని కర్ణాటక హోంమంత్రి జి. పరమేశ్వర పేర్కొన్నారు. గోవా-కర్ణాటక సరిహద్దుల్లోని చర్లకొండ మార్గంలో రూ. 400 కోట్లను తరలిస్తున్న కంటైనర్‌ను దోపిడీ దొంగలు దారి మళ్లించిన వ్యవహారంపై ఆయన స్పందించారు. బాధితులు కర్ణాటక పోలీసులకు ఫిర్యాదు చేస్తే దర్యాప్తు చేయడానికి సిద్ధమని, ఈ ఘటనలో వాస్తవాలు వెలుగు చూస్తాయని ఆయన అన్నారు. కర్ణాటక సరిహద్దుల్లో దోపిడీ జరగగా, మిగతా..2లో

## భారత్‌తో మాది చారిత్రక బంధం



- ప్రపంచంలోనే పురాతన, అతిపెద్ద ప్రజాస్వామ్యాల
- మధ్య చారిత్రక బంధం ఉందన్న ట్రంప్
- భారతీయులకు విషెస్ చెప్పిన అమెరికా
- విదేశాంగ మంత్రి మార్కో రూబియో
- ద్వైపాక్షిక సంబంధాలను మరింత
- ముందుకు తీసుకెళతామని వెల్లడి

ఢిల్లి : భారత్ 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, భారత ప్రభుత్వానికి, ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. మిగతా..2లో

### వారందరూ దేశానికి
## గట్టి పునాదులు వేశారు




- గాంధీభవన్‌లో 77వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.
- టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ జాతీయ జెండాను ఎగురవేశారు.
- వారందరూ దేశానికి గట్టి పునాదులు వేశారు

### తెలంగాణలో ఘనంగా రిపబ్లిక్ డే వేడుకలు..
# జాతీయ జెండా ఎగరేసిన గవర్నర్
### తెలంగాణ వ్యాప్తంగా ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

- సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో జెండా ఆవిష్కరించిన గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ
- కార్యక్రమానికి హాజరైన డిప్యూటీ సీఎం, మంత్రులు, స్పీకర్
- అసెంబ్లీ, మండలి, సచివాలయంలోనూ రిపబ్లిక్ డే సంబరాలు



హైదరాబాద్: తెలంగాణ వ్యాప్తంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన రాష్ట్రస్థాయి అధికారిక కార్యక్రమంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన సాయుధ దళాల గౌరవ వందనం స్వీకరించారు. ఈ వేడుకలకు మిగతా..2లో

### మున్సిపల్ ఎన్నికల్లో పోటీ
## చేస్తామన్న కోదండరాం




- కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత, అసంతృప్తి ఉంది
- ఈ విషయాన్ని పార్టీ అధిష్ఠానం దృష్టికి తీసుకువెళతామన్న కోదండరాం
- కాంగ్రెస్ పార్టీతో పొత్తుపై ఇంకా నిర్ణయం తీసుకోలేదని స్పష్టీకరణ

### ఎర్రకోటలో 'భారత్ పర్వ్ 2026'
### ఈనెల 31 వరకు శకటాల ప్రదర్శన



- జనవరి 26 నుంచి భారత్ పర్వ్ ఉత్సవ్
- ఆరు రోజుల పాటు సాంస్కృతిక, పర్యాటక మహోత్సవం

ఢిల్లి : గణతంత్ర దినోత్సవ వేడుకలో భాగంగా కేంద్ర నిర్వహించే వార్షిక జాతీయ సాంస్కృతిక, పర్యాటక ఉత్సవం మిగతా..2లో

## కర్తవ్యపథ్‌లో జాతీయ జెండాను ఆవిష్కరించిన రాష్ట్రపతి ముర్ము

- కర్తవ్యపథ్‌లో ఘనంగా 77వ గణతంత్ర వేడుకలు
- వేడుకలపై పూలవర్షం కురిపించిన 4 ఎంఐ-17 హెలికాప్టర్లు
- పరేడ్‌లో పాల్గొన్న ఐరోపా సమాఖ్యకు చెందిన సైనిక బృందం
- ఆపరేషన్ సిందూర్ ఆయుధ వ్యవస్థను ప్రదర్శించిన త్రివిధదళాలు




ఢిల్లి : దేశ రక్షణ సామర్థ్యాన్ని, సాంస్కృతిక వైభవాన్ని చాటుతూ 77వ గణతంత్ర వేడుకలు దేశ రాజధాని దిల్లీలో అంబరాన్నంటాయి. కర్తవ్యపథ్‌లో జరిగిన వేడుకల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము. తొలుత రాష్ట్రపతి భవన్ నుంచి విదేశీ అతిథులతో కలిసి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సంప్రదాయ గుర్రపు బగ్గీలో అశ్విక దళంతో కలిసి కర్తవ్యపథ్‌కు బయలుదేరారు. కర్తవ్య పథక్‌కు చేరుకున్న రాష్ట్రపతికి, విదేశీ అతిథులు యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో కోస్టా, యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డెర్ లేయన్‌కు ఉపరాష్ట్రపతి, ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులు స్వాగతం పలికారు. వేదికపైకి చేరుకున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జాతీయ జెండాను ఆవిష్కరించి

### భారత్ విజయం ప్రపంచాన్ని
## స్థిరంగా మారుస్తుంది'

- గణతంత్ర దినోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరు కావడంపై ఉర్సులా కామెంట్స్
- మోదీతో మంగళవారం శిఖరాగ్ర భేటీ-భారత్ ఈయూ వాణిజ్య ఒప్పందంపై కీలక ప్రకటన



ఢిల్లి : భారత్ విజయం ప్రపంచాన్ని మరింత స్థిరంగా, సంపన్నంగా, సురక్షితంగా ఉంచుతుందని యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డర్ లేయెన్ వ్యాఖ్యానించారు. దిల్లీలోని కర్తవ్య పథ్‌లో నిర్వహించిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఉర్సులా వాన్ డర్ లేయెన్‌తో పాటు యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో కోస్టా కూడా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేడుకల్లో పాల్గొనడం తన జీవితంలో గౌరవకరమైన క్షణమని ఉర్సులా తెలిపారు. మిగతా..2లో

### కలిసికట్టుగా పనిచేస్తే దేశంలోనే
### ఆదర్శ నియోజకవర్గంగా మంగళగిరి




- ఆత్మకూరులో నూతనంగా నిర్మించిన లూథరన్ చర్చిని ప్రారంభించిన మంత్రి
- దేవుడు పెట్టే పరీక్షలను జయించే శక్తిని కూడా ఇస్తాడని ఉద్బోధ
- కులమతాలకు అతీతంగా ఐక్యంగా పనిచేసి అభివృద్ధి సాధిద్దామన్న లోకేశ్
- కష్టాల్లో ఉన్న తోటివారికి అండగా నిలవాల్సిన బాధ్యత మనపై ఉందని వ్యాఖ్య

### హార్వర్డ్ యూనివర్సిటీలో విద్యాభ్యాసం
# మొదలుపెట్టిన సీఎం రేవంత్ రెడ్డి

- హార్వర్డ్ యూనివర్సిటీలో విద్యార్థిగా మారిన సీఎం రేవంత్ రెడ్డి
- 'లీడర్‌షిప్ ఇన్ 21వ శతాబ్దం' కోర్సులో చేరిక
- భారీ హిమపాతం, ప్రతికూల వాతావరణంలోనే తరగతులకు హాజరు
- సీఎం అమెరికా పర్యటనపై ప్రతిపక్ష బీజేపీ విమర్శలు
- ప్రజా బాధ్యతల కంటే వ్యక్తిగత ఆకాంక్షలకే ప్రాధాన్యతా అని ప్రశ్న




హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికాలోని ప్రఖ్యాత హార్వర్డ్ యూనివర్సిటీలో తన ఎగ్జిక్యూటివ్ ఎడ్యుకేషన్ కార్యక్రమాన్ని మొదలుపెట్టారు. మసాచుసెట్స్‌లోని కేంబ్రిడ్జ్‌లో ఉన్న కెన్నడీ స్కూల్‌లో 'లీడర్‌షిప్ ఇన్ ది 21వ సెంచరీ: కేయాస్, కాన్‌ఫ్లిక్ట్, అండ్ కరేజ్' అనే కోర్సులో ఆయన చేరారు. ఆదివారం స్థానిక కాలమానం ప్రకారం ప్రోగ్రామ్ ఓరియంటేషన్, సహ విద్యార్థుల పరిచయంతో తరగతులు మొదలయ్యాయని ముఖ్యమంత్రి కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. సోమవారం ఉదయం 7 గంటల నుంచి

### అమరావతిలో తొలిసారి నిర్వహించిన
## గణతంత్ర వేడుకలు అద్భుతం




- ★ ఈ వేడుకలు రాష్ట్ర భవిష్యత్ లక్ష్యాలకు అద్దం పట్టాయన్న పవన్
- ★ సీఎం చంద్రబాబు నేతృత్వంలో అమరావతి విశ్వనగరం అవుతుందని ఆకాంక్ష
- ★ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన ఉంటుందని హామీ

మొదటి పేజీ తరువాయి

## హార్వర్డ్ యూనివర్సిటీలో విద్యాభ్యాసం మొదలుపెట్టిన సీఎం రేవంత్ రెడ్డి

సాయంత్రం 6 గంటల వరకు తరగతులు జరుగుతున్నాయి. ఈ సమయంలో సీఎం రేవంత్ రెడ్డి వివిధ తరగతులు, కేస్ స్టడీ అనాలిసిస్, కన్సల్టేటివ్ గ్రూప్ వర్క్‌లో పాల్గొంటున్నారు. ఈ కోర్సులో భాగంగా ఆయన ఇతర విద్యార్థులతో కలిసి అసైన్‌మెంట్లు, హోంవర్క్, గ్రూప్ ప్రాజెక్టులు పూర్తి చేయాల్సి ఉంటుంది. జనవరి 30 వరకు ఈ తరగతులు కొనసాగుతాయి. కోర్సు పూర్తయ్యాక రేవంత్ రెడ్డి హార్వర్డ్ నుంచి సర్టిఫికెట్ అందుకుంటారు. స్వతంత్ర భారత చరిత్రలో ఒక ముఖ్యమంత్రి పదవిలో ఉండగా ఐవీ లీగ్ యూనివర్సిటీలో ఇలాంటి కోర్సులో చేరడం ఇదే తొలిసారని సీఎంవో పేర్కొంది. ఐదు ఖండాలకు చెందిన 20కి పైగా దేశాల నుంచి వచ్చిన వారు ఈ తరగతులకు హాజరవుతున్నారు. మరోవైపు, బోస్టన్ ప్రాంతంలో 'ఫెర్న్' అనే మంచు తుపాను కారణంగా అత్యవసర పరిస్థితి నెలకొంది. రెండు అడుగుల మేర హిమపాతం, మైనస్ 20 డిగ్రీల కంటే తక్కువ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఇంతటి ప్రతికూల వాతావరణంలోనూ రేవంత్ రెడ్డి తరగతులకు హాజరవుతున్నారు. గత వారం స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరిగిన వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ సదస్సులో పాల్గొన్న అనంతరం ఆయన నేరుగా అమెరికా వెళ్లారు. అయితే, సీఎం రేవంత్ రెడ్డి హార్వర్డ్‌లో కోర్సులో చేరడంపై ప్రతిపక్ష బీజేపీ విమర్శలు గుప్పించింది. నాయకత్వం అనేది స్వల్పకాలిక కోర్సుల ద్వారా కాకుండా, పాలన, జవాబుదారీతనం, క్షేత్రస్థాయిలో ఫలితాల ద్వారా నిరూపించుకోవాలని బీజేపీ రాష్ట్ర ప్రధాన అధికార ప్రతినిధి ఎన్.వి. సుభాష్ వ్యాఖ్యానించారు. "ఇలాంటి అకడమిక్ కోర్సులను జీవితంలో ముందే పూర్తి చేయాల్సింది కదా?" అని ఆయన ప్రశ్నించారు. ముఖ్యమంత్రికి అసలైన తరగతి గది ఆయన పాలిస్తున్న రాష్ట్రమే కానీ, విదేశీ క్యాంపస్ కాదని ఎద్దేవా చేశారు. ఈ పర్యటన ప్రజా బాధ్యతల కంటే వ్యక్తిగత ఆకాంక్షలకు ప్రాధాన్యత ఇస్తున్నట్లుగా ఉందని, దీనికి అవుతున్న ఖర్చుపైనా ఆయన సందేహాలు వ్యక్తం చేశారు.

## అమరావతిలో తొలిసారి నిర్వహించిన గణతంత్ర వేడుకలు అద్భుతం

అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో తొలిసారిగా నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకలు అద్భుతంగా జరిగాయని, ఈ కార్యక్రమం రాష్ట్ర భవిష్యత్ లక్ష్యాలకు అద్దం పట్టిందని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అభివర్ణించారు. 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న అనంతరం ఆయన సోమవారం తన స్పందనను తెలియజేశారు. నేలపాడులోని పరేడ్ మైదానంలో జరిగిన ఈ వేడుకల్లో పాల్గొనడం ఎంతో ఆనందాన్నిచ్చిందని పవన్ పేర్కొన్నారు. ప్రదర్శనలో పాల్గొన్న 22 శకటాలు రాష్ట్ర ప్రగతిని చక్కగా ప్రతిబింబించాయని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో అమరావతి సకల సౌకర్యాలతో విశ్వనగరంగా అభివృద్ధి చెందాలని తాను ఆకాంక్షిస్తున్నట్లు వివరించారు. ఈ వేడుకల వేదికపై నుంచి గవర్నర్ అబ్దుల్ నజీర్ చేసిన ప్రసంగం రాష్ట్ర భవిష్యత్తుకు మార్గనిర్దేశం చేసిందని కొనియాడారు. భారత రాజ్యాంగ స్ఫూర్తిని కొనసాగిస్తూ రాష్ట్రాభివృద్ధిని ముందుకు తీసుకువెళతామని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. తమ కూటమి ప్రభుత్వం వేసే ప్రతి అడుగు ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా, రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ మరోసారి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

## మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేస్తామన్న కోదండరాం

హైదరాబాద్: తెలంగాణ జన సమితి అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం కాంగ్రెస్ ప్రభుత్వంపై సంచలన వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత, అసంతృప్తి నెలకొన్నాయని అన్నారు. ఈ విషయాన్ని కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం దృష్టికి తీసుకువెళతానని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీతో పొత్తుపై ఇంకా నిర్ణయం తీసుకోలేదని ఆయన స్పష్టం చేశారు. అధికార పార్టీకి తమ నిర్ణయాన్ని తెలియజేశామని పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల అంశానికి సంబంధించి కాంగ్రెస్ పార్టీని సంప్రదించామని, ఆ పార్టీ నిర్ణయం కోసం వేచి చూస్తున్నామని ఆయన అన్నారు. తాము మాత్రం పోటీ చేయాలని నిర్ణయించుకున్నామని స్పష్టం చేశారు. సింగరేణిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క తెలంగాణ బిడ్డపై ఉందని కోదండరాం అన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ సింగరేణిని కార్పొరేట్ శక్తుల చేతిలో బందీ కానివ్వబోమని ఉద్ఘాటించారు. తాను కూడా ఫోన్ ట్యాపింగ్ బాధితుడినేనని ఆయన వెల్లడించారు. అక్రమంగా ఫోన్ ట్యాపింగ్ చేసినప్పుడు లేని భయం, విచారణ సమయంలో ఎందుకు వచ్చిందని ప్రశ్నించారు. అమరవీరుల త్యాగంతో సాధించిన తెలంగాణలో ప్రజలు పదేళ్లు అధికారమిస్తే బీఆర్ఎస్ ప్రభుత్వం అవినీతికి పాల్పడిందని ఆయన విమర్శించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో కేసీఆర్ కుటుంబం తప్ప ఎవరూ బాగుపడలేదని దుయ్యబట్టారు. ప్రజా సమస్యల పరిష్కారంలో తెలంగాణ జన సమితి కార్యకర్తలు అంకితభావంతో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వడానికి మూడు కారణాలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు.

## వారందరూ దేశానికి గట్టి పునాదులు వేశారు

హైదరాబాద్, జనవరి 26: స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొనని పెద్దలు 2014 నుంచి అధికారంలోకి వచ్చారని, వారు రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నాలు చేస్తున్నారని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌విమర్శించారు. హైదరాబాద్ గాంధీభవన్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. టీపీసీసీ అధ్యక్షుడు జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ పేరును తొలగించాలని మన్రేగా పథకాన్ని రద్దు చేస్తున్నారని.. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ చిత్రాలు కనిపిస్తాయని బీజేపీ ప్రభుత్వం కుట్రలు చేస్తోందని ఆరోపించారు. 2014 వరకు యూపీఏ ప్రభుత్వం తీసుకొచ్చిన సంక్షేమ పథకాలను తొలగిస్తున్నారని మండిపడ్డారు. ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కుతున్నారని, లౌకికవాదానికి తూట్లు పొడుస్తున్నారని, కులాలు- మతాల మధ్య చిచ్చు పెడుతున్నారని మహేష్ గౌడ్ ఆరోపణలు గుప్పించారు. కేసీఆర్ హయాంలో తెలంగాణలో ఆర్థిక విధ్వంసం జరిగిందని... సీఎం రేవంత్ రెడ్డి ఆర్థిక విధ్వంసం నుంచి వికాసం వైపు నడిపిస్తున్నారని పేర్కొన్నారు. ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ సూచనలతో తెలంగాణను ముందుకు తీసుకెళ్తున్నామని చెప్పారు. కుల సర్వేతో యావత్ రాష్ట్రాలు తెలంగాణ వైపు చూస్తున్నాయని తెలిపారు. బీసీలకు 40 శాతం రిజర్వేషన్లు ఇవ్వడానికి, నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వడానికి కట్టుబడి ఉన్నామని తెలిపారు.

## రూ.400 కోట్లతో తిరుపతి రావాల్సిన కంటైనర్ దోపిడీ... స్పందించిన కర్ణాటక హోంమంత్రి

మహారాష్ట్రలోని నాసిక్‌లో కేసు నమోదైంది. కొన్ని రాష్ట్రాల్లో త్వరలో నిర్వహించే అసెంబ్లీ ఎన్నికలకు ఈ డబ్బు కాంగ్రెస్ పార్టీ తరలిస్తోందని బీజేపీ ఆరోపిస్తోంది. అయితే ఈ ఆరోపణలను కాంగ్రెస్ కొట్టి పారేస్తోంది. గుజరాత్, మహారాష్ట్ర, గోవాలలో బీజేపీయే అధికారంలో ఉందని కర్ణాటక కాంగ్రెస్ మంత్రులు గుర్తు చేశారు. కాగా, కర్ణాటక సరిహద్దుల్లో కంటైనర్‌ను దొంగిలించగా, మహారాష్ట్ర పోలీసులు విచారణ జరుపుతున్నారని, దర్యాప్తు కోసం ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని నియమించినట్లు జి. పరమేశ్వర చెప్పారు. నాసిక్ ప్రాంతంలో కొంతమంది అనుమానితులను అరెస్టు చేసినట్లు తెలిపారు. దర్యాప్తు పూర్తయిన తర్వాత అన్ని విషయాలు తెలుస్తాయని ఆయన అన్నారు. గోవా-కర్ణాటక సరిహద్దుల్లోని చర్లకొండ మార్గంలో రూ. 400 కోట్లను తరలిస్తున్న కంటైనర్‌ను దోపిడీ దొంగలు దారి మళ్లించారు. ఆ వాహనం గుజరాత్ నుంచి మహారాష్ట్ర, గోవా మీదుగా కర్ణాటకలో ప్రవేశించి తిరుపతికి చేరాల్సి ఉంది. దీనిని ఎవరు దారి మళ్లించారనే అంశంపై మహారాష్ట్ర ప్రత్యేక దర్యాప్తు బృందం విచారణ జరుపుతోంది.

## భారత్‌తో మాది చారిత్రక బంధం

ప్రపంచంలోనే అత్యంత పురాతన, అతిపెద్ద ప్రజాస్వామ్య దేశాలుగా అమెరికా, భారత్‌ల మధ్య చారిత్రాత్మక బంధం ఉందని ఆయన కొనియాడారు. సోమవారం ట్రంప్ సందేశాన్ని భారత్‌లోని అమెరికా రాయబార కార్యాలయం సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్ లో పంచుకుంది. "మీ 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా అమెరికా ప్రజల తరఫున భారత ప్రభుత్వానికి, ప్రజలకు నా హృదయపూర్వక అభినందనలు" అని ట్రంప్ తన సందేశంలో పేర్కొన్నారు. అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో కూడా భారత ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. రానున్న ఏడాదిలో ఉమ్మడి లక్ష్యాల సాధనకు కలిసి పనిచేయడానికి ఎదురుచూస్తున్నట్లు ఆయన ఆకాంక్షించారు. "రక్షణ, ఇంధనం, కీలక ఖనిజాలు, అభివృద్ధి చెందుతున్న టెక్నాలజీ రంగాల్లో మన మధ్య బలమైన సహకారం ఉంది. క్వాడ్ వేదికగా బహుళస్థాయి భాగస్వామ్యంతో ఇరు దేశాలకు, ఇండో-పసిఫిక్ ప్రాంతానికి ప్రయోజనం చేకూరుతోంది" అని రూబియో తన ప్రకటనలో వివరించారు. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి, చాటుతూ దేశ రాజధాని ఢిల్లీలో జాతీయ పరేడ్, దేశవ్యాప్తంగా వేడుకలు నిర్వహిస్తారు.

## తెలంగాణలో ఘనంగా రిపబ్లిక్ డే వేడుకలు.. జాతీయ జెండా ఎగరేసిన గవర్నర్

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, శ్రీధర్ బాబు, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్, మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి హాజరయ్యారు. అంతకుముందు తెలంగాణ అసెంబ్లీ ప్రాంగణంలో స్పీకర్ గడ్డం ప్రసాద్, శాసనమండలిలో ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. రాష్ట్ర సచివాలయంతో పాటు జిల్లా కేంద్రాలు, ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థల్లోనూ రిపబ్లిక్ డే వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేశం కోసం ప్రాణాలర్పించిన స్వాతంత్ర్య సమరయోధులను, రాజ్యాంగ నిర్మాతలను స్మరించుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో దేశభక్తి వాతావరణం నెలకొంది.

# కలిసికట్టుగా పనిచేస్తే దేశంలోనే ఆదర్శ నియోజకవర్గంగా మంగళగిరి

మొదటి పేజీ తరువాయి



అమరావతి : అందరూ ఐక్యంగా, కలిసికట్టుగా పనిచేస్తే మంగళగిరి నియోజకవర్గాన్ని దేశంలోనే ఒక ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుకోవచ్చని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. సోమవారం నాడు మంగళగిరి పట్టణంలోని ఆత్మకూరులో ఆంధ్ర ఇవాంజిలికల్ లూథరన్ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన క్రీస్తు కరుణాలయం (లూథరన్ చర్చి) ప్రతిష్టా మహోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన రిబ్బన్ కట్ చేసి నూతన చర్చిని ప్రారంభించడంతో పాటు, శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం చర్చి ప్రాంగణంలో మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో చర్చి పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, "దేవుడు మనకు పరీక్షలు పెడతాడు. కానీ, ఆ పరీక్షలను జయించే శక్తిని కూడా ఆయనే మనకు ప్రసాదిస్తాడు. ఎవరూ ఊహించని విధంగా ఈ మందిరాన్ని పునర్నిర్మించుకోవడం గొప్ప విషయం. కష్టాల్లో ఉన్న మన తోటివారిని ఆదుకోవడం, వారికి అండగా నిలవడం మనందరి బాధ్యత" అని ఉద్బోధించారు. ఏడాదిలోపే చర్చి నిర్మాణాన్ని పూర్తి చేయాలన్న సంకల్పం నెరవేరిందని, పట్టుదలతో పనిచేసిన పునర్నిర్మాణ కమిటీ సభ్యులను ఆయన అభినందించారు. చేయి చేయి కలిపితే ఏదైనా సాధించవచ్చనడానికి ఈ నిర్మాణమే ఒక ఉదాహరణ అని కొనియాడారు. ఈ మందిర నిర్మాణంలో పాలుపంచుకునే అవకాశం దేవుడు తనకు కల్పించడం అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. ఈ రోజుల్లో చిన్న చిన్న విషయాలకే యువత, విద్యార్థులు ఆందోళన చెందుతున్నారని లోకేశ్ ఆవేదన వ్యక్తం చేశారు. "పరీక్షల్లో తక్కువ మార్కులు వచ్చాయని కొందరు విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఇది చాలా బాధాకరం. దేవుడు పెట్టే పరీక్షలను సంకల్ప బలంతో జయించాలి" అని ఆయన హితవు పలికారు. తన రాజకీయ జీవితాన్ని ఉదాహరణగా చూపుతూ, "2019లో మంగళగిరిలో పోటీ చేసి ఓటమి పాలయ్యాను. అయినా నేను భయపడలేదు. మరింత కసితో పనిచేసి ప్రజలకు దగ్గరయ్యాను. ఓటమిని ఒక పరీక్షగా స్వీకరించి ముందుకు సాగాను" అని గుర్తుచేశారు. కులాలు, మతాలు వేరైనా అందరం కలిసికట్టుగా ముందుకు సాగుతూ కష్టాలను ఎదుర్కొందామని, దేవుడి ఆశీస్సులతో మంగళగిరిని అభివృద్ధి చేసుకుందామని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పద్మశాలీ కార్పొరేషన్ ఛైర్మన్ నందం అబద్దయ్య, గుంటూరు పార్లమెంట్ టీడీపీ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, ఏపీఐఐసీ డైరెక్టర్ కనికళ్ల చిరంజీవి, ఏఈఎల్సీ అడ్మినిస్ట్రేటర్ పి.యస్ జోసఫ్, రైట్.రెవరెండ్ డాక్టర్ ఎస్.జే బాబూరావు, రెవరెండ్ డాక్టర్ కొడాలి విజయ్, రెవరెండ్ జే.ఏసురత్నం, సంఘ పెద్దలు, పాస్టర్లు, క్రైస్తవ సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం మంత్రి అందరితో కలిసి ఫోటోలు దిగారు.

# 'భారత్ విజయం ప్రపంచాన్ని స్థిరంగా మారుస్తుంది'

మొదటి పేజీ తరువాయి

" భారత్ విజయం ప్రపంచాన్ని మరింత స్థిరంగా మారుస్తుంది. దాని ఫలితాలు మనందరికీ లాభమే" అంటూ ఆమె సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా పోస్టు చేశారు.

మోదీతో కీలక భేటీ

మంగళవారం ప్రధాని నరేంద్ర మోదీతో ఉర్సులా వాన్ డర్ లేయెన్, ఆంటోనియో కోస్టా కలిసి శిఖరాగ్ర స్థాయి చర్చలు జరపనున్నారు. ఈ భేటీలో భారత్ ఈయూ మధ్య దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని ఖరారు చేసే అవకాశాలు ఉన్నాయని అధికార వర్గాలు తెలిపాయి. ఈ ఒప్పందం కుదిరితే ఇరు దేశాల మధ్య వాణిజ్య సంబంధాలకు కొత్త దిశ లభించనుంది.

మదర్ ఆఫ్ ఆల్ డీల్స్ దిశగా!

ఇటీవల దావోస్‌లో జరిగిన వరల్డ్ ఎకనామిక్ ఫోరంలో మాట్లాడిన ఉర్సులా, భారత్- ఈయూ ఒప్పందాన్ని మదర్ ఆఫ్ ఆల్ డీల్స్ గా కొందరు అభివర్ణిస్తున్నారని పేర్కొన్నారు. ఈ ఒప్పందం ద్వారా రెండు బిలియన్ల జనాభా కలిగిన భారీ మార్కెట్ ఏర్పడుతుందని, ఇది ప్రపంచ జీడీపీలో దాదాపు పావు వంతు వాటా కలిగి ఉంటుందని చెప్పారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశాలతో వ్యాపార సంబంధాలు పెంచుకోవడమే యూరప్ లక్ష్యమని ఆమె స్పష్టం చేశారు.

భారత్ పాత్రపై ఉర్సులా ప్రశంసలు

గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొనేందుకు దిల్లీకి వచ్చే ముందు కూడా భారత్ పై ప్రశంసలు కురిపించారు ఉర్సులా. భారత్ వేగంగా ఎదుగుతున్న దేశంగా ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తోందని ఆమె పేర్కొన్నారు. ప్రజాస్వామ్యం, అభివృద్ధి, అంతర్జాతీయ భాగస్వామ్యాల విషయంలో భారత్ చూపుతున్న నాయకత్వం ప్రశంసనీయం అన్నారు. ప్రపంచ స్థిరత్వానికి భారత్ శక్తిమంతమైన భాగస్వామిగా మారిందని ఆమె వ్యాఖ్యానించారు.

భారత్- ఈయూ వాణిజ్య సంబంధాలు

ప్రస్తుతం యూరోపియన్ యూనియన్ భారత్‌కు అతిపెద్ద వాణిజ్య భాగస్వామిగా ఉంది. 202324 ఆర్థిక సంవత్సరంలో ఇరు పక్షాల మధ్య సరుకుల వాణిజ్యం 135 బిలియన్ డాలర్లకు చేరింది. 2007లో ప్రారంభమైన ఈ ఒప్పంద చర్చలు 2013లో నిలిచిపోయాయి. అనంతరం 2022లో మళ్లీ ప్రారంభమయ్యాయి. ఇప్పుడు చివరి దశకు చేరుకున్నాయని అధికారులు చెబుతున్నారు.

కార్లపై సుంకాల తగ్గింపు ప్రతిపాదన

ఈ ఒప్పందంలో భాగంగా యూరోపియన్ యూనియన్ నుంచి దిగుమతి చేసే కార్లపై భారత్ భారీగా సుంకాలు తగ్గించే అవకాశం ఉంది. ప్రస్తుతం 110 శాతం వరకు ఉన్న దిగుమతి సుంకాలను 40 శాతానికి తగ్గించే ప్రతిపాదనపై చర్చలు జరుగుతున్నాయి. మొదటి దశలో 15 వేల యూరోలకుపైగా ధర ఉన్న పరిమిత సంఖ్యలో కార్లపై పన్ను తగ్గింపులు అమలు చేయనున్నారు. క్రమంగా వీటిని 10 శాతం వరకు తగ్గించే యోచన ఉంది.

యూరోపియన్ కార్లకు భారత్ మార్కెట్

ఈ మార్పులతో వోక్స్‌వాగన్, మెర్సిడెస్ బెంజ్, బీఎండబ్ల్యూ వంటి యూరోపియన్ కార్ల కంపెనీలకు భారత్ మార్కెట్ మరింత సులభమవుతుంది. ఆటోమొబైల్ రంగంతో పాటు ఐటీ, ఫార్మా, పునరుత్పాదక శక్తి వంటి రంగాల్లోనూ పెట్టుబడులు పెరిగే అవకాశం ఉంది. ఒప్పందం కుదిరితే భారత్‌ఈయూ మధ్య వ్యాపారం మాత్రమే కాదు, రాజకీయ, వ్యూహాత్మక భాగస్వామ్యాలు కూడా మరింత బలోపేతం కానున్నాయి. గ్లోబల్ స్థాయిలో చైనా, అమెరికాతో పోటీ పడే శక్తివంతమైన ఆర్థిక బ్లాక్‌గా భాగస్వామ్యం నిలుస్తుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# కర్తవ్యపథ్‌లో జాతీయ జెండాను ఆవిష్కరించిన రాష్ట్రపతి ముర్ము

మొదటి పేజీ తరువాయి

వందనం సమర్పించారు. వెంటనే సైనికులు గౌరవ సూచకంగా శతఘ్నులు పేల్చారు.

### శుభాంశుశుక్లాకు అశోకచక్ర పురస్కారం ప్రదానం చేసిన రాష్ట్రపతి

అనంతరం రోదసీ యాత్ర చేసిన గ్రూప్ కెప్టెన్ శుభాంసు శుక్లాకు రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము అశోక్ చక్రను ప్రదానం చేశారు. తర్వాత జరిగిన గణతంత్ర దినోత్సవ పరేడ్‌లో మొదట కళాకారులు తమ ప్రదర్శనతో ఆకట్టుకున్నారు. ఆంధ్రప్రదేశ్ సహా వివిధ రాష్ట్రాల కళాకారులు తమ వాద్య పరికరాలతో వన్ ఇండియా స్ఫూర్తిని చాటారు. నాలుగు 17 హెలికాప్టర్లు సభికులపై పూల వర్షం కురిపించాయి. సైన్యంలో వివిధ విభాగాలకు నాయకత్వం వహిస్తున్నసైనిక ఉన్నతాధికారులు రాష్ట్రపతికి వందనం సమర్పించారు. అనంతరం యూరోపియన్ యూనియన్‌కు చెందిన సైనికులు కర్నల్ ఫ్రెడరిక్ సైమన్ నేతృత్వంలో వందనం సమర్పించారు. తర్వాత భారత సైనిక సామర్థ్యాన్ని చాటుతూ జరిగిన పరేడ్ ఆద్యంతం ఆకట్టుకుంది. ఆశ్విక దళం తర్వాత వివిధ ఆయుధాలను ప్రదర్శించారు. ఇదే సమయంలో మూడు ధ్రువ్ హెలికాప్టర్లు ఆపరేషన్ సిందూర్ జెండాను ప్రదర్శించాయి. ఒక పక్క టీ-90 అర్జున యుద్ధ ట్యాంకులు, టీ-90 భీష్మ యుద్ధ ట్యాంకులు పరేడ్‌లో ప్రదర్శనకు రాగా అదే సమయంలో గగన తలంలో అపాచీ హెలికాప్టర్లు దూసుకెళ్లాయి. బీఎంపీ-3 ఇన్‌ఫాంట్రీ యుద్ధ వాహనం, నాగ్ మిసైల్ వ్యవస్థను ప్రదర్శించారు. అన్ని రకాల ఉపరితలాలపైనా ప్రయాణించే వాహనాలు, మనుషులు లేకుండానే నియంత్రించే యుద్ధ వాహనాలను ప్రదర్శించారు. పైలెట్లు అవసరం లేకుండానే లక్ష్యాలను కచ్చితంగా మానవ రహిత విమానాలైన దివ్యాస్త్ర, శక్తిబాన్‌లు ఆకట్టుకున్నాయి. అత్యంత ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో తయారైన ధనుష్, అమోఘ్ గన్ వ్యవస్థలు పరేడ్‌లో పాల్గొన్నాయి. 52 కాలిబర్ ఆర్టిలరీ గన్స్, దేశ రక్షణకే తలమానికమైన బ్రహ్మోస్ క్షిపణి వ్యవస్థ, సూర్యాస్త్ర క్షిపణి వ్యవస్థలు ఆకట్టుకున్నాయి. శత్రులక్ష్యాలను చేధించడమే కాకుండా ప్రత్యర్థులు ప్రయోగించే ఆయుధాలను నిర్వీర్యం చేసే శక్తి ఉన్న ఆకాశ్ గగనతల రక్షణ వ్యవస్థ, అభ్ర ఆయుధ వ్యవస్థలను పరేడ్‌లో ప్రదర్శించారు. ఉపరితలం నుంచి గగనతలంలోని లక్ష్యాల కోసం అభివృద్ధి చేసిన మీడియా రేంజ్ మిసైల్ వ్యవస్థ కూడా పరేడ్‌లో పాల్గొంది. భారత సైన్యానికి చెందిన డ్రోన్ శక్తిని ఈగల్ ఆన్ ఆర్మ్ పేరుతో ప్రదర్శించారు.ఆపరేషన్ సిందూర్ సమయంలో త్రివిధ దళాలను సమన్వయ పరిచిన ఇంటిగ్రేటెడ్ ఆపరేషన్ సెంటర్ నమూనా ఆకట్టుకుంది.



గణతంత్ర దినోత్సవం వేళ అమరవీరులకు ప్రధాని మోదీ నివాళి

అంతకుముందు గణతంత్ర దినోత్సవం వేళ దేశం కోసం పోరాడిన అమరవీరులకు ప్రధాని నరేంద్ర మోదీ నివాళులు అర్పించారు. తొలుత దిల్లీలోని వార్ మెమోరియల్ వద్దకు వెళ్లిన ప్రధానికి రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, త్రివిధ దళాధిపతులు స్వాగతం పలికారు. తర్వాత వార్ మెమోరియల్ వద్దకు చేరుకున్న ప్రధాని మోదీ పుష్పాంజలి సమర్పించారు. దేశం కోసం పోరాడిన వీరులకు, త్రివిధ దళాల అధిపతులతో కలిసి వందనం చేశారు. తర్వాత అక్కడి పుస్తకంలో తన సందేశం రాశారు.

# ఎర్రకోటలో 'భారత్ పర్వ్ 2026' ఈనెల 31 వరకు శకటాల ప్రదర్శన

మొదటి పేజీ తరువాయి



'భారత్ పర్వ్' సోమవారం నుంచి ప్రారంభం కానుంది. ఈ జనవరి 26 నుంచి 31 వరకు దిల్లీలోని ఎర్రకోట ప్రాంగణంలో జరగనుంది. ఈ మేరకు పర్యాటక మంత్రిత్వ శాఖ తెలిపింది. దీనిని లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా, కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ప్రారంభించనున్నారు. 'భారత్ పర్వ్ అనేది కేంద్ర పర్యాటక మంత్రిత్వ శాఖ నిర్వహించే వార్షిక కార్యక్రమం. ఇది భారత్ సాంస్కృతిక, కళాత్మక, వంటకాల, ఆధ్యాత్మిక వారసత్వాన్ని వేడుకగా జరుపుకునేందుకు ఈ ఉత్సవాన్ని నిర్వహిస్తారు. అదే సయమంలో 'ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్', 'దేఖో అప్నా దేశ్' వంటి జాతీయ కార్యక్రమాలను దీని ద్వారా ప్రమోట్ చేయనున్నారు. సంవత్సరాలుగా ఈ ఉత్సవం భారత వైవిధ్యంలో ఏకత్వాన్ని ప్రతిబింబించే ప్రధాన వేదికగా మారినట్లు ' పర్యాటక మంత్రిత్వ శాఖ తెలిపింది.

### భారత్ పర్వ్ ప్రధాన ఉద్దేశమిదే

భారత విభిన్న సాంస్కృతిక వారసత్వాన్ని ప్రదర్శించడమే ఉత్సవం ప్రధాన ఉద్దేశమని పర్యాటక మంత్రిత్వశాఖ పేర్కొంది. అంతేకాకుండా పర్యాటకాన్ని ప్రోత్సహించడం, కళాకారులను, హస్తకాళలకు ఒక వేదికను కల్పించడం, సాంస్కృతిక భాగస్వామ్యం ద్వారా జాతీయ సమైక్యతను బలోపేతం చేయడమే ఈ ఉత్సవం లక్ష్యమని వివరించింది.

### భారత్ పర్వ్ 2026 ప్రధాన ఆకర్షణలు :

ఈ ఏడాది నిర్వహించనున్న భారత్ పర్వ్ కార్యక్రమంలో కొన్ని ప్రత్యేక ఆకర్షణలుగా నిలవనున్నాయి. 41వ గణతంత్ర దినోత్సవ శకటాల ప్రదర్శన వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు నార్త్ జోన్ కల్చరల్ సెంటర్, సంగీత్ నాటక్ అకాడమీ నుంచి ప్రముఖ కళాకారుల సాంస్కృతిక ప్రదర్శనలు సాయుధ దళాలు, పారామిలిటరీలతో 22 బ్యాండ్ల ప్రదర్శనలు దేశీయ వంటకాలను ప్రదర్శించేలా 60 స్టాళ్లతో కూడిన గ్రాండ్ ఫుడ్ కోర్ట్, ప్రత్యక్షంగా వంటల ప్రదర్శనలు రాష్ట్రాలు, కేంద్ర మంత్రిత్వ శాఖలు, 102 హస్తకళలు, చేనేత వస్త్రాల స్టాళ్లు 34 రాష్ట్ర పర్యాటక పెవిలియన్లు, 24 కేంద్ర మంత్రిత్వ శాఖ స్టాళ్లు ఇంటరాక్టివ్ యాక్టివిటీ జోన్ లు, నాటకాల ప్రదర్శన, క్విజ్ పోటీలు , పిల్లలకు సంబంధించిన కార్యక్రమాలు ఇక భారత్ పర్వ్ కార్యక్రమంలో రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు, 25కు పైగా కేంద్ర మంత్రిత్వ శాఖలు, విభాగాలు పాల్గొంటున్నాయని పర్యాటక మంత్రిత్వ శాఖ తెలిపింది. అలాగే దేశవ్యాప్తంగా ఉన్న ప్రముఖ సంస్థలు, సంఘాలు పాల్గొననున్నాయని వెల్లడించింది. ప్రవేశ వేళాలు, టిక్కెట్ ధరలు భారత్ ఉత్సవ్ కు ప్రవేశం ఉచితమని పర్యాటక మంత్రిత్వ శాఖ తెలిపింది. అయితే జనవరి 26న మాత్రం సాయంత్రం 5 గంటలకు ప్రారంభమై, రాత్రి 9 గంటలకు ఉంటుందని పేర్కొంది. జనవరి 27 నుంచి 31 వరకు మధ్యాహ్నం 12 గంటలకు ప్రారంభమై రాత్రి 9 గంటలకు తెరిచి ఉంటుందని చెప్పింది. స్వాతంత్ర్య ఉద్యమానికి స్ఫూర్తినిచ్చిన, అలాగే ఐక్యత, సాంస్కృతిక గర్వం, మాతృభూమి పట్ల ప్రేమకు ప్రతీక అయిన 'వందేమాతరం'. 150 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ ఏడాది భారత్ పర్వ్ థీమ్ కూడా సంవిధాన ఆత్మ, భిన్నత్వంలో ఏకత్వం, ప్రజల భాగస్వామ్యం రాజ్యాంగ స్ఫూర్తి ప్రతిబింబిస్తుందని మంత్రిత్వ శాఖ తెలిపింది.

## గణతంత్ర దినోత్సవం సందర్భంగా పలు ప్రాంతాల్లో జండా వందనం చేసిన జంపన ప్రతాప్



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ కంటోన్మెంట్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జండా వందనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులు, అవకాశాలు కల్పించిందని పేర్కొన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగఫలితంగా మనకు లభించిన ప్రజాస్వామ్య వ్యవస్థను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. యువత దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని, రాజ్యాంగ విలువలను పాటిస్తూ సామాజిక బాధ్యతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక నాయకులు, కాలనీ ప్రతినిధులు, యువత మరియు ప్రజలు పాల్గొన్నారు.

## పిట్లం మార్కెట్ కమిటీ కార్యాలయం ఎదుట జాతీయ జెండా ఆవిష్కరించిన మార్కెట్ కమిటీ చైర్మన్ మనోజ్ కుమార్







**అక్షర విజేత నిజాంసాగర్ జనవరి 26 :** కామారెడ్డి జిల్లా పిట్లం మార్కెట్ కమిటీ కార్యాలయంలో 77వ భారత గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ చీకోటి మనోజ్ కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించి వేడుకలకు శుభారంభం చేశారు. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన ఈ పవిత్ర దినాన్ని పురస్కరించుకొని నిర్వహించిన ఈ కార్యక్రమంలో దేశభక్తి నినాదాలు మార్మోగాయి. జాతీయ జెండా ఆవిష్కరణ అనంతరం చైర్మన్ మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు అర్పించిన మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ, రాజ్యాంగ విలువలను కాపాడుతూ ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ సభ్యులు, అధికారులు, సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా దేశ అభివృద్ధి, రైతుల సంక్షేమం కోసం అందరం కలిసి కృషి చేయాలని ఈ సందర్భంగా సంకల్పం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మరియు అధికారులు ప్రజాప్రతితులు శ్రీనివాస్ దుర్గేష్ యాదవ్ భాను తేజ పాల్గొన్నారు

## నిజాంసాగర్ గ్రంథాలయం ముందు జాతీయ జెండా ఎగరవేసిన గ్రంథాలయ సిబ్బంది రేఖ





**అక్షర విజేత నిజాంసాగర్ జనవరి 26 :** కామారెడ్డి నిజాంసాగర్ మండల కేంద్రంలోని శాఖ గ్రంథాలయం ఎదుట 77వ భారత గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి వేడుకలకు నిర్వహించడం జరిగింది భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన ఈ పవిత్ర దినాన్ని పురస్కరించుకొని నిర్వహించిన ఈ కార్యక్రమంలో దేశభక్తి నినాదాలు మార్మోగాయి. జాతీయ జెండా ఆవిష్కరణ అనంతరం మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు అర్పించిన మహనీయుల ప్రాణ త్యాగాలను స్మరించుకుంటూ, రాజ్యాంగ విలువలను కాపాడుతూ ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది మరియు అధికారులు ప్రజాప్రతితులు శ్రీనివాస్ దుర్గేష్ యాదవ్ భాను తేజ నరేష్ విట్టల్ శ్రీనివాస్ యువకులు స్కూల్ పిల్లలు టీచర్లు రాజకీయ నాయకులు పాల్గొన్నారు

## పరకాల మేడారం బస్సులను ప్రారంభించిన ఎమ్మెల్యే రేవూరి





**అక్షర విజేత: హన్మకొండ/ పరకాల :** సోమవారం పరకాల పట్టణంలోని అంగడి మైదానంలో పరకాల నుండి మేడారం వెళ్ళు బస్సులను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మేడారం జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తోందని తెలిపారు. స్థానిక పరకాల మేడారం క్యాంపు(పశువుల సంత) నుండి 160 బస్సులను నడుపుతున్నట్లు తెలిపారు. ఈ రోజు నుండి జనవరి 31 వరకు ఆర్టీసీ బస్సులను నడుపుతామని అన్నారు. ఆర్టీసీ ప్రయాణం సురక్షితంగా, సౌకర్యవంతంగా ఉండేలా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మహిళలకు 'మహాలక్ష్మి పథకం' కింద ఉచిత ప్రయాణ సౌకర్యంను సద్వినియోగం చేసుకోవాలన్నారు. మేడారం జాతర ప్రపంచ ప్రసిద్ధిగాంచిన పండుగగా అని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఈ పవిత్ర క్షేత్ర అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించింది అన్నారు. శ్రీ సమ్మక్క సారలమ్మ తల్లుల ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలపై ఉండాలని ఆకాంక్షించారు.

# కామారెడ్డి జిల్లా గాంధీభవన్‌లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

### జాతీయ జెండాను ఆవిష్కరించిన డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్





**అక్షర విజేత నిజాంసాగర్ జనవరి 26 :** కామారెడ్డి జిల్లా గాంధీభవన్?లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు జాతీయ జెండాను ఆవిష్కరించిన డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని కామారెడ్డి జిల్లా గాంధీభవన్?లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవవందనం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీకి చెందిన ముఖ్య నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. గణతంత్ర దినోత్సవం దేశానికి అందించిన రాజ్యాంగ విలువలు, ప్రజాస్వామ్య ఆత్మను ఈ సందర్భంగా నాయకులు గుర్తు చేశారు దేశ స్వాతంత్ర్యం, రాజ్యాంగ పరిరక్షణ, ప్రజాస్వామ్య విలువల కోసం కాంగ్రెస్ పార్టీ చేసిన చారిత్రక పోరాటాలను డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. రానున్న రోజుల్లో కూడా ప్రజల హక్కుల కోసం కాంగ్రెస్ పార్టీ మరింత బలంగా పోరాడుతుందని ఆయన స్పష్టం చేశారు జాతీయ పండుగ వేడుకల్లో పార్టీ శ్రేణులంతా భాగస్వాములై గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవడం అభినందనీయమని నాయకులు తెలిపారు. భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని కామారెడ్డి జిల్లా గాంధీభవన్?లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవవందనం చేశారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీకి చెందిన ముఖ్య నాయకులు, కార్

# బృంగి ఎంక్లేవ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు







ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం మనది
భారత రాజ్యాంగం ప్రతి పౌరునికి సమాన హక్కులు, స్వేచ్ఛలను కల్పించింది
దేశ ఐక్యత సమగ్రత సార్వభౌమత్వాలను కాపాడడం ప్రతి పౌరుడి బాధ్యత
బృంగి ఎంక్లేవ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు కుమారస్వామి

**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని బృంగి ఎంక్లేవ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అసోసియేషన్ అధ్యక్షుడు కుమారస్వామి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం భారత రాజ్యాంగ నిర్మాతలకు నివాళులు అర్పించి, భారత రాజ్యాంగ విలువల ప్రాధాన్యతను వివరించారు. ఈ సందర్భంగా బృంగి ఎంక్లేవ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు కుమారస్వామి మాట్లాడుతూ, భారత రాజ్యాంగం ప్రతి పౌరునికి సమాన హక్కులు, స్వేచ్ఛలను కల్పించిందని, బాధ్యతాయుతమైన పౌరులుగా ప్రతి ఒక్కరూ తమ కర్తవ్యాలను నిబద్ధతతో, నిజాయితీతో నిర్వర్తించాల్సిన అవసరం ఉందని అన్నారు. రాజ్యాంగ ఆత్మతో పాటు ప్రజాస్వామ్య విలువలే భారతదేశాన్ని ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా నిలబెట్టాయని ఆయన పేర్కొన్నారు. దేశ ఐక్యత, సమగ్రత, సార్వభౌమత్వాలను కాపాడటం ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బృంగి ఎంక్లేవ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు ముకుంద రెడ్డి, మీడియా ఆర్గనైజర్ రాజేందర్ రెడ్డి, జెయింట్ సెక్రెటరీ ఆంజనేయులు, కోశాధికారి వెంకటేష్, ఈసీ మెంబర్స్ మధుసూదన్ రెడ్డి, నాగేష్ నాగార్జున రెడ్డి, గోపాల్, సత్య రెడ్డి, సురేందర్ రెడ్డి, మాణిక్య రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పరకాల ఎమ్మెల్యే రేవూరి



**అక్షర విజేత: హన్మకొండ/ పరకాల :** పరకాల పట్టణ కేంద్రంలోని అమరదామం, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరంజాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...దేశ, రాష్ట్ర, నియోజకవర్గ ప్రజలకు 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. భారతదేశ ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాది భారత రాజ్యాంగమని, ఈరోజు ఏ దేశం వెళ్లిన భారతీయులమని గర్వంగా చెప్పుకుంటున్నాం అంటే దాని కారణం భారత రాజ్యాంగం యొక్క గొప్పతనం అని అన్నారు. గాంధీ మహాత్ముడు గ్రామ స్వరాజ్యం, ప్రజాపాలన రెండు కోరుకున్నారని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ప్రజాపాలన చూస్తున్నామన్నారు. దేశ స్వాతంత్ర్యానికి రాజ్యాంగ నిర్మాణానికి తమ ప్రాణాలను అర్పించిన మహానీయుల త్యాగాలను స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు

## మండలవ్యాప్తంగా రెపరేపలాడిన మువ్వన్నెల జాతీయ జెండా





**అక్షరవిజేత,రాయికోడ్:** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలవ్యాప్తంగా సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది,తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ ఆశాజ్యోతి, మండల ప్రజాపరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీఓ మసూద్ షరీఫ్,మండల వనరుల కేంద్రంలో ఎంఈఓ మణయ్య,పోలీస్ స్టేషన్లో ఎస్సై చైతన్య కిరణ్,ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ జ్యోతి, విద్యుత్ ఉపకేంద్రం వద్ద ఎఈ మోహన్,మార్కెట్ కార్యాలయంలో చైర్మన్ సుధాకర్ రెడ్డి,ఐకేపీ వద్ద ఏపీఎం బాలకృష్ణ,పశు దవాఖాన వద్ద డాక్టర్ పాండ్యన్,గ్రంథాలయం వద్ద అధికారి పులమ్మ,పోస్ట్ ఆఫీసు వద్ద పోస్ట్ మాస్టర్,రాయికోడ్ రైతువేదిక వద్ద ఏఓ సారిక,గ్రామాల క్లస్టర్ ల రైతువేదికల వద్ద ఏఈవో లు,అన్ని గ్రామాల పంచాయతీ కార్యాలయాల వద్ద సర్పంచ్ లు,ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలలలో కరస్పాండెంట్ లు,ప్రధానోపాధ్యాయులు,ప్రిన్సిపాల్ లు,హాస్టల్ ల వద్ద వార్డెన్ లు,అంగన్వాడీ కేంద్రాలలో టీచర్లు,తెలంగాణ తల్లి విగ్రహం వద్ద బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు చేవెళ్ల విఠల్,బ్యాంక్ ల వద్ద మేనేజర్ లు,సిబ్బంది మరియు వివిధ యూత్ సభ్యులు స్వాతంత్రం కోసం పోరాడిన మహానుభావుల చిత్రపటాలకు పూజాకార్యక్రమాలు నిర్వహించి జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని అలపించారు,ఆయా పాఠశాలలలో విద్యార్థులు నృత్యాలు,పాటలు,ఉపన్యాసాలు,పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు, ఆటపాటలలో సాంస్కృతిక కార్యక్రమాలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు.

## మొట్లపల్లి గ్రామంలో గ్రామ పంచాయితీ ఆవరణలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు..

### జెండా ఎగరవేసిన సర్పంచ్ నరహరి వెంకట్ రెడ్డి..



**అక్షర విజేత, జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి,( జనవరి 26) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ల మండలం మోట్లపల్లి, గ్రామంలో గ్రామపంచాయతీ ఆవరణలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సర్పంచ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ నరహరి వెంకట్ రెడ్డి, జాతీయ జెండా జెండా ఎగురవేశారు, ఈ సందర్భంగా సర్పంచ్ గ్రామ ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఆళ్ల ముత్యం రెడ్డి, గ్రామపంచాయితీ, కార్యదర్శి సుజాత, కారోబార్ వెంకటేష్, గ్రామ పంచాయతీ సిబ్బంది, విద్యార్థులు, పాఠశాల ఉపాధ్యాయులు ఉపాధ్యాయురాలు, అంగన్వాడీ టీచర్స్, వార్డు మెంబర్స్, ఆశ వర్కర్ లు,మహిళా సంగం సి ఏ లు బాలకృష్ణ, రాజు, మహిళా సంఘం వివో లు గ్రామపెద్దలు,హనుమాన్ గుడి చేర్మెన్ గూడూరి రఘుపతి రెడ్డి. తదితరులు, పాల్గొన్నారు.

## హుస్నాబాద్ ఆర్టీసీ బస్సు డిపో లో సీసీ పనులకు శంకుస్థాపన చేసిన

### మంత్రి పొన్నం ప్రభాకర్



**అక్షర విజేత, హుస్నాబాద్ ప్రతినిధి :** మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ హుస్నాబాద్ బస్సు డిపో లో వర్షం కురిసినప్పుడు ఇబ్బందికరంగా ఉందని డిపో మేనేజర్, ఇతర సిబ్బంది మా దృష్టికి తీసుకురాగానే యజమన్యం దృష్టికి తీసుకుపోయి డిపో లోపల సీసీ వేయడానికి శంకుస్థాపన చేసుకోవడం జరిగింది. హుస్నాబాద్ బస్ స్టేషన్ ను కూడా ప్రయాణికులను అన్ని రకాల సౌకర్యాలు ఉండేలా అభివృద్ధి చేసుకున్నాం. హుస్నాబాద్ నుండి అన్ని ప్రాంతాలకు బస్సులు నడవాలని కొత్త బస్సులు ఏర్పాటు చేసుకోవడం తో పాటు పాత బస్సుల స్థానంలో కొత్త బస్సులు ఏర్పాటు చేసుకోవడం జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా కొత్తగా గ్రామాలకు, కాలని లకు బస్సులు వేసే కార్యక్రమాన్ని ఆర్టీసీ ప్రారంభించింది. హుస్నాబాద్ నుండి అన్ని గ్రామాలకు ఇంకా అవసరమైన కొత్త రూట్లకు స్థానిక అధికారుల దృష్టికి తీసుకురండి. మహా లక్ష్మీ ద్వారా నష్టాల్లో ఉన్న ఆర్టీసీ లాభాల్లోకి వస్తుంది. ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయడంతో పాటు కొత్త బస్సులు కొనుగోలు చేయడం, ఉద్యోగ నియామకాలు చేపట్టడం, బస్ స్టేషన్ లలో ప్రయాణికుల సౌకర్యాలు పెంచడం, నూతనంగా రెండు కొత్త డిపోలు ఏర్పాటు చేస్తుంది 341 బస్ స్టేషన్ లు 97 డిపోలు 10 వేల బస్సులు రోజులు 65 లక్షల మంది 35 లక్షల కిలోమీటర్ల మేర ఆర్టీసీ బస్సులు నడుపుతుంది. వీటిని మరింత పెంచాలనే ఆలోచన తో ప్రభుత్వం ముందుకు పోతుంది.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు...



**అక్షర విజేత,తరిగొప్పుల :** 77వ గణతంత్ర వేడుకలను మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్, మండల పరిషత్, గ్రామపంచాయతీ కార్యాలయాల్లో అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, వివిధ పార్టీల నాయకులు జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మొగుళ్ల మహిపాల్ రెడ్డి, ఎంపీడీఓ భోజనపల్లి లావణ్య, ఎంపీఓ కృష్ణకుమారి, సర్పంచులు అర్జుల జ్యోతి మదుసూధన్ రెడ్డి, భూక్య రవి, అల్వతి నాయక్,కావటి సుధాకర్, సుంకు అంజయ్య, 'మంచినీళ్ల రాజు, దండెం శ్రీనివాస్,కుర్రె మల్లయ్య, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ విద్యార్థులకు ఉచిత దుస్తుల పంపిణీ



**విజేత,తరిగొప్పుల :** తరిగొప్పుల మండలంలోనీ అంకుషాపుర్ గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో గ్రామ సర్పంచ్ బైకని రమా బాలరాజు ఆధ్వర్యంలో సోమవారం చిన్నారులకు ఉచిత దుస్తుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ అంగన్వాడీ స్థాయి నుంచే పిల్లలకు పౌష్టికాహారం అందించడంతో పాటు, మెరుగైన వసతులు కల్పించడమే తమ ప్రధాన లక్ష్యమని, చిన్నారుల ఆరోగ్యాభివృద్ధి, విద్యాభ్యాసానికి అంగన్వాడీ కేంద్రాలు కీలక వేదికలుగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నాగపురి కిషన్ గౌడ్, వార్డు సభ్యులు, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగం ప్రజాస్వామ్యానికి ప్రాణం,ప్రపంచానికి ఆదర్శం



**అక్షరవిజేత బయ్యారం :** అభిమానం,గర్వంతో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు బయ్యారం మండల కేంద్రంలోగాంధీ సెంటర్ లోని మహాత్మ గాంధీ విగ్రహం వద్ద మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంబాల ముసలయ్య జెండా ఆవిష్కరణ చేశారు.మాజీ ప్రధాని ఇందిరాగాంధీ విగ్రహం వద్ద పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి జెండా ఆవిష్కరణ చేసి అనంతరం మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాలకు పూల మాలలు వేసి గణంగా నివాళులు అర్పించి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ1950 లో మన రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజు అని ఈ పండుగమన దేశ ప్రజాస్వామ్యం,సమానత్వం,స్వేచ్ఛను సూచిస్తుందిఅని ఇది దేశభక్తిని,భిన్నత్వంలో ఎకత్వాన్ని గుర్తు చేస్తుంది స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ మన దేశం కోసం కష్టపడాలని ప్రేరేపిస్తుంది అన్నారు.బిఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రజాస్వామ్యానికి ప్రాణంగా,ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిందని అన్నారు.లౌకికత్వం,సమానత్వమే రాజ్యాంగం ముఖ్య ఉద్దేశమని,భారతదేశానికి రాజ్యాంగం కవచంలాంటిది అన్నారు.స్వాతంత్రం కోసం మన జాతీయ పోరాటానికి స్ఫూర్తి ఇచ్చిన సత్యం,అహింసా,శాంతి,సంఘీభావం,సార్వత్రిక సౌభ్రాతృత్వం యొక్క గొప్ప ఆదర్శాలకు తిరిగి అంకితం చేసే రోజుగా గణతంత్ర దినోత్సవం జరుపుకుంటున్నారన్నారు.ఈ కార్యక్రమం అనంతరం మండల రెవెన్యూ అధికారి తహసిల్దార్ కార్యాలయంలో బయ్యారం గ్రామానికి చెందిన రిటైర్డ్ ఆర్మీ తుపాకుల సతీష్ ను తహసిల్దార్,గ్రామపంచాయతీ పాలక వర్గం షాలువాతో ఘనంగా సన్మానం చేశారు.అలాగే ఉత్తమ అవార్డు వచ్చిన ఆర్టిస్ట్,ఫోటోగ్రాఫర్ సందీప్ స్వాతంత్ర సమరయోధురాలు ముత్తిని సక్కుబాయమ్మ శాలివాతో సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సర్పంచ్ గుగులోత్ శాంతికిషన్ నాయక్ ఉపసర్పంచ్ ఏనుగుల ఉమా,రంజిత్ వార్డు సభ్యులు పెద్దిని శాంత,బానోత్ సునీత,బానోత్ అజయ్,శీలం సరోజన,బట్టు సుధాకర్,మండల కాంగ్రెస్ నాయకులు తిరుమల సంజీవరెడ్డి,సంకు సత్తిరెడ్డి,మాడే బాబు,బండారు మల్లయ్య, బంగారం బ్లాక్ అధ్యక్షులు రావురి రామచంద్రయ్య,కొండ్రెడ్డి సోమిరెడ్డి, నందగిరి భద్రయ్య,తాటి జనార్ధన్,పెద్దిని వెంకటేశ్వర్లు, నందిపాటి బవాణి,మండ రేణుక,తుపాకుల సతీష్,కత్తి రాధాకృష్ణ, సూర్యనరాయణ కంకటి నారాయణ,రామగిరి వెంకటేశ్వర్లు, సురేష్,తగిర వెంకట్ రెడ్డి,బీరెడ్డి శ్రీనివాస్, ప్రమోద్, చెరుకుపల్లి వెంకన్న, నద్దునురి లింగయ్య, మోహనరావ్, తదితరులు పాల్గొన్నారు.

# అమరాన్ బ్యాటరీస్ వారి ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు..!







**అక్షర విజేత: హన్మకొండ :** 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం రోజు ఉమ్మడి వరంగల్ జిల్లా అమరాన్ బ్యాటరీస్ వారు మేనేజర్ మోరె. సమ్మయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ మహాలక్ష్మి ఎంటర్ప్రైజెస్ వారి ఆదేశానుసారము ఆమ్రాన్ ఉద్యోగులు పలు ద్విచక్ర, త్రిచక్ర నాలుగు చక్రాల వాహనాల వారికి జాతీయ జెండాలు ఇచ్చి గణతంత్ర దినోత్సవ సందర్భంగా స్వీట్లు పంపిణీ చేసి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు వాహనదారులు ఆమ్రాన్ ఉద్యోగస్తులను ప్రశంసించారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లాల సర్వీస్ మేనేజర్ జానీ మాట్లాడుతూ.. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని, వాహనదారులకు అమ్రాన్ బ్యాటరీస్ వారు మరింత మెరుగైన సేవలను అందుబాటులోకి తెచ్చారని ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని అన్నారు. అనంతరము శ్రీ మహాలక్ష్మి ఎంటర్ప్రైజెస్ యాజమాన్యం వారు గణతంత్ర దినోత్సవాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ..భారతదేశంలో గణతంత్ర దినోత్సవాన్ని భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజుగా జరుపుకుంటారు అని అన్నారు. ప్రతి సంవత్సరం జనవరి 26ను భారత గణతంత్ర దినోత్సవంగా జరుపుతారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్వీస్ మేనేజర్ జానీ తోపాటు సర్వీస్ సెంటర్ ఉద్యోగులు మల్లికార్జున్, రాంబాబు, హరీష్, అఖిల్, గిరిబాబు,షేఖర్లతో పాటు సేల్స్ ఎగ్జిక్యూటివ్ లు సంతోష్, రామకృష్ణ, జయప్రకాష్, చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

# “ఒక తరం “ఒక జీవన పాఠం

**జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ డాక్టర్. వడ్డేపల్లి హనుమంతు**



**అక్షర విజేత, హైదరాబాద్ ప్రతినిధి:** చేతిలో ఫోన్ లేదు జేబులో డబ్బు మోతాదు కాదు ఇంట్లో ఏసీలు, కూలర్లు లేవు. అయినా సరే ఆతరం ముఖాల్లో ఒక ప్రశాంతత ఉండేది. మనకంటే వందేళ్లు ఎక్కువ ఆనందంగా, వందేళ్లు ఎక్కువ ఆరోగ్యంగా వాళ్లు జీవించారు. ఇది కేవలం జ్ఞాపకాల దాగిన నాస్టాల్జియా కాదు. ఇది మనం ఒప్పుకోవాల్సిన ఒక నిజం. ప్రశ్న ఒక్కటే: అసలు వాళ్ల జీవితాన్ని అంత బలంగా నిలబెట్టిన రహస్యం ఏమిటి? ఈ తరం వెళ్లిపోతే మనకు ప్రేమను పంచే చేతులు ఉండవు. మన మాటలను మధ్యలో ఆపకుండా వినే చెవులు ఉండవు. మన చిన్న విజయాలను చూసి కన్నీరు పెట్టే కళ్ళు ఉండవు. మన కళ్ల ముందే ఒక శకం నిశ్శబ్దంగా ముగిసిపోతోంది. మనకు జన్మనిచ్చిన, జీవితం ఎలా జీవించాలో నేర్పిన ఒక గొప్ప తరం నెమ్మదిగా శాశ్వత వీడ్కోలు చెబుతోంది. వాళ్లతో పాటు వాళ్ల విలువలు, వాళ్ల ఆప్యాయతలు, వాళ్ల జీవనశైలి కూడా మసకబారిపోతోంది. మనము నిజంగా ఏం కోల్పోతున్నామో మనకు పూర్తిగా అర్థమవుతోందా ఒక్కసారి వెనక్కి తిరిగి చూద్దాం.

**ఆ తరం గొప్పతనం ఏమిటి?**

అది అన్నం తినే ముందు పక్క వారి ఆకలిని గుర్తించిన తరం. ఇళ్లు చిన్నవే. కానీ మనుషుల మధ్య ప్రేమ విశాలమైనది.వాళ్లు ఎప్పుడూ “నేను” అనలేదు. “మనము” అని జీవించారు. ఉమ్మడి కుటుంబాల్లో కష్టాలు పంచుకున్నారు. సుఖాలు పంచుకున్నారు. కన్నీళ్లను దాచుకోలేదు. ఆనందాన్ని దాచుకోలేదు. ఆస్తుల కంటే ఆప్యాయతలకు విలువ ఇచ్చిన తరం అది. డబ్బు కన్నా బంధాలే జీవితమని నమ్మిన తరం. సమయాన్ని గౌరవించిన జీవితం. ఆ తరం సమయాన్ని జయించలేదు, సమయంతో కలిసి నడిచింది. పని సమయానికి పని. మనుషుల సమయానికి మనుషులు. ఎవరికి ఎంత సమయం ఇవ్వాలో వాళ్లకు సహజంగానే తెలుసు. ఇప్పుడు మన దగ్గర టైమ్ మేనేజ్?మెంట్ యాప్స్ ఉన్నాయి. కానీ సమయానికి మనిషిగా ఉండే గుణం నెమ్మదిగా మాయమవుతోంది. విద్య, జ్ఞానం, జీవన బుద్ధి వాళ్లకు పెద్ద పెద్ద డిగ్రీలు ఉండకపోవచ్చు. కానీ జీవితం అనే పుస్తకాన్ని పూర్తిగా చదివిన తరం వాళ్లు. గడియారం లేకున్నా సూర్యుణ్ని చూసి సమయం చెప్పగలిగారు. క్యాలిక్యులేటర్ లేకున్నా నోటి లెక్కలతో జీవితం నడిపారు. ఇంటర్నెట్ లేకున్నా అపారమైన జ్ఞానాన్ని మనసులో భద్రపరచుకున్నారు.జీపీఎస్ లేకున్నా వీగమ్యాన్ని తప్పకుండా చేరగలిగారు. తెలివి అంటే మార్కులు కాదని వాళ్లు మనకు నేర్పారు. జ్ఞానం అంటే సమాచారం కాదు, అనుభవం అని చూపించారు. ప్రకృతితో ఉన్న బంధం వాళ్లు ప్రకృతిని వాడుకోలేదు, దోపిడీ చేయలేదు గౌరవించారు. చెట్టు అంటే నీడ.నది అంటే తల్లి.మట్టి అంటే దేవుడు ఇప్పుడు ప్రకృతిని ఫోటోల్లో చూస్తున్నాం.అప్పుడు వాళ్లు ప్రకృతిలోనే జీవించారు. అందుకే వాళ్ల జీవితం సహజంగా ఉండేది ఆరోగ్యంగా ఉండేది.సంబంధాలు, సంభాషణలు చేతిలో మొబైల్ ఫోన్ లేదు.కానీ మనసు విప్పి మాట్లాడుకునే మనుషులు ఉన్నారు. పోస్ట్ కార్డు మీద రాసిన నాలుగు వాక్యాలు ఈరోజు గంటల కొద్దీ మాట్లాడే ఫోన్లకంటే ఎక్కువ ప్రేమను పంచేవి. ఎదురుగా కూర్చుని మాట్లాడేవారు. కళ్ళల్లోకి చూసి నవ్వేవారు. బాధను దాచుకోకుండా చెప్పేవారు. ఇప్పుడు మన దగ్గర ఫోన్లు ఉన్నాయి. మనుషుల మధ్య దూరం కానీ పెరిగింది. అదే వాళ్లకు మనం ఇవ్వగలిగిన అతిపెద్ద గౌరవం..జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ డాక్టర్. వడ్డేపల్లి హనుమంతు తెలిపారు.

# కౌలాస్ కోటపై జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు

# క్యాంపు వద్ద జాతీయ జెండా ఎగరేసిన జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీ కాంతారావు







**అక్షర విజేత నిజాంసాగర్ జనవరి 26 :** కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గంలోని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కామారెడ్డి జిల్లాజుక్కల్ శాసనసభ్యులు తోట లక్ష్మీ కాంతారావు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కౌలాస్ కోట మీద జాతీయ జెండ సోమవారం ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన జాతీయ జెండాకు వందనం సమర్పించి దేశ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు దేశ ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ భారత రాజ్యాంగం అందించిన హక్కులు బాధ్యతలను గుర్తుచేశారు దేశ అభివృద్ధి, సమైక్యత, శాంతి కోసం ప్రతి పౌరుడు కృషి చేయాల్సిన అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు అనంతరం మద్నూర్ తహసీల్దార్ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు కార్యక్రమాలను ఉత్సాహంగా వీక్షించిన ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు చిన్నారులను అభినందిస్తూ, ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో దేశభక్తి, క్రమశిక్షణను పెంపొందిస్తాయని అన్నారు గణతంత్ర దినోత్సవ వేడుకలు ప్రజల్లో జాతీయ భావాన్ని మరింత బలపరిచాయని పేర్కొన్నారు.ఈ వేడుకల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అధికారులు రాజకీయ నాయకులు ప్రజాప్రతి నిధులు యువకులు పాల్గొన్నారు

# భద్రాచలం నుంచి మేడారంకు బస్సు లను ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు



**అక్షర విజేత, భద్రాచలం ప్రతినిధి:** మేడారం జాతరను పురస్కరించుకొని సోమవారం భద్రాచలం డిపో నుండి ఆర్టీసీ బస్సు లను ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు కొబ్బరి కాయ కొట్టి ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఆర్టీసీ సిబ్బందికి తాళ్లూరి పంచాక్షరయ్య టీ షర్ట్ లు, మరియు పాకాల దుర్గాప్రసాద్ కాప్ లు పంచడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో భద్రాచలం సర్పంచ్ కృష్ణ, డిపో మేనేజర్ జంగయ్య, అసిస్టెంట్ డీఏం విజయశ్రీ, ఏంఎఫ్ శ్రీనివాస్ రావు మరియు ఆర్టీసీ సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కూకట్పల్లి నియోజకవర్గంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ ముఖ్య అతిథిగా హాజరై నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్లలో స్థానిక నాయకులతో కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జాతిపిత మహాత్మా గాంధీ, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటాలకు, అల్లూరి సీతారామరాజు, పార్టీ నేత పి. జనార్దన్ రెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ, స్వాతంత్ర్యం కోసం ఎన్నో త్యాగాలు చేసిన పోరాటయోధుల కారణంగానే మనం ఈ స్వేచ్ఛను అనుభవిస్తున్నామని పేర్కొన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య గణతంత్ర దేశంగా భారత్ నిలవడం గర్వకారణమన్నారు. పార్టీ నాయకులతో కలిసి జాతీయ పతాకాలతో భారీ ర్యాలీ నిర్వహించగా, భారత్ మాతాకీ జై నినాదాలతో కార్యక్రమం దేశభక్తి వాతావరణంలో సాగింది.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకులు, బ్లాక్ అధ్యక్షులు, మార్కెటింగ్ కమిటీ సభ్యులు, దేవాలయ కమిటీ సభ్యులు, డివిజన్ అధ్యక్షులు, మహిళా నాయకులు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్యూఐ, మైనారిటీ, ఎస్సీ సెల్, బీసీ సెల్, సేవాదళ్ నాయకులు, కార్యకర్తలు మరియు పార్టీ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సిద్దిపేట ప్రభుత్వ వైద్య కళాశాల ఆసుపత్రిని సందర్శించిన

**మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు**



**అక్షర విజేత, సిద్దిపేట ప్రతినిధి:** క్యాన్సర్ సేవలు మరింత మెరుగు పడాలి ఐసియు లో జిల్లా కాన్సర్ ఆసుపత్రి లో సేవల పై ఆరా తీసిన హరీష్ రావు. అన్నం పెడుతున్నారా ఆసుపత్రి సౌలత్ లు బాగున్నాయా. ప్రభుత్వ ఆసుపత్రి వైద్య సేవల పై అడిగి తెల్సు కున్న హరీష్ రావు సిద్దిపేట ప్రభుత్వ వైద్య కళాశాల ఆసుపత్రి ని ఆకస్మికంగా సందర్శించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు. సిద్దిపేట ప్రభుత్వ వైద్య కళాశాల ను మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కాన్సర్ ఆసుపత్రి ని ఐసియు లో అందుతున్న సేవలను అడిగి తెల్సు కున్నారు. ఆసుపత్రి లో నేను అన్నం పెట్టిస్తున్న రోజు పెడుతున్నారా..సౌలత్ లు మంచిగున్నాయా అని అడిగి తెలుసుకున్నారు.మందులు బయటకు రాయొద్దని, మందులు ఆసుపత్రి లో అందుబాటులో ఉంచాలన్నారు.ఐసియు లో గత ప్రభుత్వం లోనే ఒక్కో మిషన్ కి 12 లక్షలు విలువైన పరికరాలు ఏర్పాటు చేశామని అవి ఉపయోగం లో ఉన్నాయా లెవా అని, ఒక్కో పెషేంట్ కు రోజుకి 50వేలు ఖర్చు లేకుండా ఏర్పాటు చేశామని గుర్తు చేసారు. క్యాన్సర్ ఆసుపత్రి లో మెరుగైన సేవలు అందించాలని, అందులో పని చేసే వారి మూడు నెలలు గా జీతాలు రావడం లేదన్నారు జిల్లా వైద్య అధికారితో మాట్లాడి వేంటనే వారి జీతాలు చెల్లించాలని చెప్పారు. ఆసుపత్రి లో రోగులతో ఆత్మీయంగా మాట్లాడారు వైద్య సేవలపై అరా తీశారు.



# అడ్డగుట్ట, బౌద్ధనగర్ డివిజన్లలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**టిడిపి నేతల ఆధ్వర్యంలో జాతీయ పతాక ఆవిష్కరణ**





**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని సికింద్రాబాద్ పరిధిలోని అడ్డగుట్ట మరియు బౌద్ధనగర్ డివిజన్?లలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. అడ్డగుట్ట డివిజన్?లో పార్టీ ప్రధాన కార్యదర్శి చందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి టిడిపి సికింద్రాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ వల్లారపు శ్రీనివాస్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై తుకారాంగేట్ సుభాష్ చంద్రబోస్ విగ్రహం చౌరస్తాలో జాతీయ పతాకాన్ని ఎగురవేసి వందనం సమర్పించారు. అనంతరం స్థానిక ప్రజలకు స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పందిరి నర్సిమ్మ, గరిగె ప్రవీణ్, పరిటాల విజయ్, వెంకటస్వామి, శంకర్ ముదిరాజ్, మురళి, బాలరాజ్, చంద్రమోహన్, భూషణం, సత్యం, సిద్ధులు, విజయ్, వెంకటేష్, రాజు తదితరులు పాల్గొన్నారు. అనంతరం బౌద్ధనగర్ డివిజన్?లో పార్టీ అధ్యక్షుడు గరిగె ప్రవీణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు వల్లారపు శ్రీనివాస్ కుమార్ ముఖ్య అతిథిగా విచ్చేసి వారాసిగూడ చౌరస్తాలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రజలకు స్వీట్లు, పళ్ళు పంపిణీ చేసి దేశభక్తి సందేశం అందించారు. ఈ కార్యక్రమంలో పరిటాల విజయ్, మంద వెంకటస్వామి, పొట్టి శీను, శంకర్ ముదిరాజ్, చంద్రమోహన్, రాజు, డెంటల్ ప్రవీణ్, సాయిరాం, కటింగ్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# వెంకటాపూర్ లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు





**అక్షరవిజేత,పాపన్నపేట :** మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాల వెంకటాపూర్ లో 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. గ్రామ పంచాయితీ కార్యాలయం వద్ద సర్పంచ్ రాంబాయి-నర్సింలు, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల వద్ద ప్రధానోపాధ్యాయులు కల్లేటి సంగమేశ్వర్, అంగన్వాడీ పాఠశాల వద్ద టీచర్ వరలక్ష్మీ లు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. పాఠశాలలో త్రాగునీటి సౌకర్యం కల్పించాలని, ప్రస్తుతం ఉన్న చేతి పంపు బోర్ లో సింగిల్ ఫేస్ మోటార్ ఏర్పాటు చేయాలని, తక్షణమే మిషన్ భగీరథ కనెక్షన్ ఇప్పించాలని, పాఠశాలకు ప్రహారి కాపౌండ్ వాల్ మంజూరు కు కృషి చేయాలని ప్రధానోపాధ్యాయులు సంగమేశ్వర్ కోరగా, పాఠశాల అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తామని సర్పంచ్ రాంబాయి తెలిపారు. పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో సర్పంచ్ రాంబాయి-నర్సింలు, ఉపసర్పంచ్ యోగేష్ లకు హెచ్ఎం సంగమేశ్వర్ శాలువాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి హరిప్రసాద్, ఉపసర్పంచ్ యోగేష్, గ్రామ పంచాయతీ సభ్యులు,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్, సభ్యులు, స్థానిక నాయకులు ఎర్కల సాయిలు, విద్యార్థుల తల్లిదండ్రులు, యువజన సంఘాల సభ్యులు,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

అక్షర విజేత



## ఓల్డ్ బోయినిపల్లి డివిజన్‌లో బీజేపీ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు





**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఓల్డ్ బోయినిపల్లి డివిజన్ పరిధిలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు ఏనుగుల తిరుపతి ఆధ్వర్యంలో జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. డివిజన్?లోని బీజేపీ కార్యాలయం, ఓల్డ్ బోయినిపల్లి చౌరస్తా, హెచ్?ఏఎల్ పార్క్, హరిజన బస్తీ, అంజయ్య నగర్ తదితర ప్రాంతాల్లో జాతీయ జెండా ఎగురవేసి స్వాతంత్ర్య సమరయోధులు, అమర వీరుల త్యాగాలను స్మరించుకున్నారు. రాజ్యాంగ నిర్మాతల స్ఫూర్తిని కొనసాగిస్తూ అంత్యోదయ లక్ష్యంతో రాజ్యాంగ ఫలాలు చివరి వ్యక్తికి చేరాలని నాయకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు సత్యమూర్తి, వేణుగోపాల్ రెడ్డి, శేఖర్, అంజన్న, వెంకటేష్, రమేష్, హర్జీత్ సింగ్, సందీప్, అశోక్, మల్లేష్, రాజు, వరుణ్, సంపత్, అరుణ్, శ్రీకాంత్, నర్సింహా, ప్రమోద్, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ టి.ఎన్. శ్రీనివాస్ ఆధ్వర్యంలో కంటోన్మెంట్‌లో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ టి.ఎన్. శ్రీనివాస్ ఆధ్వర్యంలో కంటోన్మెంట్ నియోజకవర్గ పరిధిలోని వార్డు 2 అన్నానగర్, అర్జున్ నగర్, సీబీఎన్ నగర్, చిత్రమ్మ టెంపుల్ లేన్ ప్రాంతాలతో పాటు 4వ మరియు 150వ డివిజన్లలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో మాజీ చైర్మన్ గజ్జెల నాగేశ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుని వారికి నివాళులు అర్పించారు. రాజ్యాంగ విలువలను కాపాడుతూ దేశ ఐక్యత, సామరస్యాన్ని పరిరక్షించాల్సిన అవసరాన్ని వివరించారు. స్థానిక ప్రజలు, యువత, పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్?ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు పనస సంతోష్, బిఆర్?ఎస్ పార్టీ అధ్యక్షుడు కుమార్ ముదిరాజ్?తో పాటు దేవల్లపల్లి శ్రీనివాస్, షామ్ రెడ్డి, నర్సింహా, ప్రవీణ్, గణేష్, పొన్నాల బాబు, కృష్ణమూర్తి, లక్ష్మణ్, కృష్ణ, నాగేశ్, శివకుమార్ గౌడ్, రాజు తదితర నాయకులు పాల్గొన్నారు.

## వనదుర్గాదేవికి గణతంత్ర శోభ

ఏడుపాయల్లో వనదుర్గాదేవికి త్రివర్ణ పతాకంతో ప్రత్యేక అలంకరణ

జాతీయ జెండా ఎగురవేసిన ఈఓ చంద్రశేఖర్





**అక్షరవిజేత, పాపన్నపేట :** తెలంగాణ రాష్ట్రంలో ప్రసిద్ధి చెందిన శ్రీ ఏడుపాయల వన దుర్గాదేవి ఆలయంలో 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. రిపబ్లిక్ డే సందర్భంగా అర్చకులు వనదుర్గాదేవిని ప్రత్యేకంగా అలంకరించారు. ఆలయ ఈఓ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో జెండా వద్ద జాతీయ నాయకులకు అర్చకులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కార్యాలయం వద్ద కార్యనిర్వహణఆధికారి చంద్రశేఖర్ జాతీయపతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో అలయసిబ్బంది సూర్య శ్రీనివాస్,పి మధుసూదన్ రెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు ఆర్ శంకర్ శర్మ, ఆలయ పూజారులు, వ్యాపారస్తులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## కంటోన్మెంట్ విలీన డిమాండ్‌తో ఎమ్మెల్యే శ్రీగణేష్ దీక్షకు నవీన్ యాదవ్, ఆడెం సంతోష్ మద్దతు





**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** కంటోన్మెంట్ బోర్డులో కొనసాగుతున్న నామినేటెడ్ వ్యవస్థను రద్దు చేసి బోర్డును రాష్ట్ర ప్రభుత్వ మున్సిపల్ కార్పొరేషన్‌లో విలీనం చేయాలని డిమాండ్ చేస్తూ కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ చేపట్టిన రిలే నిరహార దీక్ష సోమవారం 7వ రోజుకు చేరుకుంది. కార్ఖానాలోని డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద కొనసాగుతున్న దీక్షా శిబిరాన్ని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్, సికింద్రాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ ఆడెం సంతోష్ తమ అనుచరులతో కలిసి సందర్శించి సంఘీభావం తెలిపారు. కంటోన్మెంట్ ప్రాంత ప్రజల ఆకాంక్షలను గౌరవిస్తూ కేంద్ర ప్రభుత్వం వెంటనే బోర్డు విలీన ప్రక్రియను ప్రారంభించాలని వారు కోరారు. దీక్షకు మద్దతుగా విచ్చేసిన నాయకులకు ఎమ్మెల్యే శ్రీగణేష్ నియోజకవర్గ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఉద్యమానికి రోజురోజుకూ ప్రజా మద్దతు పెరుగుతున్నట్లు నాయకులు పేర్కొన్నారు.

## ఓల్డ్ బోయిన్‌పల్లి 119 డివిజన్‌లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్







**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** కూకట్పల్లి నియోజకవర్గం ఓల్డ్ బోయిన్?పల్లి 119 డివిజన్‌లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కూకట్పల్లి నియోజకవర్గ ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రీన్?వుడ్ స్కూల్, చెక్?పోస్ట్ ఆటో స్టాండ్, శ్రీ సాయి కాలనీ, ఆర్?ఆర్ నగర్, ఓల్డ్ ఏజ్ హోమ్, హెచ్ఏఎల్ పార్క్, నాయక్ ఆటో స్టాండ్, శంకర్ ఎంక్లేవ్, గౌరీ నగర్, పీవీ ఎంక్లేవ్, వెస్లీ టీచర్స్ కాలనీ, మైనార్టీ స్కూల్, సీనియర్ సిటిజన్ పార్క్, రోడ్ నెంబర్ 3 ఆటో స్టాండ్, సాయి నారాయణపురి కాలనీ, ఎస్సీ బస్తీ, మలబస్తీ కమ్యూనిటీ హాల్, శాంతినికేతన్ కాలనీ, బృందావన్ కాలనీ, అస్మత్ భారత్ మాత భవన్, ఫ్రెండ్స్ కాలనీ, మందుల బస్తీ చౌరస్తా, కోయ బస్తీ, ఎల్?బీ నగర్, లలిత హౌస్, గంగపుత్ర సంఘం, డాక్టర్ సుధాకర్ పాస్టర్ ప్రాంతం, అస్మత్‌పేట్ ఎస్సీ బస్తీ, సెంట్రింగ్ ఆఫీస్, సమత నగర్ తదితర ప్రాంతాల్లో జాతీయ పతాక ఆవిష్కరణలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ మాట్లాడుతూ రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా ప్రజాస్వామ్య పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములవ్వాలని పిలుపునిచ్చారు. దేశాభివృద్ధి కోసం ఐక్యంగా ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో 119 డివిజన్ అధ్యక్షులు ఇర్ఫాన్ బాయ్, కార్యదర్శి హరినాథ్, మహిళా అధ్యక్షురాలు లలిత గౌడ్, సీనియర్ నాయకులు కర్రె జంగయ్య, గడ్డం నర్సింగ్ రావు, బీసీ సెల్ అధ్యక్షులు మట్టి శ్రీనివాస్, ఎస్సీ సెల్ అధ్యక్షులు బుర్రి యాదగిరి, పిట్ల రాజు, బాల్రాజ్, శ్రీనివాస్ రెడ్డి, యువ నాయకుడు ముద్దం మల్లికార్జున్ యాదవ్, ముద్దం సాయిబాబా యాదవ్, నాగేష్, ఉదయ్ రాణి, రాజు గౌడ్, సలీం బాయ్, ఇమ్రాన్ భాయ్, జేకే బాయ్, అల్తాఫ్ రాజా, షర్ఫుసోఫీ, జనాభాయ్, దేవేందర్, షకీల్, మల్లేష్ యాదవ్, వెంకట్, చంద్రయ్య, శ్యామ్, మున్ను, మోహన్, చందు యాదవ్, శేఖర్ యాదవ్, అశోక్, మణిరత్నం తదితరులు పాల్గొన్నారు.

## దమ్మాయిగూడ సిద్ధార్థ నగర్‌లో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

సాయి సిద్ధార్థ హై స్కూల్ లో డైరెక్టర్ కల్లూరి సత్య ఆధ్వర్యంలో..

సుమారు 2000 మంది విద్యార్థి విద్యార్థినులతో దేశభక్తి గీతాలు,నృత్యాలు, నాటికలతో మూడు కిలోమీటర్ల ర్యాలీ..





**అక్షర విజేత,మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి :** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కీసర మండలం దమ్మైగూడ సాయి సిద్ధార్థ నగర్ లో గల సాయి సిద్ధార్థ హై స్కూల్ లో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దమ్మాయిగూడ కాంగ్రెస్ పార్టీ ఇన్?చార్జి రామ రావు హాజరై త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు.భారతదేశానికి 1950 జనవరి 26న రాజ్యాంగం అమలులోకి రావడంతో గణతంత్ర దేశంగా అవతరించిందని, అదే రోజును జ్ఞాపకార్థంగా ప్రతి ఏటా జనవరి 26న గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని వక్తలు గుర్తు చేశారు. రాజ్యాంగం దేశ ప్రజలందరికీ సమాన హక్కులు, స్వేచ్ఛ, న్యాయం కల్పించిన మహాగ్రంథమని వారు పేర్కొన్నారు.భారత రాజ్యాంగ రూపకల్పనలో ప్రధాన శిల్పిగా నిలిచిన డా. బీఆర్ అంబేద్కర్ ప్రపంచంలోని వివిధ దేశాల రాజ్యాంగాలను అధ్యయనం చేసి, వాటిలోని ఉత్తమ చట్టపరమైన సూత్రాలను సమన్వయం చేస్తూభారతదేశానికి అనుకూలమైన రాజ్యాంగాన్ని రూపొందించారు.సమానత్వం, స్వేచ్ఛ, సోదరభావం అనే విలువలను రాజ్యాంగంలో కేంద్రబిందువుగా నిలిపారు. అణగారిన వర్గాల హక్కుల రక్షణకు రాజ్యాంగం బలమైన ఆధారంగా మారేలా ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని వక్తలు కొనియాడారు.ఈ కార్యక్రమంలో సుమారు 2000 మంది విద్యార్థి--విద్యార్థినులు, వారి తల్లిదండ్రులు, స్థానిక ప్రజలు పాల్గొని దేశభక్తి ఉత్సాహంతో వేడుకలను ఘనంగా జరిపారు. విద్యార్థులు దేశభక్తి గీతాలు, నృత్యాలు, నాటికలు, స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలతో ప్రేక్షకులను విశేషంగా అలరించారు.ప్రత్యేక ఆకర్షణగా సుమారు 3 కిలోమీటర్ల మేర జాతీయ జెండాతో నిర్వహించిన ర్యాలీ ప్రజలను ఆకట్టుకొని కన్నులపండుగగా నిలిచింది.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ, 1876లో రచించబడిన ఈ మహా గీతం ఈ సంవత్సరం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్నప్పటికీ, ఇప్పటికీ భారతీయుల హృదయాల్లో దేశభక్తి ఉత్సాహాన్ని నింపుతూనే ఉందని పేర్కొన్నారు.గణతంత్ర దినోత్సవ ప్రత్యేకతను గుర్తుచేస్తూ పాఠశాల యాజమాన్యం చేపట్టిన ఆటపాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థులలో ఉత్సాహాన్ని నింపాయి. విద్యార్థుల ప్రతిభను చూసి ముగ్ధులైన తల్లిదండ్రులు, స్థానికులు పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు.గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా విద్యార్థులు ఆలపించిన వందేమాతరం గీతం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

## దమ్మాయిగూడలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

మోదీ ఆశయ సాధనలో కార్యకర్తలు భాగస్వాములు కావాలి బీజేపీ నాయకుల పిలుపు..

బీజేపీ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు తోట నరేష్ పటేల్ ఆధ్వర్యంలో..





**అక్షర విజేత,మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి :** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కీసర మండలం దమ్మాయిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. బీజేపీ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు తోట నరేష్ పటేల్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు భరత్ రెడ్డి గారు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సీనియర్ నాయకులు రవీందర్ గౌడ్ మాట్లాడుతూ.దమ్మాయిగూడ బీజేపీ శాఖ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించడం సంతోషదాయకమని పేర్కొన్నారు. ప్రధాని మోదీ ఆశయాలను ముందుకు తీసుకెళ్తూ, పార్టీని మరింత పటిష్టం చేసేందుకు కార్యకర్తలు శక్తివంచన లేకుండా కృషి చేయాలని పిలుపునిచ్చారు.మరో సీనియర్ బీజేపీ నాయకులు గాలి సంపత్ యాదవ్ మాట్లాడుతూ. రానున్న రోజుల్లో దమ్మాయిగూడ మున్సిపల్ కార్పొరేషన్?లో బీజేపీ జెండా ఎగరవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.కార్యకర్తలందరూ ఐకమత్యంతో పనిచేయాలని కోరారు.ప్రజా మద్దతు బీజేపీకే: తోట నరేష్ పటేల్ కార్పొరేషన్ అధ్యక్షులు తోట నరేష్ పటేల్ మాట్లాడుతూ ఆత్మనిర్భర్ భారత్ లో భాగంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న విధివిధానాలకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని అన్నారు. ప్రధాని మోదీ కలలను సాకారం చేసే దిశగా బీజేపీ అడుగులు వేస్తోందని, తెలంగాణలోనూ పార్టీ అధికారంలోకి రావడం తథ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రజలకు, నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సుజాత నాయక్, కార్పొరేషన్ మహిళా మోర్చా అధ్యక్షురాలు ప్రశాంతి, సాహితి, సువర్ణలతో పాటు సీనియర్ నాయకులు బాపి రెడ్డి, ఉపాధ్యక్షులు ధర్మేందర్, ముత్తయ్య, చక్రపాణి, సాయి కృష్ణ, బాలయ్య, శేఖర్, ఆనంద్, కృష్ణ కిషోర్, చారి, శ్రీనివాస్, నరసింహా, జయరాం, రామ్ రెడ్డి, బాలాజీ నగర్ కాలనీ అధ్యక్షులు బిక్షపతి గౌడ్, సురేష్, రామారావు, హితేంద్ర మరియు వివిధ కాలనీల ప్రజలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ సంబరాల్లో పాల్గొన్న జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ శేట్కర్ నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి









**అక్షర విజేత :** నారాయణఖేడ్ నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని తహసీల్దార్ గ్రౌండ్ నందు స్థానిక ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఆగస్టు 15 స్వతంత్ర దినోత్సవం మరియు జనవరి 26 గణతంత్ర దినోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహిస్తారు.ఈ సందర్భంగా ఈరోజు గణతంత్ర దినోత్సవ సంబరాల్లో పాల్గొన్న జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ శేట్కర్ నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం మున్సిపల్ పట్టణంలోని పలు పాఠశాలల యొక్క విద్యార్థులు నాటక నృత్యాలను ప్రదర్శించడం జరిగింది అలాగే నారాయణఖేడ్ నియోజకవర్గంలోని పలు అధికారుల మంచి పని ప్రదర్శన కనబరిచిన అధికారులకు ఎమ్మెల్యే మరియు ఎంపీ శాలువాతో సన్మానించి అభినందించారు. అనంతరం విద్యార్థులు మంచి నాటక మరియు నృత్య ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకు ఎమ్మెల్యే, ఎంపీ అభినందించారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు నియోజకవర్గానికి సంబంధించిన తదితర ఉన్నతాధికారులు ప్రజలు విద్యార్థులు ఉపాధ్యాయులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# 77వ గణతంత్ర దినోత్సవ పతాక ర్యాలీలో పర్యావరణ పరిరక్షణకు వినూత్న ప్రచారం





**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని మక్తాల ఫౌండేషన్ ఆధ్వర్యంలో సికింద్రాబాద్?లో భారీ జాతీయ పతాక ర్యాలీ నిర్వహిస్తూ పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. సుమారు 200 మీటర్ల భారీ జాతీయ పతాకంతో నిర్వహించిన ఈ ర్యాలీ దేశభక్తి నినాదాలతో ఆకట్టుకుంది. "మొక్కలు నాటుదాం -- పర్యావరణాన్ని కాపాడుదాం" అనే సందేశాన్ని ప్రజల్లో విస్తృతంగా చాటి చెప్పడం ఈ ర్యాలీ ప్రత్యేకతగా నిలిచింది. ర్యాలీని మహంకాళి ఇన్స్పెక్టర్ రవి కుమార్, ఎస్ఐలు శ్రీధర్, ప్రసాద్ రెడ్డి, లిఖిత ప్రారంభించారు. సోమసుందరం వీధిలోని ఫౌండేషన్ కార్యాలయం నుండి ప్రారంభమైన ఈ ర్యాలీ జనరల్ బజార్, మహంకాళి స్ట్రీట్, సుభాష్ రోడ్, ఆర్పీ రోడ్ తదితర ప్రాంతాల మీదుగా తిరిగి కార్యాలయానికి చేరుకుంది. పాల్గొన్నవారు "భారత్ మాతాకీ జై", "వందే మాతరం", "జై జవాన్ -- జై కిసాన్", "మొక్కలు నాటుదాం" వంటి నినాదాలతో దేశభక్తి జోష్ నింపారు. ఈ సందర్భంగా మక్తాల ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మక్తాల జలంధర్ గౌడ్ మాట్లాడుతూ, ప్రతి భారత పౌరుడు కనీసం ఒక మొక్క నాటి దాన్ని పెద్ద వృక్షంగా పెంచాలని పిలుపునిచ్చారు. పర్యావరణాన్ని కాపాడటం మనందరి బాధ్యత అని, ఒక వృక్షం తరతరాలకు ఆక్సిజన్ అందించే జీవనాధారం అవుతుందని చెప్పారు. రాజ్యాంగం అమల్లోకి వచ్చిన ఈ రోజు ప్రాముఖ్యతను వివరించి, రాజ్యాంగ రూపకర్తలను స్మరించుకున్నారు. గత 16 సంవత్సరాలుగా మక్తాల ఫౌండేషన్ దేశభక్తి, పర్యావరణ పరిరక్షణపై విస్తృత కార్యక్రమాలు నిర్వహిస్తోందని తెలిపారు. దేశంలో పచ్చదనం తగ్గిపోతుండటంపై ఆందోళన వ్యక్తం చేస్తూ, పర్యావరణ సమతుల్యత కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు శేఖర్ గౌడ్, జె. ప్రకాష్, నరసింహ చారి, కే. వేణు, హరి స్వామి, ప్రసన్నకుమార్, మధుసూదన్, డి. ప్రకాష్, అనిల్, శివరత్నం, వెంకటాచారి, సుబ్రహ్మణ్యం, కృష్ణ, పూర్ణచందర్, శివకుమార్, వెంకటేష్, శ్రవణ్, మహేష్, నటేష్, నాగేష్, జి. కైలాష్, పి. హష్మి తదితరులు పాల్గొన్నారు

# జిల్లాను అభివృద్ధి పథంలో నిలుపుటకు అందరి సహకారం అవసరం

## జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్





**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** జిల్లాను అభివృద్ధి పథంలో నిలుపుటకు అందరి సహకారం ఎంతైనా అవసరమని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. 77వ భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ జాతీయ జెండాను ఎగురవేశారు. ముందుగా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా లు పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ జిల్లా ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ... ప్రపంచంలోనే గొప్ప సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య గణతంత్ర దేశంగా భారతదేశమును నిలుపుకునేందుకు భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సారిధ్యంలో భారత రాజ్యాంగం 1950 జనవరి 26న అమలులోకి తెచ్చుకున్నామన్నారు. ప్రజా పాలన, పారదర్శకతతో సమాజంలోని అన్ని వర్గాలకు స్వేచ్ఛ సామాజిక న్యాయము సమాన అవకాశాలు అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని కలెక్టర్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన పథకాలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయని ఆయన తెలిపారు. రాష్ట్రంలో ఆడపడుచులు ట్రాన్స్ జెండర్లకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. ఇప్పటివరకు జిల్లాలో 5 కోట్ల 15 లక్షల మంది మహిళలు ఉచిత రవాణా సౌకర్యాన్ని వినియోగించుకున్నారని ఆయన తెలిపారు. ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీ మేరకు 2 లక్షల రూపాయల వరకు 849 కోట్ల రూపాయల రుణమాఫీ చేసిందని ఆయన తెలిపారు. రైతు బీమా ద్వారా మరణించిన రైతులకు 5 లక్షల చొప్పున 367 కోట్ల రూపాయలను నామిని ఖాతాల్లో జమ్మ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఇండ్లు లేని నిరుపేదలు 265269 మంది దరఖాస్తు చేసుకోగా ఇప్పటివరకు 12863 గృహాలు నిర్మించుకోవడానికి ఆమోదించినట్లు ఆయన తెలిపారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద జిల్లాలో 19888 కుటుంబాలకు 12 కోట్ల చెల్లింపులు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. గృహ జ్యోతి కింద 142932 కుటుంబాలకు 70 కోట్ల 44 లక్షల సబ్సిడీని ప్రభుత్వ అందజేసిందని అన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా జిల్లాలో 119735 మంది లబ్ధి చేకూరుతుందని ఇప్పటికీ ప్రభుత్వం 10.40 కోట్ల రూపాయల సబ్సిడీ అందించిందని నేను తెలిపారు. జిల్లాలో నూతనంగా 43589 కొత్త రేషన్ కార్డు జారీ చేసి 162000 యూనిట్లకు అదనపుడేసిన మంజూరు చేయడం జరిగిందని, 284607 ఆహార భద్రత కార్డులలో 9709656 యూనిట్ల గాను ప్రతి మాసము 5826 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. వానాకాలంలో 16865 రైతుల నుండి 87734 మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని సేకరించి 209 కోట్ల రూపాయలను రైతులు ఖాతాలలో జమ చేయడం జరిగిందన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరం డిసెంబర్ నాటికి 16 కోట్ల 25 లక్షలు మార్కెట్ ఫీజు లక్ష్యము నిర్ణయించగా 826.56 లక్షలు మార్కెట్ ఫీజును సాధించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాల ద్వారా 47447 మంది రైతుల నుండి పత్తిని కొనుగోలు చేసి కనీసం మద్దతు ధరను ఆయన అన్నారు. నేషనల్ అగ్రికల్చరల్ మార్కెటింగ్ పథకంలో వ్యవసాయ మార్కెట్ కమిటీలలో ఆన్ ఆన్ లైన్ ద్వారా క్రయవిక్రయాలు చేయడానికి అవసరమైన అన్ని రకాల మౌలిక వసతులు కల్పించడం జరిగిందని ఆయన తెలిపారు. ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ ద్వారా ఈ ఆర్థిక సంవత్సరానికి 2500 ఎకరాల్లో లక్ష్యానికి గాను ఇప్పటివరకు 453 మంది రైతులు 1356 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. 91 లక్షల 38 వేల ఖర్చుతో 100% సబ్సిడీతో 1 కోటి 8 లక్షల చేప పిల్లలను 617 చెరువులో వదలడం జరిగింది అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలో భాగంగా జిల్లాలో 1062 పాఠశాలలకు గాను 924 పాఠశాలలో 18 కోట్ల 80 లక్షల వ్యయంతో పనులు పూర్తి చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. మధ్యాహ్న భోజనం పథకం ద్వారా 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు 93151 విద్యార్థిని విద్యార్థులకు పౌష్టిక ఆహారాన్ని అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. విద్యార్థులందరికీ పాఠ్యపుస్తకాలతో పాటు రెండు జతల ఏకరూప దుస్తులను పంపిణీ చేయడం జరిగింది అన్నారు. షెడ్యూల్ కులాల సేవా సహకార అభివృద్ధి శాఖ ద్వారా 739840 రూపాయలతో 13 బోర్డు డ్రిల్లింగ్ చేయించి బోరు బావులకు కరెంటు పంపుసెట్లను ఉచితంగా అందించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. మైనార్టీ అభివృద్ధి శాఖ ద్వారా మహిళలకు కుట్టు మిషన్లు, ఈద్గా, స్మశాన వాటిక లకు ప్రహరీ గోడ షాది ఖానాలు, చర్చిల మరమ్మత్తులను చేపట్టడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాలు, ప్రభుత్వ వసతి గృహాలు, రెవెన్యూ కార్యాలయాలకు రంగులు వేయించి సుందరీకరణ చేయబడిందని అదేవిధంగా ప్రభుత్వ వసతి గృహాల్లో బాత్రూంలో టాయిలెట్ల మరమతులతో పాటు సీలింగ్ ఫ్యాన్లు, వంట సామాగ్రిని సమకూర్చడం జరిగిందని, చలి తీవ్రతం దృష్టిలో పెట్టుకొని విద్యార్థులకు స్వెటర్లను అందించడం జరిగినది కలెక్టర్ తెలిపారు. భూభారతి పథకంలో 21581 దరఖాస్తులు వచ్చాయని అందులో 15328 దరఖాస్తులు పరిష్కరించగా 6253 దరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయి కలెక్టర్ తెలిపారు. మహిళా శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో 1129 అంగన్వాడి కేంద్రాల్లో ఆరోగ్యలక్ష్మి పథకం ద్వారా ప్రతిరోజు ఉదయికించిన కోడిగుడ్డు, సంపూర్ణ భోజనం, గర్భిణీ మహిళలు, బాలింతలకు ప్రతిరోజు ఉడికించిన కోడిగుడ్డు, పాలు అందించడం జరుగుతుందని అదేవిధంగా 7 నెలల నుండి 3 సంవత్సరాల లోపు నెలకు సరిపడే బాలామృతం, కోడిగుడ్లను ఇవ్వడం జరుగుతుంది కలెక్టర్ తెలిపారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో 12780 సంఘాలకు 43.77 కోటరూపాలు వడ్డీ లోని రుణాలను ఇవ్వడం జరిగిందని అదేవిధంగా 12856 మహిళా సంఘాలకు 658.75 కోట్ల రూపాయల బ్యాంకు లింకేజీ ఇచ్చి రాష్ట్రంలో అన్ని జిల్లాల కంటే ముందుగా ఉన్నామని కలెక్టర్ తెలిపారు. స్త్రీనిధి ద్వారా 31 కోట్ల రూపాయల లక్ష్యానికి గాను ఇప్పటివరకు 803 సంఘాలకు 17.71 కోట్ల రుణాలు ఇవ్వడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. చేత పెన్షన్ ద్వారా 108086 మంది లబ్ధిదారులకు ప్రతి నెల 26 కోట్ల 75 లక్షల రూపాయలు చెల్లించబడుతున్నాయని ఆయన అన్నారు. జిల్లా పరిధిలో గల అన్ని ఆరోగ్య కేంద్రాల్లో ఈ సంవత్సరం 4 లక్షల 28 వేల మంది అవుట్ పేషెంట్లకు సేవలు అందించడం జరుగుతుందని, 9966 మంది గర్భిణీలకు ప్రభుత్వ ఆసుపత్రులలో వాస్తవాలు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. తెలంగాణ డయాగ్నస్టిక్ హబ్ ద్వారా 141418 మంది రోగులకు వివిధ రకాల రోగ నిర్ధారణ పరీక్షలు ఉచితంగా చేయడం జరిగిందని, ప్రభుత్వ ఆసుపత్రిలో క్యాన్సర్ డే కేర్ సెంటర్ ను ప్రారంభించి 26 మంది క్యాన్సర్ రోగులకు కీమోథెరపీ చేయడం అయ్యిందని, వృద్ధుల సంరక్షణ కొరకు ప్రత్యేకంగా 20 పడకలను కేటాయించి చికిత్స చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో అదనంగా కొడంగల్ వైద్య కళాశాల, భవనాల నిర్మాణం కోసం 124.50 కోట్ల రూపాయల బడ్జెట్టు కేటాయించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం అందించేందుకు జిల్లాలో రోడ్ల విస్తరణతో పాటు వంతెనలు ఏర్పాటు చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో అధిక పాల ఉత్పత్తికి గాను 37 లక్షల 50 వేల విలువ గల 10 టన్నుల హైబ్రిడ్ జాతి గడ్డి విత్తనాలు 75 శాతం సబ్సిడీపై పంపిణీ చేయబడ్డాయని కలెక్టర్ తెలిపారు. ఆరోగ్య శ్రీ పథకం ద్వారా ఇప్పటివరకు 31695 మంది పేదల చికిత్స నిమిత్తం 86 కోట్ల 29 లక్షల రూపాయలను చెల్లించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరం కళ్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ పథకం కింద 3 వేల 2 వందల లబ్ధిదారులకు 32 కోట్ల రూపాయలు అందజేయడం జరిగిందని ఆయన తెలిపారు. వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా వివిధ శాఖల సహకారంతో అటవీ శాఖ ద్వారా 47.86 నాటినట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లా పరిధిలో పది కోట్ల రూపాయలతో అనంతగిరి కోట్ పల్లి గుట్లపల్లి అంతారం బొమ్రాజ్ పెట్ జాఫర్ పల్లి లలో అర్బన్ పార్కులు మంజూరు చేయడం జరిగిందని వీటిలో అనంతగిరి అర్బన్ పార్క్ పనులు 80శాతం పూర్తి అయ్యాయని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా వివిధ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు వివిధ సాంస్కృతి కార్యక్రమాలను నిర్వహించారు. రోడ్డు వారోత్సవాల సందర్భంగా రోడ్డు ప్రమాదాలపై నిర్వహించిన అవగాహన, అదేవిధంగా నేరస్థులను పసిగట్టే డాగ్ స్క్వాడ్ ప్రదర్శన ఎంతగానో ఆకర్షించబడ్డాయి. అనంతరం జిల్లాలో ఉత్తమ సేవలు అందించిన అధికారులకు, ఉద్యోగులకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందజేశారు. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో శాసనసభ్యులు కాలే యాదయ్య, బి.మనోహర్ రెడ్డి, అదనపు కలెక్టర్ లు రాజేశ్వరి, సుధీర్ లతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు





**అక్షర విజేత, గణపురం:** గణపురం మండల కేంద్రంలో 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా గణపురం టౌన్ అధ్యక్షులు హఫీజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా జాతీయ జెండాను ఆవిష్కరించిన బి ఆర్ఎస్ గణపురం మండల అధ్యక్షులు మోతె కరుణాకర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పోలుసాని లక్ష్మీ నరసింహరావు,మాజీ పిఎసిఎస్ చైర్మన్ పోరెడ్డి పూర్ణ చంద్రారెడ్డి,సీనియర్ నాయకులు భైరగాని కుమారస్వామి గౌడ్,డాక్టర్ గంజి జన్నయ్య,తంగళ్లపెల్లి వెంకన్న,మామిండ్ల సాంబయ్య,వార్డు సభ్యులు పాశికంటి రామకృష్ణ,పబ్బ సమత రవీందర్, మాజీ సర్పంచ్ లుకట్లప్రశాంతిశంకరయ్య,పెంచాల రవీందర్,జిల్లా యూత్ నాయకులుగాజర్ల చింటూ గౌడ్, మార్క సాయి గౌడ్ ,కేటీఆర్ సేన జిల్లా అధ్యక్షులు వీసం భరత్ రెడ్డి,నాయకులు గండు శ్రీధర్, సింహాచలం,బోట్ల స్వామి. యూత్ నాయకులు ఎండి వాజిత్,టి. సాయివర్ధన్,చక్రి,సాయిరాం,అభి,వడ్లకొండ రాహుల్,ఎండి షఫీ,గడ్డమిది రాకేష్, ఎం డిజహీర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు కుటుంబం పై ఫారెస్ట్ అధికారుల దాడి...





**అక్షర విజేత ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో చీఫ్:** దేశ సరిహద్దుల్లో ప్రాణాలకు తెగించి కాపలా కాసే ఒక సైనికుడి కుటుంబానికే రక్షణ కరువైందని ప్రభుత్వమే కేటాయించిన భూమిలో సాగు చేసుకుంటున్న రైతుల పై అటవీ శాఖ అధికారులు దౌర్జన్యానికి పాల్పడుతున్నారని కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలం తక్కల్లపల్లి గ్రామానికి చెందిన సప్ప లక్ష్మి, ఆమె కుమారుడు రాజశేఖర్ ఆరోపిస్తున్నారు. సుమారు 25 ఏళ్ల క్రితం ప్రభుత్వం పేదలకు చేసిన భూ పంపిణీలో భాగంగా తమకు సర్వే నంబర్ 66లో రెండున్నర ఎకరాల భూమిని కేటాయించినట్లు తెలిపారు. అప్పటి నుండి ఆ భూమిని సాగు యోగ్యంగా మార్చుకుని, పంటలు పండిస్తూ జీవనం సాగిస్తున్నామని అన్నారు. పట్టా భూమి అయినప్పటికీ, అటవీ అధికారులు కక్షపూరితంగా వ్యవహరిస్తూ తమను అడ్డుకుంటున్నారని చుట్టుపక్కల భూములను సాగు చేసుకోనిస్తూ కేవలం తమ భూమి విషయంలోనే అధికారులు దౌర్జన్యం చేస్తున్నారని వారు ఆరోపించారు. లక్ష్మీపై దాడికి పాల్పడ్డ బీట్ ఆఫీసర్ ఎండి ఆయాజ్ పై చర్యలు తీసుకోవాలని పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

## ప్రపంచ దేశాలకు 'భారత రాజ్యాంగం'

# ఆదర్శం ప్రజాస్వామ్యానికి ప్రాణం







**అక్షరవిజేత,రాయికల్:** రాయికల్ పట్టణం తో పాటు మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలలోనూ, పాఠశాలల్లో భారత దేశ 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. రాయికల్ మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో నాగార్జున, పోలీస్ కార్యాలయంలో ఎస్.ఐ. సుధీర్ రావు, ఎంపీడీవో కార్యాలయంలో చిరంజీవి,పురపాలక సంఘంలో నాగరాజు '77'వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో భారతమాతను, భారత రాజ్యాంగ నిర్మాత,భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు సమర్పణతోపూజించి జాతీయ జెండాను కార్యాలయాలలో ఆవిష్కరించి జాతీయ గీతాలాపన చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ భారతదేశానికి 1950 జనవరి 26న భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన పవిత్రమైన దినమే ఈ 'గణతంత్ర దినోత్సవం' అని తెలుపుతూ,భారత దేశ స్వాతంత్రం కొరకు ప్రాణాలు అర్పించిన ఎందరో మహనీయుల ప్రాణత్యాగాలను, స్వాతంత్రం కొరకు తమ కుటుంబాలను త్యజించిన త్యాగమూర్తులను స్మరించుకుంటూ, మనం భారతదేశ రాజ్యాంగ విలువలను కాపాడుతూ ప్రజలకు సేవ చేద్దామని భారత రాజ్యాంగం ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలుస్తుందని, దేశభక్తిని, మన దేశ రాజ్యాంగ స్ఫూర్తితో భిన్నత్వంలో ఏకత్వాన్ని గుర్తు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల, పట్టణ అధికారులు, ప్రజాప్రతినిధులు, కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పీరజాదిగూడ సర్కిల్ లో 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా తిరంగా బైక్ ర్యాలీ

## మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ ఆధ్వర్యంలో..





**అక్షర విజేత, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి :** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా పరిధిలోని పీర్జాదిగూడ సర్కిల్లో ఈరోజు దేశవ్యాప్తంగా 77వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటున్న సందర్భంగా, గ్రేటర్ హైదరాబాద్ పీరజాదిగూడ సర్కిల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి ఆధ్వర్యంలో తిరంగా బైక్ ర్యాలీని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ , రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్ గార్లు విచ్చేసి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ గారు మాట్లాడుతూ, గణతంత్ర దినోత్సవం మన రాజ్యాంగ విలువలను గుర్తు చేసే పవిత్రమైన దినమని, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవాల్సిన బాధ్యత ప్రతి భారతీయుడిపై ఉందని తెలిపారు. దేశ ఐక్యత, సమానత్వం, సౌభ్రాతృత్వం పట్ల యువత అవగాహన పెంచుకోవాలని పిలుపునిచ్చారు. ఇటువంటి తిరంగా ర్యాలీలు ప్రజల్లో దేశభక్తిని మరింత పెంపొందిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాకు అధ్యక్షుడు వేముల మహేష్ గౌడ్, పిర్జాగూడ కార్పొరేషన్ మాజీ మేయర్ అమర్ సింగ్, ఘట్కేసర్ మండల్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు కర్ర రాజేష్, బోడుప్పల్ సర్కిల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోగుల నర్సింహా రెడ్డి,మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్,మాజీ కార్పొరేటర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గంగపుత్రుల భీష్మాష్టమి వేడుకలు...



**అక్షరవిజేత మామడ:** గంగపుత్రులు తమ పితామహుడిగా భీష్ముని ఆరాధిస్తూవుంటారు. భీష్ముడు అంపశయ్య మీద ప్రాణత్యాగం చేసిన రోజే మాఘ శుక్లపక్ష అష్టమి భీష్మ నిర్యాణ దినంగా కూడా భావిస్తారు. కాగా మండలం లోని పొన్కల్ గ్రామంలో గంగపుత్రుల సంఘ భవనంలో సోమవారం రోజు భీష్మాష్టమిని ఘనంగా నిర్వహించారు. భీష్మ పితామహున్ని స్మరించుకుంటూ ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాలవేసి పూజలు చేసి ఘన నివాళి అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గంగపుత్ర సంఘం అధ్యక్షులు పొట్టెల్లి శ్రీనివాస్, సెక్రటరీ పుట్టి రవి,యూత్ ప్రెసిడెంట్ చిట్యాల ప్రవీణ్, సభ్యులు శివ, లక్ష్మణ్, ఎర్రోళ్ల రెడ్డి రమేష్,గంగన్న, సాయిరాం,శంకర్,లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

# ఉత్తమ అధికారి గా చిర్ర రఘు జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి



**అక్షర విజేత, గణపురం:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా లో 77వ గణ తంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ చేతుల మీదుగా ఉత్తమ అధికారిగా ప్రశంస పత్రాన్ని అందుకున్న జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి చిర్ర రఘు.

# శ్రీకృష్ణ పాల ఉత్పత్తిదారుల సహకార సంఘంలో గణతంత్ర వేడుకలు



**అక్షర విజేత, గణపురం:** గణపురం మండల కేంద్రంలోని శ్రీకృష్ణ పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం అధ్యక్షుడు మామిండ్ల రామ్మోహన్ ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు పాలకేంద్రం ఆవరణలో జరిగాయి. ఈ కార్యక్రమంలో గణపురం గ్రామపంచాయతీ సర్పంచ్ కటకూరి రాధికా శ్రీనివాస్, వార్డు మెంబర్లు పసునూటి సౌమ్య శంకర్, నేరెళ్ల లక్ష్మీ శంకర్, గణపురంలోని ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్- ఎమ్మెల్యే- ఎస్పీ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్న హెడ్ కానిస్టేబుల్ కుకునూరు శ్రీనివాస్ రెడ్డి



**అక్షరవిజేత, పాపన్నపేట :** మెదక్ జిల్లా పోలీస్ శాఖలో ఉత్తమ సేవలు అందించిన హెడ్ కానిస్టేబుల్ కుకునూరు శ్రీనివాస్ రెడ్డి(పాపన్నపేట) కు గణతంత్ర దినోత్సవం సందర్భంగా పెరేడ్ గ్రౌండ్ లో సోమవారం మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, పోలీస్ శాఖ జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు, మెదక్ జిల్లా అడిషనల్ కలెక్టర్ నగేష్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. శ్రీనివాస్ రెడ్డి అవార్డ్ పొందడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తూ ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. సుదీర్ఘంగా పోలీసు శాఖలో అత్యుత్తమ సేవలు అందిస్తున్న శ్రీనివాస్ రెడ్డి సేవలను పలువురు ఉన్నతాధికారులు కొనియాడారు.

## కాసిపేట గురుకులంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు






**అక్షర విజేత బెల్లంపల్లి :** తెలంగాణ సాంఘిక సంక్షేమ కాసిపేట బాలుర గురుకుల పాఠశాల, కళాశాలలో ఘనంగా నిర్వహించినట్లుగా ప్రిన్సిపాల్ వూటూరి సంతోష్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. ఎందరో మహానుభావుల త్యాగాల ఫలితంగా స్వాతంత్ర్యం సిద్ధించింది, వారి మేధోకృషితోనే మన రాజ్యాంగం రూపుదిద్దుకుంది. ప్రపంచంలోనే గొప్ప ప్రజాస్వామ్య దేశంగా భారత దేశం వర్ధిల్లుతుండటం మనందరికి గర్వకారణం అని అన్నారు.ప్రపంచంలో నాలుగవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారతదేశం కొనసాగుతుంది. ప్రపంచ దేశాలు భారతదేశం వైపు చూస్తున్నాయి. వెనిజులా ఇరాన్ బంగ్లాదేశ్ , పాకిస్తాన్ వంటి దేశాలు యుద్ధాలతో, ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నాయి .తొలుత పాఠశాల నుండి పెద్ద బూద గ్రామ పంచాయతీ పరిధిలోని మత్తమారి గూడెం గ్రామం వరకు భారీ ఊరేగింపు నిర్వహించారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులు పరేడ్ నిర్వహించారు. ప్రిన్సిపాల్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పేరెంట్స్ కమిటీ సభ్యులు విద్యార్థులు పాల్గొన్నారు

## ఉమ్మడి గోపాల్పేట్ మండల వ్యాప్తంగా రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

ప్రభుత్వ ప్రవేట్ కార్యాలయాలపై జాతీయ జెండా ఆవిష్కరణ

పూజా కార్యక్రమాలు, ఆటపాటలతో, ఘనంగా జరిగిన వేడుకలు



**అక్షర విజేత గోపాల్పేట, రేవల్లి ;** వనపర్తి జిల్లా ఉమ్మడి గోపాల్పేట్ మండల పరిధిలోని వివిధ గ్రామాలలో ప్రభుత్వం మరియు ప్రైవేట్ కార్యాలయాల భవనాలపై మువ్వన్నెల జెండా రెపరెపలాడుంది. ఉమ్మడి మండలంలోని 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. స్థానిక పోలీస్ స్టేషన్లో, ఎమ్మార్వో కార్యాలయాలు, ఎంపీడీవో కార్యాలయాలు, విద్యుత్ శాఖ, విద్యాశాఖ, ఆరోగ్యశాఖ, మహిళా సంఘాలు, పోస్ట్ ఆఫీస్, గ్రామపంచాయతీ, పశువుల కేంద్రం, పాఠశాలలు, యువజన సంఘాలు, కుల సంఘాలు,కు సంబంధించిన వట్టి ప్రముఖులు జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. అదేవిధంగా విద్యార్థులు ఘనంగా ర్యాలీ నిర్వహించి దేశం కోసం పోరాడిన మహనీయుల యొక్క పేర్లను తలుస్తూ నినాదాలు ఇస్తూ పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. అదేవిధంగా ఆటపాటలతో ఉత్సాహంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో అన్ని డిపార్ట్మెంట్లకు చెందిన అధికారులు, ప్రవేట్ కార్యాలయాలకు చెందిన వ్యక్తులు ,యువకులు మహిళలు ,విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మొగుళ్లపల్లి మండల కేంద్రం లో బి ఆర్ ఎస్ పార్టీ కార్యలయం ఆవరణలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు..

జెండా ఎగురవేసిన బి ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బల్గురి తిరుపతిరావు..




జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండల కేంద్రంలో బి ఆర్ఎస్ పార్టీ కార్యాలయం ఆవరణలో 77,వ ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు, బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బల్గూరి తిరుపతిరావు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈసందర్భంగా వారు జాతీయ జెండాను ఎగురవేసి జాతీయ గీతానికి వందనం సమర్పించారు ఈ సందర్భంగా, బి ఆర్ ఎస్ పార్టీ కుటుంబ సభ్యులకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియ చేశారు.ఈ కార్యక్రమంలో చిట్యాల వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ కో డారి రమేష్ యాదవ్, వెంకట్రావు గ్రామ శాఖ అధ్యక్షులు, గుడిమల్ల రమేష్,దేవునూరి కుమార్, చెక్క శ్రీధర్ చిలుక మారిశ్రీనివాస్, ఆర్షం మహేష్, బత్తిని నరహరి, శనిగరపు శ్రీనివాస్, బండారి రామస్వామి, బిక్షపతి రాస,ప్రశాంత్,కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీ రత్నాలుగా ఎదగాలి

ఆదర్శంగా సత్య సాయి స్కూల్

తల్లిదండ్రులకు హెల్మెట్ గిఫ్ట్ గా ఇవ్వండి

సినీ ఆర్టిస్ట్ బిత్తిరి సత్తి






**అక్షర విజేత, చేవెళ్ల :** చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలోని శ్రీ సత్య సాయి గ్రామర్ హైస్కూల్ లో, సాంస్కృతిక వేడుకలు కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు ముఖ్య అతిథిగా సిఐ ఉపేందర్ బిత్తిరి సత్తి హాజరయి జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ విద్యార్థులు రేపటి జాతి రత్నాలుగా ఎదగాలని సినీ, మిమిక్రీ ఆర్టిస్ట్, కమెడియన్ బిత్తిరి సత్తి అలియాస్ పామెన కావలి రవికుమార్ సూచించారు. సోమవారం గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని . కార్యక్రమానికి . పాఠశాలలో ఏర్పాటు చేసిన ట్రాఫిక్ పార్కును సీఐ ఉపేందర్ తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా బిత్తిరి సత్తి మాట్లాడుతూ.. నేటి విద్యార్థులే రేపటి బావి భారత పౌరులని అన్నారు. క్రమశిక్షణతో విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని తెలిపారు. ప్రతి విద్యార్థి తమ తల్లిదండ్రులకు హెల్మెట్ ను బహుమతిగా ఇవ్వాలన్నారు. మద్యం సేవించి, అపరిమిత వేగంతో వాహనాలు నడపరాదని విద్యార్థుల తల్లిదండ్రులకు సూచించారు. సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవ్ చేయకూడదని చెప్పారు. అదేవిధంగా విద్యార్థులు స్మార్ట్ ఫోన్, సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని వివ రించారు. పాఠశాల ఆవరణలో ట్రాఫిక్ పార్క్ ను ఏర్పాటు చేయడం అభినందనీయమని చెప్పారు. విద్యార్థులకు ట్రాఫిక్ పై అవగాహన, నియమ నిబంధనలు, రోడ్డు ప్రమాదాల నియంత్రణ తదితర అంశాలను పాఠ్యాంశంలో భాగంగా విద్యార్థులకు నేర్పించాలని సూచించారు. అనంతరం 100 మీటర్ల జాతీయ పతాకంతో చేవెళ్ల పట్టణ కేంద్రంలోని మార్కెట్ యార్డ్ నుంచి శంకర్ పల్లి చౌరస్తా నిర్వహించిన తిరంగా ర్యాలీలో పాల్గొన్నారు. అక్కడే విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. ఈ కార్యక్రమంలో సీఐ ఉపేందర్, ఎస్ఐలు తేజశ్రీ వనం శిరీష, పాఠశాల డైరెక్టర్లు నల్లనాయుడు స్వరూప్ రెడ్డి, శ్రీనివాస్ సంతోష్, బి.గోపాల్(సీనియర్ జర్నలిస్ట్), ప్రిన్సిపల్స్ అరుణ్ మోన్యా, స్నేహ పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## మువ్వన్నెల రెపరెపలు.జనగణమన వందనాలు



ఘనంగా గణతంత్ర దినోత్సవం

అన్ని కార్యాలయాలలోనూ ఎగిరిన జెండా.

పాల్గొన్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాపరెడ్డి

తహసిల్దార్, ఎంపీడీవో, పోలీస్ స్టేషన్ తదితర ప్రభుత్వ కార్యాలయంలో ఘనంగా గణతంత్ర వేడుకలు





**అక్షరవిజేత, చేవెళ్ల :** చేవెళ్ల మున్సిపాలిటీలో ఎటు చూసినా మురిసిపోతున్న మువ్వన్నెల జెండా రెపరెపలతో రోమాలు నిక్క పొడిచే జనగణ మన గీతంతో. మన దేశానికి, మన భరతమాతకు, స్వాతంత్రం సాధించిన మహనీయులకు జయ జయ ధ్వానాలతో గణతంత్ర దినోత్సవం అత్యంత వైభవంగా జరిగింది.చేవెళ్ల పట్టణంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో ఈ సందర్భంగా మువ్వన్నెల జెండా ఎగురవేసి వందనం చేశారు. పట్టణంలోని అన్ని కార్యాలయలలో జెండా ఎగురవేశారు,పట్టణంలోని మున్సిపాలిటీ కార్యాలయం, గ్రంథాలయం, వ్యవసాయ కార్యాలయం, తహసిల్దార్ కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయం, పోలీస్ స్టేషన్ తో పాటు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లోనూ జెండా ఎగరవేశారు. అదేవిధంగా అన్ని ప్రభుత్వ పాఠశాలలో జెండా ఎగురవేయడంతో పాటు చిన్నారులకు వివిధ కార్యక్రమాలు నిర్వహించి బహుమతులను అందజేశారు. ఆయా శాఖల అధికారులు, వివిధ పార్టీల నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## దుండిగల్ తండాలో సేవాలాల్ మహారాజ్ జయంతి ప్రత్యేక భక్తి గీతం చిత్రీకరణ

దుండిగల్ తండాలో సేవాలాల్ మహారాజ్ జయంతి ప్రత్యేక భక్తి గీతం చిత్రీకరణ





**అక్షర విజేత, దుండిగల్ :-** బంజారా సమాజ ఆరాధ్య దైవం, ఆధ్యాత్మిక గురువు సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతిని పురస్కరించుకుని దుండిగల్ తండాలో ప్రత్యేకంగా రూపొందించిన భక్తి గీతం చిత్రీకరణ ఘనంగా పూర్తైంది. సేవాలాల్ మహారాజ్ మహిమలు, ఆయన జీవన విధానం, బంజారా సమాజానికి అందించిన ఆధ్యాత్మిక సందేశాన్ని ప్రజలకు సులభంగా చేరువ చేయాలనే ఉద్దేశంతో ఈ భక్తి గీతాన్ని రూపొందించారు.ప్రముఖ బంజారా ప్రవచనకర్త ఎస్పీ నాయక్ మహారాజ్ తన కలం, గళం ద్వారా సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ యొక్క దైవత్వం, త్యాగం, సేవా భావాన్ని అద్భుతంగా ఆవిష్కరించారు. ప్రతి ఏటా ఫిబ్రవరి 15న సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా ఆయన జీవిత చరిత్రను పాట రూపంలో రూపొందిస్తూ, వాటిని వీడియో రూపంలో ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తున్న ఎస్పీ నాయక్ మహారాజ్ ప్రయత్నం బంజారా సమాజంలో విశేష ఆదరణ పొందుతోంది.ఈ ఏడాది కూడా అదే సంప్రదాయాన్ని కొనసాగిస్తూ, దుండిగల్ తండా నేపథ్యంగా భక్తి భావంతో నిండిన విశేష చిత్రాన్ని తెరకెక్కించారు. సేవాలాల్ మహారాజ్ బోధనలు, ఆయన చూపిన మార్గం, సమాజ ఐక్యతకు చేసిన కృషిని ప్రతిబింబించేలా ఈ పాటను రూపొందించారు. ఆకట్టుకునే విజువల్స్, సంప్రదాయ బంజారా సంస్కృతి ప్రతిఫలించే సెట్స్, ఆధ్యాత్మిక వాతావరణం ఈ వీడియోకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఈ భక్తి గీతం సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా ప్రేక్షకుల ముందుకు రానుండగా, బంజారా సమాజంలో ఇది ప్రత్యేకమైన గుర్తింపును సాధిస్తుందని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా యువతలో భక్తి భావాన్ని పెంపొందించడంతో పాటు, సేవాలాల్ మహారాజ్ జీవితాన్ని తెలియజేసే దిశగా ఈ పాట కీలక పాత్ర పోషించనుందని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి శంకర్ బావ లాల్ మహారాజ్, నిర్మాత సభావత్ కృష్ణ నాయక్, నాగరాజు నాయక్, శంకర్ నాయక్, డీఓపీ ఎంఎస్ శంకర్, కొరియోగ్రాఫర్ లక్ష్మణ్ నాయక్, సెట్ ప్రాపర్టీ విభాగానికి చెందిన శంకర్,ప్రేమ్, సచిన్ తదితరులు పాల్గొని చిత్రీకరణను విజయవంతంగా పూర్తి చేశారు.సేవాలాల్ మహారాజ్ భక్తులకు ఈ భక్తి గీతం ఒక ఆధ్యాత్మిక అనుభూతిగా నిలవనుండగా, బంజారా సంస్కృతి, సంప్రదాయాల ప్రాచుర్యానికి ఇది మరింత దోహదపడనుందని నిర్వాహకులు తెలిపారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం మాటలకే పరిమితం.. పనులు శూన్యం మాజీ ఎమ్మెల్యే..



**అక్షర విజేత: హన్మకొండ/ పరకాల :** పరకాల నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయినా ఇప్పటివరకు ప్రజలకు ఇచ్చిన ఒక్క హామీ కూడా అమలు చేయలేదని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి తీవ్రంగా విమర్శించారు. సోమవారం పరకాల పట్టణంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు చెప్పేది ఒకటి, చేసేది మరోటని, వారి పాలన మొత్తం అసత్య ప్రచారాలు, మోసాల పునాదుల మీద నడుస్తోందని ధ్వజమెత్తారు.బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పూర్తయిన అభివృద్ధి పనులకు రంగులు వేసి మళ్లీ ప్రారంభాలు చేయడమే కాంగ్రెస్ పాలనకు పరాకాష్ట అన్నారు. మా ప్రభుత్వంలో వేసిన శిలాపలకలను ధ్వంసం చేసి కొత్తవి పెట్టి శంకుస్థాపనలు చేయడం తప్ప, పరకాలలో కొత్తగా మంజూరైన అభివృద్ధి పనులు ఒక్కటైనా లేవని స్పష్టం చేశారు. సంక్షేమ పథకాలు గల్లంతయ్యాయని, కొత్త పెన్షన్లు ఇవ్వకపోగా రెండు నెలల పెన్షన్లు, రైతుబంధు ఎగ్గొట్టి లబ్ధిదారులు, రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని ఆరోపించారు.కేసీఆర్ పాలనలో ఎక్కడా కొరత లేకుండా అందుబాటులో ఉన్న యూరియా కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎందుకు లభించడం లేదో ప్రజలు ఆలోచించాలని సూచించారు. స్థానిక ఎమ్మెల్యేకు పరకాలలో అభివృద్ధి కనిపించడం లేదని వ్యాఖ్యానించడంపై స్పందిస్తూ, ప్రజల్లో తిరిగితే అభివృద్ధి ఉందో లేదో తెలుస్తుందని ఎద్దేవా చేశారు. ఒకసారి పరకాల ప్రజలను అడిగితేనే నిజం చెబుతారని అన్నారు. రెండేళ్లుగా వంద పడకల ఆసుపత్రి, దామెర చెరువు మినీ ట్యాంక్ బండ్, ఇంటిగ్రేటెడ్ వెజ్ -- నాన్ వెజ్ మార్కెట్, డిగ్రీ కాలేజ్ ఎందుకు పూర్తికాలేదో స్థానిక ఎమ్మెల్యే ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. దామెర చెరువులో ఉన్న బోట్ ఎటు పోయిందో కూడా ప్రజలకు వివరించాలని ప్రశ్నించారు. కాంగ్రెస్ అంటేనే స్కాములు, పర్సంటేజీల ప్రభుత్వం అని వ్యాఖ్యానించిన చల్లా ధర్మారెడ్డి, సీఎం రేవంత్ రెడ్డికి, మంత్రులకు పరిపాలనపై పట్టు పూర్తిగా తప్పిందన్నారు. ఏమి చేయాలో తెలియని పరిస్థితిలో ప్రభుత్వం ఉందని విమర్శించారు. మేడారంలో క్యాబినెట్ సమావేశం పెట్టినా జాతర పనులు ఇప్పటికీ పూర్తికాలేదని, అమ్మవార్ల దర్శనానికి వచ్చే భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేయడం లేదని మండిపడ్డారు. ప్రజలు మళ్లీ బిఆర్ఎస్ పాలనను కోరుకుంటున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై ప్రజలు గుర్రుగా ఉన్నారని అన్నారు. వచ్చే మున్సిపాలిటీ ఎన్నికల్లో పరకాల గడ్డపై గులాబీ జెండా ఎగరవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు,సొసైటీ,మార్కెట్ చైర్మన్లు,డైరెక్టర్లు, కో ఆప్షన్లు,బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలి

విబి జీ రామ్ జీ చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలి

ఉపాధి హామీ పథకం గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఆధార స్తంభం వంటిదని,దీనిని బలహీనపరచడం దేశాభివృద్ధికి ఏ మాత్రం మంచిది కాదు.. ఎమ్మెల్యే రేవూరి



**అక్షర విజేత: హన్మకొండ/ ఆత్మకూరు :** కేంద్రంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్పుకు వ్యతిరేకంగా ఏఐసీసీ, పిసిసి ఆదేశాల మేరకు సోమవారం ఆత్మకూరు మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో హనుమకొండ జిల్లా డిసిసి అధ్యక్షులు, కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డితో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....విబీ జీ రామ్ జీ చట్టాన్ని తక్షణమే రద్దుచేసి, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రజావ్యతిరేక విధానాలను నిలిపివేసి, పేదల పక్షాన నిర్ణయాలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గతంలో పనులకు సంబంధించి వేతనాలు 100% కేంద్రం నుండి వచ్చేవని ఇప్పుడు కేంద్రం 60 శాతం భరిస్తే, మిగతా 40% భారం రాష్ట్ర ప్రభుత్వాలపై పడుతుందన్నారు. ప్రజలకు ఉపాధి హక్కు,పంచాయతీలకు పాలన హక్కులు తిరిగి కల్పించాలని అన్నారు.మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించి, ప్రజలకు ఉపాధి హక్కును, గ్రామ పంచాయతీలకు పాలనా హక్కులను తిరిగి కల్పించాలని డిమాండ్ చేశారు.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజల ఉపాధి హక్కును కాలరాస్తూ,గ్రామ పంచాయతీలకు రాజ్యాంగబద్ధంగా లభించిన అధికారాలను నిర్వీర్యం చేస్తోందని విమర్శించారు.కొత్త చట్టంతో సాంకేతిక సమస్యలు ఏర్పడతాయని, కాంట్రాక్టర్ ఆధారిత ప్రాజెక్టులుగా మారబోతున్నాయి అన్నారు.విబీ జీ రామ్ జీ చట్టం ద్వారా నిరుద్యోగం తీవ్రంగా పెరుగుతుందని, ఉపాధి అవకాశాలు తగ్గుతాయని, పట్టణాలకు వలసలు పెరిగి.. గ్రామీణ జీవన ప్రమాణాలు తగ్గిపోతాయన్నారు.

# ఖమ్మం టీఎన్జీవోస్,కార్యాలయంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు











**ప్రపంచంలోనే భారత రాజ్యాంగం అత్యున్నతమైనది**

**విధుల్లో నిబద్ధతతో ఉద్యోగులు ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలి- జిల్లా అధ్యక్షుడు గుంటుపల్లి శ్రీనివాస్**

**అక్షర విజేత ఖమ్మం:** 77వ గణతంత్ర దినోత్సవ శుభ సందర్భాన్ని పురస్కరించుకొని, ఖమ్మం జిల్లా టీఎన్జీవోస్ యూనియన్ ఆధ్వర్యంలో ఈ రోజు స్థానిక టిఎన్జీవోస్ భవన ప్రాంగణంలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం అత్యంత ఘనంగా జరిగింది. ఈ వేడుకల్లో జిల్లా అధ్యక్షుడు గుంటుపల్లి శ్రీనివాస్ పాల్గొని త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం ప్రపంచ దేశాలకే దిక్సూచి అని, మన దేశాన్ని గొప్ప ప్రజాస్వామ్య దేశంగా నిలిపిందని కొనియాడారు. ఎందరో వీరుల త్యాగఫలితమే నేడు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ అని, ఆ స్వేచ్ఛను, రాజ్యాంగ విలువలను కాపాడాలి అని పిలుపు నిచ్చారు. ఉద్యోగులు తమ హక్కులతో పాటు బాధ్యతలను గుర్తించాలని తెలియజేశారు.

**పాల్గొన్న ముఖ్య నాయకులు:**

ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కొణిదెన శ్రీనివాస్, కోశాధికారి వల్లపు వెంకన్న, సహాధ్యక్షులు కొమరగిరి దుర్గాప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి జడ్.ఎస్. జైపాల్ విజయ్ కుమార్, వైస్ ప్రెసిడెంట్లు యర్రా రమేష్, శ్రీధర్ సింగ్, అస్లాం, లలిత కుమారి, జాయింట్ సెక్రటరీలు తాళ్లూరి శ్రీకాంత్, బూస చంద్ర శేఖర్, ఏలూరి హరికృష్ణ కోనార్, విమెన్ జాయింట్ సెక్రటరీ శీలం రాధిక రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ పెద్దినేని రాధా కృష్ణ, పబ్లిసిటీ సెక్రటరీ యర్రమల శ్రీనివాస్, రవిచంద్ర,నెల్లూరి విజయ,మహిళా విభాగం చైర్మన్ మృదుల, సయ్యద్ రహీం ఖమ్మం నగర శాఖ అధ్యక్షులు ప్రభాకర చారి, కార్యదర్శి ఆంజనేయులు, నెల్లూరి రవి,శంకర్, పవన్ వసతి గృహ సంక్షేమ అధికారుల సంఘం ఫోరం అధ్యక్షులు కోటపాటి రుక్మారావు, కార్యదర్శి నెల్లూరు నాగేశ్వరరావు ,మున్సిపల్ ఫోరం అధ్యక్షులు సుధాకర్, మెడికల్ ఫోరం నాయకులు సైదులు, లావణ్య, కృష్ణ,లక్ష్మి నర్సయ్య, ముఖిత్ తో పాటు పెద్ద సంఖ్యలో కార్యవర్గ సభ్యులు, ఉద్యోగ సంఘ నాయకులు ఈ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.

# భవిష్యత్ తరాలకు భారత రాజ్యాంగం మార్గదర్శకం









**టీజేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి**

**ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు**

**జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు.**

**అక్షర విజేత ఖమ్మం:** ఖమ్మం ప్రెస్ క్లబ్ లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు జాతీయ పతాకాన్ని ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీజేఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి మాట్లాడుతూ. భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం ఫలితంగా స్వేచ్ఛ జీవులుగా ఉంటున్నామని, ఆనాటి త్యాగధనుల ఆశయ సాధనలో ప్రతి ఒక్కరు పునరాంకితులు కావాలని, వారు చూపిన మార్గాన్ని భవిష్యత్ తరాలకు అందించాలని అన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం టీజేఎఫ్ నిరంతరం పోరాడుతుందని, జర్నలిస్టులకు ఏ కష్టం వచ్చినా టీజేఎఫ్ అండగా నిలుస్తుందన్నారు. విలువలు కలిగిన జర్నలిజం భవిష్యత్ తరాలకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు మందుల ఉపేందర్, యలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్షులు యలమందల జగదీష్, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, కోశాధికారి బిక్కీ గోపి, ఉపాధ్యక్షులు పొన్నెబోయిన పానకాలరావు, రేపాక యాదగిరి, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్.వి. రెడ్డి, సహాయ కార్యదర్శులు మూల జీవన్ రెడ్డి, ఉల్లోజు రమేష్, పులి శ్రీను, ప్రచార కార్యదర్శి నల్లమోతు శ్రీనివాస్, కూరపాటి నరేష్, కమిటీ కార్యవర్గ సభ్యులు ఇసంపల్లి వెంకటేశ్వర్లు, బి. అప్పారావు, మోదుగు శ్రీధర్, గోవిందు, విశ్వసేన రవీందర్, రోషి రెడ్డి, మీడియా ఇన్చార్జ్ తిరుపతిరావు, జిల్లానాయకులుసంతోష్ ,మోహన్,జోసఫ్, బోనగిరి యాదగిరి, వెంకట్ ,పెంటి వెంకటేశ్వర్లు, నాయుడు,శేఖర్, రామకృష్ణ, రాము, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లాలో పర్యటించిన మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు









**పలు కుటుంబాలకు మాజీ ఎంపీ నామ పరామర్శ**

**అక్షర విజేత ఖమ్మం:** బీఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు సోమవారం నాడు ఖమ్మం జిల్లాలో పర్యటించారు అందులో భాగంగా ముందుగా ఆయన సత్తుపల్లి నియోజకవర్గంలో ని కల్లూరు మండలం పోచారం గ్రామంలో ఇటీవల మరణించిన మధిర సీపీఎం పార్టీ సీనియర్ నాయకులు, మధిర మున్సిపల్ మాజీ కౌన్సిలర్ కట్టా గాంధీ దశ దినకర్మకు హాజరై ఘన నివాళులర్పించారు. అనంతరం వారి సతీమణి రాణి తో పాటుగా కుమారులు కట్టా పూర్ణ, సుధీర్, చందు లను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అక్కడ నుండి ఖమ్మం కార్పొరేషన్ పదిహేనవ డివిజన్ అల్లీపురం లో ఇటీవల మరణించిన ఏపూరి రాధమ్మ దశదిన కర్మ కార్యక్రమం లో పాల్గొని ఆమె చిత్ర పటానికి పూలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం చింతకాని మండలం బస్వాపురం గ్రామం లో ఇటీవల రోడ్డు ప్రమాదం లో మరణించిన మంచాల వెంకటేశ్వర్లు నివాసానికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలు వేసి నివాళ్లు అర్పించారు అలానే అదే గ్రామం లో శతాయుష్కురాలైన సోమ శేషమ్మ ఇటీవల మరణించగా వారి నివాసానికి వెళ్లి వారి కుమారులు మాజీ సర్పంచ్ సోమ నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లతో మాట్లాడి పరామర్శించారు. ఈ కార్యక్రమాల్లో మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు, కల్లూరు మాజీ జడ్పీటీసీలు లక్కినేని రఘు, కట్టా అజయ్ బాబు, కరివేద వెంకటేశ్వరరావు, కనకమేడల సత్యనారాయణ, తాళ్లూరి జీవన్ కుమార్, రావూరి శ్రీనివాసరావు, బిక్కి కృష్ణప్రసాద్, కిలారి రాంబాబు, ఉదయ్, చిత్తారు నాగేశ్వరరావు, మోరంపూడి ప్రసాద్ రావు, బొడ్డు వెంకట్రామారావు, పల్లపోతుల వెంకటేశ్వరరావు, యన్నంశెట్టి అప్పారావు, గొడ్డేటి మాధవరావు, మరికంటి రేణుబాబు, పొల్నిడి కొండలరావు, వాకదాని కోటేశ్వరరావు, వెంకటేశ్వర్లు, దొడ్డా శోభన్ బాబు, రోశయ్య, ఆవుల కొరివి తో సహా మధిర, కల్లూరు మండలాల పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రిపబ్లిక్ దినోత్సవ వేడుకలలో మేకల మల్లి బాబు యాదవ్

# భారతదేశ ఐక్యతకు, ప్రగతికి మూలం రాజ్యాంగం





**అక్షర విజేత ఖమ్మం:** భారతదేశం ఐక్యత, బడుగు బలహీన వర్గాల సంక్షేమం, దేశ ప్రగతికి పునాది భారత రాజ్యాంగమని, రాజ్యాంగానికి అనుగుణంగా ప్రతి భారతీయ పౌరుడు నడుచుకోవాల్సిన అవసరం ఉందని మాజీ జెడ్పిటిసి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పిలుపునిచ్చారు. కామేపల్లి మండలం కొమ్మి నేపల్లి, పండితాపురం గ్రామంలోని అంబేద్కర్ సెంటర్లో 77 వ రిపబ్లిక్ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ చేసి మరియు గ్రామపంచాయతీ కార్యాలయంలో, పశు వైద్యశాలలో, పిఎసిఎస్ ఆఫీసు వద్ద, రైతు వేదిక, ఉన్నత పాఠశాల లో జరిగిన రిపబ్లిక్ దినోత్సవం వేడుకలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్, పిఎసిఎస్ ధనియాకుల హనుమంతరావు మాట్లాడుతూ దేశంలోనే పౌరులందరికీ, ఆర్థిక అసమానతలు సామాజిక పరిరక్షణ బాధ్యతతో సమాన హక్కులు కల్పించడమే రాజ్యాంగ లక్ష్యం అని, కానీ స్వాతంత్రం వచ్చి దాదాపు 80 సంవత్సరాలు అవుతున్నప్పటికీ, దళితులు బడుగు కులాల పరిస్థితి మెరుగు పడకపోవడం మన దురదృష్టమని, అభివృద్ధి అంటే శాస్త్ర సాంకేతిక రంగాలలో పురోగతి మాత్రమే కాదు రాజ్యాంగ పితామహుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశించినట్లుగా ప్రతి వ్యక్తికి సామాజిక, ప్రాథమిక హక్కుల పరిరక్షణ హక్కు, ఆర్థిక సమానత్వం కల్పించకుండా కొంతమంది రాజ్యాంగాన్ని పెడత్రోవ పట్టిస్తున్నారని, దీనివలన ఆర్థికంగా లేనివాడు, ఇంకా లేనివాడిగా మిగిలిపోతున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ ప్రజలంతా రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సర్పంచ్ ధరావత్ అనురాధ, ఉప సర్పంచ్ మేకల మల్లికార్జునరావు, పంచాయతీ కార్యదర్శి శంకర్, పిఎసిఎస్ కార్యదర్శి ముత్తయ్య, మాజీ ఉపసర్పంచ్ లు కొమ్మినేని శ్రీను, దారావత్ లాలు ధనియాకుల మాధవరావు జక్కంపూడి వెంకటేశ్వర్లు, రాంచంద్రు, మోదుగు రాము బొగ్గారపు వెంకటేశ్వర్లు, షేక్ రబ్బానీ పాషా,శీలం పుల్లయ్య బండి ఉపేందర్, పాటిబండ్ల ప్రసాద్, గుగులోత్ రవి, భూక్య నాగేంద్రబాబు,బాధవత్ నాగరాజు, మద్దినేని రమేష్ బాబు, చల్ల మల్లయ్య, జక్కంపూడి వెంకటేశ్వర్లు,దేరంగుల తిరపయ్య, గుండ్ల ఏసోబు నీరుడు ఏడు కొండలు , రాయల నాగశంకర్ మంద రవి, మోదుగు ఆనందరావు మరియు గ్రామపంచాయతీ వార్డు మెంబర్లు, సిబ్బంది, పశువైద్య సిబ్బంది, అధికారులు అనధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# దెగులవాడిలో ప్రీ ప్రైమరీ స్కూల్ ప్రారంభోత్సవం ఘనంగా



**అక్షర విజేత, కంగ్టి :** దెగులవాడి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రీ ప్రైమరీ స్కూల్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంఈఓ రహీముద్దీన్, కాంప్లెక్స్ హెడ్?మాస్టర్ శైలజ ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. చిన్నారుల మానసిక, శారీరక అభివృద్ధికి ప్రీ ప్రైమరీ విద్య పునాది వంటిదని వారు తెలిపారు. గ్రామ సర్పంచ్ బస్వాపురం పద్మావతి మాట్లాడుతూ గ్రామంలో విద్యా ప్రమాణాలు మెరుగుపడేందుకు పంచాయతీ పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఉప సర్పంచ్ మోహన్, మారియో వార్డు మెంబర్ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి అందరూ కలిసి పని చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, నాయకులు పాల్గొని చిన్నారులకు నాణ్యమైన విద్య అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిదని పేర్కొన్నారు. ఈ ప్రీ ప్రైమరీ స్కూల్ ప్రారంభంతో గ్రామంలోని చిన్నారులకు సమీపంలోనే మెరుగైన విద్యావకాశాలు లభిస్తాయని తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమం ఉత్సాహంగా, విజయవంతంగా ముగిసింది.



# రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో పరకాల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేద్దాం

**కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించడానికి పరకాల పట్టణ ప్రజలు సిద్ధంగా ఉన్నారు**

**పరకాల మున్సిపాలిటీ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, వార్డు ఇన్చార్జిలతో సమావేశాన్ని నిర్వహించిన..ఎమ్మెల్యే**



**అక్షర విజేత: హన్మకొండ/ పరకాల :** సోమవారం పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పరకాల మున్సిపాలిటీ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, వార్డు ఇన్చార్జిలతో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలే రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో అభ్యర్థుల గెలుపునకు కృషి చేస్తాయని అన్నారు.కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించడానికి పరకాల పట్టణ ప్రజలు సిద్ధంగా ఉన్నారని, ప్రజలు మెచ్చే నాయకుల్ని ఎన్నుకుందామని తెలిపారు.పరకాల పట్టణానికి పూర్వవైభవం తీసుకురావడానికి ఒక్కొక్కటిగా పనులు చేసుకుంటూ పోతున్నామన్నారు. పరకాల పట్టణానికి కనీస సౌకర్యాలు పెంపొందించేందుకు కృషి చేస్తానని అన్నారు.విద్యా,వైద్యం కి అధిక ప్రాధాన్యత ఇస్తున్నమని,మోడల్ టౌన్ గా అభివృద్ధి చేస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా ఐక్యమత్యంతో పనిచేసి, పరకాల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని, అలాగే కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత జాతీయ పతకాల పంపిణి భేష్

**ఇబ్రహీంపట్నం సబ్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ**

**ఘనంగా స్ఫూర్తి యూత్ అసోసియేషన్ గణతంత్ర దినోత్సవ వేడుకలు.**



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం : -** సమాజ శ్రేయస్సు కొరకు పూర్తి యూత్ అసోసియేషన్ చేసే కార్యక్రమాలు నిజంగా స్ఫూర్తి దాయకమని ఇబ్రహీంపట్నం అడ్మిన్ సబ్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ అన్నారు. సోమవారం 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని స్ఫూర్తి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జాతీయ పతాకాన్ని ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ అడ్మిన్ సబ్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... దేశ అభివృద్ధి సమగ్రత, రక్షణ యువతపైనే ఆధారపడి ఉందని, యువతను విద్యార్థులను ఉత్తేజపరిచే అనేజ అనేక సామాజిక సేవ కార్యక్రమాలు చేపడుతున్న స్ఫూర్తి యూత్ సేవలు అభినందనీయమని, గత 26 ఏళ్లుగా సేవ కార్యక్రమాలు నిర్వహిస్తూ, గణతంత్ర దినోత్సవం నాడు జెండా ఎగరవేయడమే కాకుండా స్వాతంత్ర సమరయోధుల గురించి, దేశభక్తి గూర్చి ప్రజలకు వివరిస్తూ ప్రతి ఒక్కరూ జాతీయ పతాకాన్ని ధరించాలని ఉచితంగా జాతీయ పతాకాల పంపిణీ చేయడం నిజంగా మంచి కార్యక్రమాన్ని కొనియడారు. ఈ కార్యక్రమంలో స్ఫూర్తి యూత్ ఇన్చార్జ్ సురమోని బాబు, బుద్ది దీపక్, తాళ్ల మణిసాయి గౌడ్, వెంకటేష్, అలంపల్లి సురేష్, హనుమంతు సుదర్శన్, పనుగంటి నరేందర్, మహేష్ చారి, శంకర్ గౌడ్, ముత్యాల మహేందర్, బస్వాపురం అశోక్, గొట్టం మధుకర్, చెనమోని భాస్కర్, శ్రీనివాస్ చారి, యాదగిరి చారి, సోప్పరి లక్ష్మణ్, బస్వాపురం కృష్ణ, చెరుకూరి మల్లేష్, బి.దశరథ, యాదగిరి, పి.బుగ్గరాములు, గోవర్ధన్, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ఖమ్మం "మున్నూరుకాపుట్రస్ట్" భవన్లో

**77 వ.గణతంత్ర దినోత్సవ వేడుకలు.**






**అక్షర విజేత ఖమ్మం:-** ఖమ్మం జిల్లా ఖమ్మం పట్టణ పరిధిలోని మున్నూరు కాపు ట్రస్ట్ భవన్లో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు మున్నూరు కాపు ట్రస్ట్ లో ఘనంగా జరిగినాయి. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు ట్రస్ట్ చైర్మన్ మేకల భిక్షమయ్య, కార్యదర్శి కనిశెట్టి నరసయ్య , రాష్ట్ర మున్నూరు కాపు వర్కింగ్ ప్రెసిడెంట్ శెట్టి రంగారావు, రాష్ట్ర మున్నూరు కాపు ట్రస్టు ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ, ట్రస్ట్ సభ్యులు గట్టు మోహన్ రావు , మూలగండ్ల శ్రీహరి, మున్నూరు కాపు ట్రస్ట్ నాయకులు దేవి శెట్టి వెంకటేశ్వర్లు, ఎర్రబోలు బ్రహ్మం, గొట్టం శ్రీనివాసరావు, గుండపనేని నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

# బీజేవైఎం మహంకాళి జిల్లా ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** బీజేవైఎం మహంకాళి జిల్లా ఖజాంచి అల్లాడి గంగాధర్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పి.వి. సుబాష్, మేకల సారంగపాణి, వెంకటేష్ గౌడ్, ప్రభు గుప్తా, సేథి మహేష్, శారద మల్లేశ్, ర్యాల మహేందర్ యాదవ్, ర్యాల రాజేందర్ యాదవ్, డివిజన్ అధ్యక్షుడు ఆదర్శ్ మరియు పలు పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో నాయకులు యువత పాత్ర, సామాజిక సేవ మరియు పార్టీ బలోపేతంపై మాట్లాడారు. స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, యువత ప్రజా సేవలో ముందుండాలని పిలుపునిచ్చారు.

# జాతీయ పతాకాని ఎగరవేసిన మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** ఇబ్రహీంపట్నం మున్సిపల్ పరిధిలో అంబేద్కర్ చౌరస్తా వద్ద గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని బిఆర్ఎస్ పార్టీ బంటి యూత్ ఫోర్స్ అధ్యక్షులు మడుపు శివ సాయి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జెండా వందనం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ (బంటి) హాజరై ముందుగా డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి జాతీయ జెండాని ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆకుల యాదగిరి, కర్నాటి రమేష్, చిలకల బుగ్గ రాములు, భరత్ కుమార్, బిట్ల వెంకటరెడ్డి, టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# సూరారంలో భారీ తిరంగా ర్యాలీ

**అక్షర విజేత, కుత్బుల్లాపూర్ :-** గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని సూరారం?లో యువత ఘనంగా తిరంగా ర్యాలీ నిర్వహించారు. సూరారంకు చెందిన కోల శ్రీకాంత్ ముదిరాజ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ర్యాలీ దేశభక్తి నినాదాలతో హోరెత్తింది.దాదాపు 2 వేల మంది విద్యార్థులు పాల్గొన్న ఈ ర్యాలీలో 100 మీటర్ల భారీ జాతీయ జెండా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు, యువతతో పాటు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ర్యాలీ సందర్భంగా దేశభక్తి గీతాలు, జైహో భారత్ నినాదాలతో సూరారం పరిసరాలు మార్మోగాయి. గణతంత్ర దినోత్సవ ప్రాధాన్యతను యువతకు తెలియజేసే విధంగా ఈ కార్యక్రమం నిర్వహించామని నిర్వాహకులు తెలిపారు. ఈ తరహా కార్యక్రమాలు యువతలో దేశభక్తిని పెంపొందించడంతో పాటు ఐక్యతను చాటిచెప్పేలా ఉంటాయని స్థానికులు అభిప్రాయపడ్డారు.



# ట్రస్మా' ఖమ్మం డివిజన్ అధ్యక్షుడిగా జాఫర్ మతీన్



**అక్షర విజేత ఖమ్మం:-** స్కూల్ మేనేజ్మెంట్స్ అసోసియే షన్(ట్రస్మా) ఖమ్మం డివిజన్ ఎన్నికలు నగరంలోని గీతాంజలి విద్యానికేతన్ లో ఆదివారం నిర్వహించారు. ఈ ఎన్నికల్లో డివిజన్ అధ్యక్షుడిగా జాఫర్ మతీన్ , కార్యదర్శిగా కె. సూరిబాబు, కోశాధికారిగా బి. మోహన్ రెడ్డి ఎన్నికయ్యారు. రాబోయే రోజుల్లో సభ్యుల సహకారంతో పారదర్శకంగా, న్యాయబద్ధంగా, ఐక్యతతో పనిచేస్తామని వారు చెప్పారు. ఎన్నికల అధికారిగా ఎండీ అజారుద్దీన్ వ్యవహరించారు. జిల్లా అధ్యక్షుడు గుర్రం కాంతారావు, నాయుడు వెంకటే శ్వరరావు, నాసరయ్య పాల్గొన్నారు.

# చేవెళ్లలో జాతీయ జెండాకు అవమానం

**అక్షర విజేత, చేవెళ్ల :** చేవెళ్ల మండలంలోని రేగాడి ఘనపూర్ గ్రామంలో 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా గ్రామ పంచాయతీ ఆవరణలో స్థానిక సర్పంచ్ మాధవి రాంరెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఆవిష్కరించే సమయంలో అజాగ్రత్తగా వల్ల జెండా తలకిందులుగా ఎగిరింది.జెండా తలకిందులుగా ఉండటానికి గమనించి స్థానికులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.జాతీయ జెండా గౌరవానికి భంగం కలిగించే విధంగా సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి నిర్లక్ష్యంగా వ్యవరించారని స్థానికులు మండిపడ్డారు.జెండా ఆవిష్కరణ అనంతరం సర్పంచ్ మాధవి రాం రెడ్డి, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ పై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేసారు



# మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశంలో పాల్గొన్న జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ శెట్కర్ నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నగేష్ కుమార్ శెట్కర్ మాజీ జిల్లా ప్రణాళిక సంఘం సభ్యులు







**అక్షర విజేత :నారాయణఖేడ్** నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని సాయిబాబా ఫంక్షన్ హాల్ నందు ఈరోజు మున్సిపల్ పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశంలో పాల్గొన్న జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ శెట్కర్, నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నగేష్ కుమార్ శెట్కర్ మాజీ జిల్లా ప్రణాళిక సంఘం సభ్యులు.

**అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ**

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాల కాలంలోనే మున్సిపల్ పట్టణంలో అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగింది ప్రతి మున్సిపల్ వార్డులలో నాణ్యమైన మురికి కాలువలు మరియు సిసి రోడ్ల నిర్మాణం చేపట్టడం జరిగిందని ఎమ్మెల్యే అన్నారు. మున్సిపల్ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని దీనికి అనుగుణంగానే అర్బన్ ఫారెస్ట్ మరియు చౌరస్తాల సుందరీ కరణ మరియు ఏ నాయకునికి కానీ ఏ పార్టీకి కానీ రానీ ఆలోచన మా కాంగ్రెస్ పార్టీ మరియు నేను పట్టణంలో ట్రాఫిక్ సమస్యను దృష్టిలో ఉంచుకొని నారాయణకే పట్టణం చుట్టూ లింకు రోడ్డులను కలిపే రింగ్ రోడ్డు ను ఏర్పాటు చేస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు. కావున అందరం కలిసికట్టుగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించి కేర్ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేయాల్సిందిగా కార్యకర్తలకు ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు మున్సిపల్ పట్టణ మాజీ కౌన్సిలర్లు మరియు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.



# అంగరంగ వైభవంగా ప్రాథమికోన్నత పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



**అక్షర విజేత: హన్మకొండ/పులిగిల్ల :** హనుమకొండ జిల్లా నడికూడా మండలం పులిగిల్ల గ్రామంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా సోమవారం రోజు నిర్వహించబడ్డాయి. ఈ వేడుకల్లో జాతీయ నాయకుల వేషధారణతో విద్యార్థుల్లో దేశభక్తి చైతన్యం జాతీయ నాయకుల వేషధారణ కార్యక్రమాన్ని ఘనంగా ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన గ్రామ సర్పంచ్ ఇనుగాల పద్మ మాట్లాడుతూ.. విద్యార్థులు మహాత్మా గాంధీ, డా. బి.ఆర్. అంబేద్కర్, సుభాష్ చంద్రబోస్, భగత్ సింగ్ తదితర జాతీయ నాయకుల వేషధారణలో పాల్గొని అందరినీ ఆకట్టుకున్నారు అని అన్నారు. చిన్న వయస్సులోనే జాతీయ నాయకుల జీవితం, సేవలను తెలుసుకోవడం ద్వారా విద్యార్థుల్లో దేశభక్తి, క్రమశిక్షణ, నాయకత్వ గుణాలు పెంపొందుతాయని వారు తెలిపారు. జాతీయ నాయకుల వేషధారణతో విద్యార్థులు ఆయా నాయకుల జీవితం, దేశానికి చేసిన సేవలను చిన్న ప్రసంగాల ద్వారా వివరించడంతో కార్యక్రమం మరింత అర్థవంతంగా మారింది అని అన్నారు. అనంతరం గ్రామ సర్పంచ్ తోపాటు ఉప సర్పంచ్ సంయుక్తంగా స్పాన్సర్ చేసిన బహుమతులను ఉత్తమ వేషధారణ ప్రదర్శించిన విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పుల్యాల సంపత్ రెడ్డి మాట్లాడుతూ.."జాతీయ నాయకుల వేషధారణ ద్వారా పిల్లల్లో దేశభక్తి, త్యాగ భావం, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయి" అని అన్నారు. సీనియర్ ఉపాధ్యాయులు కటుకోజ్వల సతీష్ మాట్లాడుతూ.. చిన్న వయస్సులోనే జాతీయ నాయకుల గురించి అవగాహన కలగడం ద్వారా మంచి పౌరులుగా ఎదుగుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు సీనియర్ ఉపాధ్యాయులు కటుకోజ్వల సతీష్, ఉపాధ్యాయులు ఉమా కవిత, ప్రదీప్, రాజేష్, రమేష్ నిరోషా విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

## జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కలెక్టర్

**అక్షర విజేత, కరీంనగర్ ప్రతినిధి: :** భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో రిపబ్లిక్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. వివిధ శాఖల ద్వారా జిల్లాలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి గురించి తన ప్రసంగం ద్వారా తెలియజేశారు. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మి కిరణ్, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయి ఆయా శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులు, ప్రముఖులకు కలెక్టర్ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు బహూకరించారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్ ఆకట్టుకున్నాయి.

**ఉత్సాహభరితంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు:**

రిపబ్లిక్ డే వేడుక సందర్భంగా చిన్నారుల సాంస్కృతిక



ప్రదర్శనలు ఆహుతులను అలరింపజేశాయి. బాల బాలికలు అందరూ ఏకరూప దుస్తులు ధరించి తమ అభినయంతో అలరింపజేశారు. జాతీయ సమైక్యతా భావం పెంపొందేలా దేశభక్తి గేయాలు ఆలపిస్తూ నృత్య ప్రదర్శనలతో అందరి దృష్టిని ఆకర్షించారు. ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు కలెక్టర్ ప్రశంసా పత్రాలు అందజేశారు. దివ్యాంగులకు సహాయ ఉపకారణాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ వేడుకల్లో అధికారులు, స్వాతంత్ర్య సమరయోధులు, ప్రజలు,



విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. అంతకుముందు క్యాంపు ఆఫీసులో, కరీంనగర్ క్లబ్లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మువ్వన్నెల జెండా ఆవిష్కరించారు.

**కలెక్టరేట్లో:**

కలెక్టర్ కార్యాలయంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఆర్డీవో మహేశ్వర్, ఏవో సుధాకర్, గెజిటెడ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కాళీ చరణ్, నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి, ఉద్యోగ సంఘాల నాయకులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

# టిడిపి కార్యాలయంలో ఘనంగా భారత 77 వ గణతంత్ర వేడుకలు





**అక్షర విజేత ఖమ్మం :** తెలుగుదేశంపార్టీ జిల్లా కార్యాలయంలో ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించి, భారత 77 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు, అనంతరం వారి చేతుల మీదుగా జాతీయ జెండా ఆవిష్కరించి మాట్లాడుతూ. భారతదేశంలో గణతంత్ర దినోత్సవాన్ని భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజుగా జరుపుకుంటారని. ప్రతి సంవత్సరం జనవరి 26ను భారత గణతంత్ర దినోత్సవంగా జరుపుతారనీ. రాజ్యాంగంన్నీ దేశ పరిపాలనకు మార్చుడాన్ని భారత గణతంత్ర దినోత్సవం అంటారని అన్నారు, భారత రాజ్యాంగ నిర్మాణంలో భాగస్వాములైన మహానుభావులకు కృతజ్ఞతలు తెలిపారు, ప్రభుత్వాలు ప్రజలు ప్రతి ఒక్కరూ భారత రాజ్యాంగాన్ని అనుసరించి దేశ భక్తి తో మెలగాలని అన్నారు, ఈ కార్యక్రమంలో కొండ బాల కర్ణాకర్, కేతినేని హరీష్, వద్దేం విజయ్, గుత్తా సీతయ్య, వనమా వాసు, వాసిరెడ్డి భాస్కరరావు, మంద వెంకట నారాయణ, మీగడ రామారావు, రాజేశ్వరి, మేకల సత్యవతి, పసలం వెంకటేశ్వర్లు, చంద్ర రవి, పెనుగొండ ఉపేందర్, గడిపుడి వెంకటేశ్వర్లు, ప్యారిస్ వెంకన్న, మందపల్లి కోటేశ్వరరావు, గుడెపిన్ని నాగేశ్వరరావు, కందిబండ నరసింహారావు, నల్లమల రంజిత్, కాసాని బ్రహ్మం, మహిళా నాయకురాళ్లు తాడిశెట్టి స్వాతి, మందపల్లి రజిని, కామ అనిత, లావణ్య, పావని, ఘర్ రవీందర్, డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



# టీజీవో భవనంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు





**అక్షర విజేత ఖమ్మం:** 77వ రిపబ్లిక్ డే సందర్భంగా తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో టీజీవో భవన్ నందు అధ్యక్ష కార్యదర్శులు కొంగర వెంకటేశ్వరరావు మోదుగు వేలాద్రి అధ్యక్షతన జండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ ఎందరో స్వతంత్ర సమరయోధుల త్యాగ ఫలితంగా భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిందని తరువాత భారతదేశానికి ఒక రాజ్యాంగాన్ని రచించి దానిని అమలులోకి తీసుకువచ్చి నేడు సర్వసత్వక గణతంత్ర రాజ్యాంగ ప్రపంచ దేశాలలో అతిపెద్ద ప్రజాస్వామ్యంగా భారతదేశ అవతరించిందని కొని ఆడారు. స్వాతంత్ర్య సమరయోధులను భారత రాజ్యాంగ నిర్మాణ కర్తలకు అభినందనలు తెలియజేశారు. వందేమాతరం నినాదం స్వతంత్ర ఉద్యమానికి పునాది అని వందేమాతర గేయం రచించి నేటికీ 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా వందేమాతర గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో మహిళ కార్యదర్శి పి సుధారాణి, టీజీవో హౌస్ బిల్డింగ్ సొసైటీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ పి విజయ్ కుమార్ తెలంగాణ అగ్రి డాక్టర్స్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు బాలాజీ టీజీవో రాష్ట్ర మహిళా విభాగ కార్యదర్శి ప్రిన్సిపల్ విజయ కుమారి, అరుణ జ్యోతి, శాంతి కుమారి, బి.కృష్ణార్జునరావు, జల్లి పుష్ప రాజు, మోదుగు వెంకటేశ్వర్లు, బి మోహన్, తిరుపతిరావు, సతీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఖమ్మం పోలీస్ పరేడ్ గ్రౌండ్లో 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు







**జిల్లా సమగ్రాభివృద్ధికి ప్రణాళికాబద్ధ చర్యలు.... జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**సన్న వడ్లు పండించిన 39,475**

**రైతుల ఖాతాలో 113 కోట్ల 57 లక్షలు జమ**

**26 కోట్ల 31 లక్షల సబ్సిడితో 9**

**లక్షల 30 వేల గ్యాస్ సిలిండర్ లు సరఫరా**

**200 కోట్ల 53 లక్షల తో 2,46,855**

**గృహాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా**

**162 కోట్ల 54 లక్షలతో మున్నేరు**

**పాలేరు లింక్ కేనాల్ పనులు**

**విద్యా, వైద్య శాఖల పని తీరు**

**మెరుగయ్యేలా ప్రత్యేక కార్యాచరణ**

**గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకావిష్కరించి తన సందేశాన్నిచ్చిన జిల్లా కలెక్టర్.**

**అక్షర విజేత ఖమ్మం:** జిల్లా సమగ్రాభివృద్ధికి ప్రణాళికాబద్ధ చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఖమ్మం పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో నిర్వహించిన వేడుకలలో జిల్లా కలెక్టర్ పాల్గొని, పోలీసు గౌరవం వందనం స్వీకరించి, జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జిల్లా ప్రజలను ఉద్దేశించి జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ తన సందేశం ఇచ్చారు.

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ**

సన్న వడ్లు పండించిన 39 వేల 475 మంది రైతుల ఖాతాలలో 113 కోట్ల 57 లక్షల బోనస్ జమ చేశామని, 19 కోట్ల రూపాయల సబ్సిడీ మంజూరు చేసి ప్రస్తుత సంవత్సరం నూతనంగా మరో 8 వేల 636 ఎకరాలలో ఆయిల్ పామ్ పంట విస్తరించినట్లు కలెక్టర్ తెలిపారు. అర్హులైన నిరుపేద కుటుంబాలకు రేషన్ క్రింద సన్న బియ్యం అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం నూతనంగా 55 వేల 494 రేషన్ కార్డులు జారీ చేయడం ద్వారా అదనంగా 2,16,543 మంది పేదలు రేషన్ ద్వారా సన్న బియ్యం పొందుతున్నారని, మహాలక్ష్మీ పథకం క్రింద జిల్లాలోని 2 లక్షల 43 వేల మంది లబ్ధిదారులకు 9 లక్షల 30 వేల గ్యాస్ సిలిండర్లను 26 కోట్ల 31 లక్షల సబ్సీడితో 500 రూపాయలకే అందజేశామని, ఆర్టిసి బస్సులలో మహిళలు ఉచితంగా ప్రయాణం చేయడం ద్వారా 255 కోట్ల 97 లక్షల రూపాయలను ఆదా చేసినట్లు తెలిపారు. జిల్లాలో నిరుపేదలకు 16 వేల 523 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి, ఇప్పటి వరకు లబ్ధిదారుల ఖాతాలలో 400 కోట్ల 72 లక్షల నిధులు జమ చేశాం. గృహజ్యోతి పథకం క్రింద జిల్లాలో 200 యూనిట్లకు లోబడి విద్యుత్తును వినియోగిస్తున్న 2,46,855 మంది కుటుంబాలకు 200 కోట్ల 53 లక్షల సబ్సిడీ భరించి జీరో బిల్ జారీ చేశామని అన్నారు. సీతారామ ఎత్తిపోతల పథకంలో భాగంగా పాలేరు లింక్ కాలువ ద్వారా పాలేరు రిజర్వాయర్ దిగువన ఉన్న ఎన్.ఎస్.పి. ఎడమ కాలువ, వైరా, లంకాసాగర్ ప్రాజెక్ట్, చిన్న నీటి వనరులలో సాగునీరు అందించే ప్యాకేజీ 15 పనులు పూర్తి కాగా ప్యాకేజీ 14, 16 పనులు పురోగతిలో ఉన్నాయని, సత్తుపల్లికి సాగునీరు అందించే సత్తుపల్లి ట్రంక్ పనులు (ప్యాకేజీ 9 డ 10), కాలువ పనులు వేగంగా జరుగుతున్నాయని అన్నారు. రఘునాథపాలెం మండలంలో 66 కోట్ల 33 లక్షలతో నిర్మించిన మంచుకొండ ఎత్తిపోతల పథకం ప్రారంభించామని, చింతకాని మండలంలో 2500 ఎకరాల ఆయకట్టు సాగునీరు అందించేందుకు కొదుమూరు వందనం సెకండ్ ఫేజ్ లిఫ్ట్ పనులు 35 కోట్ల 75 లక్షలతో చేపట్టినట్లు తెలిపారు. వృథాగా పోతున్న 50 నుంచి 60 టీఎంసీల మున్నేరు జలాలను వినియోగించుకుంటూ లక్షా 38 వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ, ప్రతి సంవత్సరం 120 కోట్ల విద్యుత్ భారం తగ్గించుకునేందుకు 4500 క్యూసెక్కుల సామర్థ్యంతో కూడిన మున్నేరు పాలేరు లింక్ కేనాల్ ను 162 కోట్ల 54 లక్షలతో చేపట్టామని అన్నారు. నిరుపేదలకు ఆరోగ్య భద్రత కల్పించే రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం క్రింద జిల్లాలో 29 వేల 578 మంది రోగులు 85 కోట్ల 52 లక్షల లబ్ది పొందారని అన్నారు. జిల్లాలో 38 ఆరోగ్య ఉప కేంద్రాలు, సత్తుపల్లి లోని 100 పడకల ఆసుపత్రి, కల్లూరు లోని 50 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులు పూర్తయ్యాయని, త్వరలో ఆ భవనాలను ప్రారంభించనున్నట్లు కలెక్టర్ అన్నారు. మధిరలో నిర్మించిన 100 పడకల ఆసుపత్రిని ఇటీవలే డిప్యూటి సీఎం చేతుల మీదుగా ప్రారంభించుకున్నామని, వైరా, కూసుమంచి లలో 100 పడకల ఆసుపత్రులను నూతనంగా నిర్మిస్తున్నట్లు తెలిపారు. ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థుల పఠన సామర్థ్యాలను పెంచేందుకు జిల్లాలో ప్రత్యేకంగా ఎవ్రీ చైల్డ్ రీడ్స్ అనే కార్యక్రమాన్ని ప్రవేశపెట్టామని, ఫోనెటిక్స్ ద్వారా పదాలను గుర్తించడం, వ్యాక్యాలను సొంతంగా చదవడం లక్ష్యంగా ఉపాధ్యాయులు కృషి కొనసాగుతోందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఎఫ్.ఆర్.ఎస్. విధానం ద్వారా విద్యార్థుల సరాసరి హాజరు 85 శాతం, ఉపాధ్యాయుల హాజరు 87 శాతంతో ఖమ్మం జిల్లా రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిచిందని అన్నారు. ప్రభుత్వం నూతన భవన నిర్మాణం కోసం కూసుమంచి జూనియర్ కళాశాలకు 5 కోట్ల 50 లక్షలు, సిరిపురం జూనియర్ కళాశాలకు 5 కోట్లు, అదనపు తరగతి గదుల నిర్మాణానికి మధిర జూనియర్ కళాశాలకు 4 కోట్లు, ముదిగొండ జూనియర్ కళాశాలకు కోటి 76 లక్షలు మంజూరు చేయడం జరిగిందని అన్నారు ఇందిరా మహిళా శక్తి పథకం క్రింద ఎర్రుపాలెం మండలం రాజులపాలెం గ్రామం, కల్లూరు మండలంలోని చిన్న కోరుకోండి గ్రామంలో మహిళా సంఘాల ద్వారా 2 మెగా వాట్ల సోలార్ విద్యుత్ ప్లాంట్ ఉత్పత్తి ప్రణాళికలు చేపట్టామని, జిల్లాలోని బోనకల్ మండలంలోని 22 గ్రామాలలో పూర్తి స్థాయిలో సోలార్ ద్వారా విద్యుత్ సరఫరా చర్యలు చేపట్టామన్నారు. జిల్లాలోని ములుగుమాడు గ్రామం రీ సర్వే జరిపి 848 మంది రైతులకు వ్యక్తిగతంగా భూమి రేఖాంశాలు, అక్షాంశాలతో మ్యాప్స్ తయారుచేసామని, జిల్లా వ్యాప్తంగా 306 మంది లైసెన్స్ సర్వేయర్ లుగా నియమితులయ్యారని తెలిపారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద జిల్లాలో ప్రస్తుత సంవత్సరం లక్షా 18 వేల కుటుంబాలకు 79 కోట్ల 19 లక్షలు ఖర్చు చేసి ఉపాధి చేకూర్చడం ద్వారా సాంప్రదాయ నీటి వనరుల పునరుద్దరణ, సిసి రోడ్ల నిర్మాణం, పిల్ల కాలువలు, ఇతర కాలువల పూడిక తీత పనులు పూర్తి చేసామన్నారు. 10 వేల 714 సంఘాలకు 1 వేయి 158 కోట్ల 74 లక్షలు బ్యాంకు లింకేజ్ రుణాలను పంపిణీ చేసామని అన్నారు ? ఇందిరా మహిళా డెయిరీ పైలెట్ ప్రాజెక్టు క్రింద స్వయం సహాయక సంఘ సభ్యులకు 80 శాతం సబ్సిడీతో ఒక్కొక్కరికి 2 పాడి గేదేల చొప్పున పంపిణీ చేయుటకు ప్రభుత్వం ప్రణాళికలు తయారు చేయడం జరిగిందని అన్నారు. వడ్డీ లేని రుణాల పథకం క్రింద పట్టణ ప్రాంతంలోని 936 మహిళా సంఘాల సభ్యులకు 3 కోట్ల 96 లక్షల వడ్డి లేని రుణాలు అందించామని అన్నారు. ఎస్సీ స్టడీ సర్కిల్ ద్వారా అందించిన శిక్షణ కారణంగా జిల్లాలో ఉన్న 173 మంది నిరుద్యోగ యువతీ, యువకులు ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపికయ్యారని అన్నారు. జిల్లాలో పోడు పట్టాలు పొందిన గిరిజన 11 వేల 786 మంది రైతులకు గల 27 వేల 447 ఎకరాలలో ఇందిర సౌర గిరి జల వికాసం పథకం క్రింద రాబోయే 5 సంవత్సరాల పరిధిలో సౌర పంపు సెట్, డ్రిప్ ఇరిగేషన్ వ్యవస్థ ఏర్పాటు చేయుటకు కార్యాచరణ సిద్దం చేశామని తెలిపారు. కళ్యాణలక్ష్మి/షాదీముబారక్ పథకాల క్రింద ఆడపిల్లల వివాహాల నిమిత్తం ప్రభుత్వం 2025-26 సంవత్సరంలో ఇప్పటి వరకు 3 వేల 752 మంది లబ్దిదారులకు 37 కోట్ల 59 లక్షల 36 వేల రూపాయలను, జిల్లాలోని 4 వేల 893 కార్మికులకు వివిధ పథకాల క్రింద 22 కోట్ల 26 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించామని అన్నారు. 155 కోట్లతో ఖమ్మం మిర్చి మార్కెట్ యార్డును మోడల్ గా తీర్చిదిద్దేందుకు కార్యాచరణ చేపట్టామని, మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డులను ప్రభుత్వం 19 కోట్ల 90 లక్షలతో నిర్మించినట్లు తెలిపారు. నూతనంగా మత్కెపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటిని ఏర్పాటు చేశామని, నాబార్డ్ సహకారంతో 60 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో 15 కొత్త గోదాములను నిర్మిస్తున్నామని అన్నారు. జిల్లాలోని 2003 మంది మల్టిపర్పస్ వర్కర్లకు ప్రభుత్వంచే ప్రమాద భీమా కల్పించామని అన్నారు. గ్రామ పంచాయతీలకు ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించి, నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లకు పంచాయతీల పరిపాలనపై ప్రత్యేక శిక్షణ అందించామని అన్నారు. ఆర్ అండ్ బీ శాఖ ద్వారా 180 కోట్లతో మున్నేరు నదిపై తీగల వంతెన నిర్మాణ పనులు, 130 కోట్లతో వైద్య కళాశాల నిర్మాణ పనులు పురోగతిలో ఉన్నాయని తెలిపారు. 140 కోట్లతో 10 రెండు వరుసల రహదారులను, నాలుగు వరుసల రహదారులుగా విస్తరించామని అన్నారు. ప్రభుత్వ ఐటిఐ ఖమ్మంలో 31 కోట్లతో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ (ఏటిసి) నిర్మించామని జిల్లాకు మరొక నాలుగు ఏటీసీ సెంటర్లు మధిర, తిరుమలాయపాలెం, ఏన్కూర్, సత్తుపల్లిలలో ప్రభుత్వం మంజూరు చేసిందని అన్నారు. ఖమ్మం వెలుగుమట్ల అర్బన్ పార్క్ లో 4 కోట్ల అంచనా వ్యయంతో కొత్త సైక్లింగ్ ట్రాక్ లు, బ్యాటరీ వాహనాలు, పార్క్ సదుపాయాలు, ఓపెన్ జిమ్ విస్తరణ, సోలార్ పార్కింగ్ పనులు చేపట్టామని అన్నారు. అమృత్ పథకం క్రింద 229 కోట్లతో ఖమ్మం నగరంలో చేపట్టిన మంచి నీటి సరఫరా పనులు తది దశలో ఉన్నాయని తెలిపారు. టి.యూ.ఎఫ్.ఐ.డి.సి. క్రింద మధిర మున్సిపాల్టీలో 128 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజి నిర్మాణ పనులు, ఎస్.డి.ఎఫ్. క్రింద 140 కోట్లతో మధిరలో వరద ముంపునకు శాశ్వత పరిష్కారం కోసం రిటైనింగ్ వాల్, అమృత్ పథకం క్రింద 17 కోట్ల 9 లక్షలతో మధిర పట్టణంలో నూతన వాటర్ ట్యాంకర్ల పనులు చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో నేలకొండపల్లి బౌద్ధ స్థూపం, పాలేరు లేక్, ఖమ్మం ఖిల్లా, వెలుగు మట్ల అర్బన్ పార్క్ వంటి పలు పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి చర్యలు చేపట్టామని, జమలాపురం వెంకటేశ్వర స్వామి దేవాలయం వద్ద అటవీ పార్క్, కాటేజీ అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నా యని, 29 కోట్లతో ఖమ్మం ఖిలా రోప్ వే, పాలేరు లేక్ పార్క్, నేలకొండపల్లి బౌద్ధ స్తూపాల అభివృద్ధి, మధిర పెద్ద చెరువు, మామునూరు పేట చెరువు వద్ద పర్యాటక వసతుల కల్పనకు పనులు పురోగతిలో ఉన్నాయని తెలిపారు. అనంతరం గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా పోలీసు పరేడ్ గ్రౌండ్ కు విచ్చేసిన స్వాతంత్ర్య సమరయోధులను జిల్లా కలెక్టర్ కలిసి ఘనంగా సన్మానించారు.

**అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు:**

గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా పరేడ్ గ్రౌండ్ లో పందిళ్లపల్లి పిఎంశ్రీ జెడ్పీహెచ్ఎస్., హార్వెస్ట్ పబ్లిక్ స్కూల్, నయాబజార్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కృష్ణప్రసాద్ మెమోరియల్ స్కూల్ విద్యార్థిని, విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను ఆకట్టుకొనగా, సంభాని నగర్ జిపిఎస్., కొత్తగూడెంకు చెందిన ఎంపీపిఎస్ విద్యార్థినీ, విద్యార్థులు సంయుక్తంగా జిల్లా కలెక్టర్ మార్గదర్శకత్వంలో జిల్లాలోనీ ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తున్న ఎవ్రీ చైల్డ్ రీడ్ ఇంగ్లీష్ వన్ హవర్ ఎవ్రీ డే అంటూ ప్రదర్శించిన కళాప్రదర్శన ప్రత్యేకంగా ఆకట్టుకొని ప్రభుత్వ పాఠశాలలో అమలు చేస్తున్న ఈసిఆర్ కార్యక్రమం విశిష్టతను తెలియజేసింది. డిఆర్డిఏ, అటవీ శాఖ, ఎన్పిడిసిఎల్ ద్వార చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు వివరిస్తూ రూపొందించిన శకటాలను ప్రదర్శించారు. సాంస్కృతిక కార్యక్రమాల అనంతరం జిల్లా కలెక్టర్ ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేసి ప్రభుత్వ శాఖలు తెలంగాణ పునరుద్ధనీయ ఇంధన వనరుల అభివృద్ధి సంస్థ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, మునిసిపల్ కార్పొరేషన్ ఇందిరా మహిళా శక్తి ఉత్పత్తులు, జిల్లా విద్యా శాఖ, గిరిజన సంక్షేమం, ఎస్సి, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ శాఖలు, గురుకులాలు, మహిళా శిశు సంక్షేమ శాఖ, ఎన్పిడిసిఎల్, డిఆర్డిఏ., వ్యవసాయ, ఉద్యాన వన శాఖలచే ఏర్పాటు చేసిన స్టాల్స్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కమీషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి, మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, డిఎఫ్ఓ సిద్దార్థ విక్రమ్ సింగ్, డిఆర్ఓ పద్మశ్రీ, లా అండ్ ఆర్డర్ అడిషనల్ డిసిపి ప్రసాద్ రావు, జెడ్పీ సి ఈ ఓ దీక్షా రైనా, ఫ్రీడం ఫైటర్స్, వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థినీ, విద్యార్థులు, అధికారులు, వివిధ శాఖల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవలు



**అక్షర విజేత నారాయణపేట జిల్లా / ఊట్కూర్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఇట్టి కార్యక్రమంలో కొక్కు శంకర్ పతాకవిష్కరణ చేసి అనంతరం భారత దేశం గణతంత్ర రాజ్యంగా 1950వ సంవత్సరంలో జనవరి 26న గణతంత్ర రాజ్యంగా అమలులోకి వచ్చిందని అందుకు చిహ్నంగా ఈ వేడుకలు జరుపుకుంటారని, ఇట్టి రాజ్యాంగ నిర్మాణంలో డాక్టర్.బి ర్ అంబేద్కర్ ముఖ్య పాత్రను తెలియజేశారు కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం ప్రధాన కార్యదర్శి కొండన్ భరత్ మాజీ సర్పంచ్ సూర్య ప్రకాష్ రెడ్డి,హాజమ్మ, నారాయణ, హనుమంతు, కొక్కు నర్సింలు భక్కి తిమ్మప్ప బిఎస్పి మండల ఇన్చార్జి కుక్క గౌతమ్ వార్డ్ మెంబర్ నరేష్,మల్లేష్,రూప కొక్కు లింగం అశోక్ తదిత యువకులు పాల్గొనడం జరిగింది..

## రాజ్యాంగ పరిరక్షణకై ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చాపల శ్రీనివాస్ ముదిరాజ్**




**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం ఆవరణలో 77 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను వికారాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ ముదిరాజ్ ఎగురవేశారు. ఈ సందర్భంగా చైర్మన్ శ్రీనివాస్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చూపించిన బాటలో రాజ్యాంగ విలువలను ప్రతి ఒక్క వ్యక్తి కాపాడాలని రాజ్యాంగ పరిరక్షణకై భారతీయులందరూ కృషి చేయాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మల్లేశం, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కార్యాలయ సిబ్బంది కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## పోతుగల్లు గ్రామ పంచాయితీ ఆవరణలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు..

**జెండా ఎగురవేసిన గ్రామ సర్పంచ్ ఏలేటి తిరుపతి..**



**అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి,( జన వరి, 26) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలం పోతుగల్లు గ్రామంలో గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ ఏలేటి తిరుపతి, గ్రామపంచాయతీ ఆవరణలో జెండా ఎగరవేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎందరో మహానుభావులు ప్రాణత్యాగం వల్ల మన దేశానికి స్వతంత్రం వచ్చిందని ప్రజలకు స్వేచ్ఛగా బ్రతకడానికి రాజ్యాంగం ఒక వరం లాంటిదని సర్వసత్వక సామ్యవాద లౌకిక గణతంత్ర రాజ్యాంగ అవధూరిపించిందని నేటికి సరిగ్గా 76ఏండ్లు పూర్తి చేసుకుని 77వ వసంతం లోకి అడుగు పెడుతున్నామని అన్నారు. గ్రామ ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి, కారోబార్, వార్డు సభ్యులు, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకలో పాల్గొన్న విట్టల్ నాయక్




**అక్షర విజేత,మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి :** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాప్రా మండలం పరిధిలోని సాయిబాబా నగర్ లో సీనియర్ కాంగ్రెస్ నాయకులు-మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విఠల్ సాయిబాబా నగర్ లో జాతీయ పతాకం ఆవిష్కరించడం జరిగింది.సాయిబాబా నగర్ లో ఏర్పాటుచేసిన గణతంత్ర దినోత్సవ వేడుకకు సీనియర్ కాంగ్రెస్ నాయకులు-మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విఠల్ ముఖ్య అతిథిగా హాజరైగణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకావిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా విఠల్ నాయక్ ప్రసంగిస్తూ- మహనీయుల పోరాటాలా ఫలం స్వతంత్ర భారతదేశం అని, పరాయిపాలన నుండి విముక్తి పొందిన స్వతంత్ర భారతావనికి బాబాసాహెబ్ డా బి ఆర్ అంబేద్కర్ నిర్మించిన భారత రాజ్యాంగం 1950 జనవరి 26 నుండి అమలులోకి వొచ్చిన రోజుని గణతంత్ర దినోత్సవం గా జరుపుకుంటామని తెలిపారు. రాష్ట్ర ప్రజలకు గణతంత్ర దినోత్సవ శు భాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సాయిబాబా నగర్ యూత్ సభ్యులు కాంగ్రెస్ నాయకులు సయ్యద్ మూర్తుజా, చోటు, ప్రదీప్, రియా,ఎం.డి., లుక్మాన్, సమ్మాద్, రెహమాన్, హాషీమ్, అజర్, గీశాంత్, ఫరాహాన్, సీక్రెండర్, తదితరులు పాల్గొన్నారు.

## మోదీ ఆశయాలను మరింత పటిష్టం చేసేందుకు కార్యకర్తలు కృషి చేయాలి

**ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు**




**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలోని ఓం చౌరస్తా వద్ద బిజెపి పార్టీ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం ఉదయం జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకులు ముత్యాల భాస్కర్ మాట్లాడుతూ... ప్రధాని మోదీ ఆశయాలను ముందుకు తీసుకెళ్తూ, పార్టీని మరింత పటిష్టం చేసేందుకు కార్యకర్తలు శక్తివంచన లేకుండా కృషి చేయాలని పిలుపునిచ్చారు. రానున్న రోజుల్లో కార్యకర్తలందరూ ఐకమత్యంతో పనిచేయాలని కోరారు. ప్రధాని మోదీ కలలను సాకారం చేసే దిశగా బీజేపీ అడుగులు వేస్తోందని, తెలంగాణలోనూ పార్టీ అధికారంలోకి రావడం తథ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రజలకు, నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం హోం దిమ్మ కాషాయపు జెండా ఎగరవేసి స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు నాయిని సత్యనారాయణ, దండే శ్రీశైలం యాదవ్, ముత్యాల మహేందర్, భోగవరపు రమేష్, బూడిద నర్సింహారెడ్డి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహనీయుల అడుగుజాడల్లో నడవాలి

**సీనియర్ నాయకులు సోలిపురం భల్వంత్ రెడ్డి**



**అక్షర విజేత,చేవెళ్ల :** చేవెళ్ల మున్సిపాలిటీ కందవాడ 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. దేశం కోసం సేవలందించిన స్వాతంత్ర్యోద్యమ నాయకుల అడుగు జాడల్లో నడవాలని మహనీయుల త్యాగాలు మరవకుండా వారి స్ఫూర్తిని కొనసాగిద్దామని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సోలిపురం భల్వంత్ రెడ్డి అన్నారు ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ముందుగా మహాత్మగాంధీ,డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్,చిత్ర పటాలకు పూలమాల వేసి నివాళు లర్పించారు.అనంతరం జాతీయ జెండాకు వందనం చేశారు. ఎంతోమంది అమరుల త్యాగఫలమే ఈరోజు మనము అనుభవిస్తున్న స్వేచ్ఛ అని కొనియాడారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రవీందర్ యాదవ్, కుర్వ మల్లేష్, గుర్రాల రాఘవరెడ్డి, గౌండ్ల కృష్ణ, ఆవుసుల సునీల్,గిరిగళ్ల చిన్న మాణిక్యం,గిరిగళ్ల అరుణ్ కుమార్ శ్రీపాల్ రెడ్డి గ్రామస్తులు యువకులు పాల్గొన్నారు

## ఖమ్మం నందలి న్యూ ఇరా పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు




**అక్షర విజేత ఖమ్మం:** ఖమ్మం పట్టణంలోని శ్రీనివాస్ నగర్ ప్రాంతం నందు గల న్యూఇరా వివాన్ స్కూల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఎంతో ఉత్సాహంగా మరియు దేశభక్తి భావంతో నిర్వహించబడ్డాయి కార్యక్రమం ఉదయం 8:30 నిమిషాలకు ప్రధానోపాధ్యాయులు కే మురళీకృష్ణ గారిచే జాతీయ పతాకాన్ని ఆవిష్కరించడం ద్వారా ప్రారంభమైంది అనంతరం విద్యార్థులు ఉపాధ్యాయులు జాతీయ గీతాన్ని ఆలపించి దేశ నాయకులకు నివాళులర్పించారు విద్యార్థుల దేశభక్తి గీతాలు నృత్యాలు ప్రసంగాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి భారత రాజ్యాంగ ప్రాముఖ్యతను మరియు స్వతంత్ర సమరయోధుల త్యాగాలను వివరించారు ప్రధానోపాధ్యాయులు కొండపల్లి మురళీకృష్ణ గారు అకాడమిక్ కోఆర్డినేటర్ శ్రీమతి సింధు గారు గణతంత్ర దినోత్సవం యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ విద్యార్థులకు బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలని సూచించారు చివరగా స్వీట్లు పంపిణీ చేసి కృతజ్ఞతలతో కార్యక్రమం ముగిసింది.

అక్షర విజేత



## పదవతరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ల పంపిణీ మణికంఠ ఫౌండేషన్



**అక్షర విజేత ,గణపురం:** గణపురం మండలంలోని చెల్పూర్ గ్రామంలో మణికంఠ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పదవతరగతి విద్యార్థులకు 50కు పైగా పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేశారు. విద్యార్థిని ,విద్యార్థులు చదువులో ప్రోత్సహించి ఉత్తమ భవిష్యత్తు దిశగా నడిపించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం చేపట్టినట్లు ఫౌండేషన్ వ్యవస్థాపకుడు అరెల్లి మణికంఠ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.అశోక్,వి.జ్యోతి ఎస్.ఏ గణితం ,వి.సత్యనారాయణ ఎస్.ఏ భౌతిక శాస్త్రం పాల్గొని విద్యార్థులకు తమ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా అరెల్లి మణికంఠ గౌడ్ విద్యార్థులను ఉద్దేశించిమాట్లాడుతూ,పరీక్షలను భయంతో కాకుండా ధైర్యంతో ఎదుర్కోవాలి ఎప్పుడూ పాజిటివ్?గా ఆలోచించాలి. క్రమశిక్షణతో కష్టపడి చదివితే తప్పకుండా మంచి ఫలితాలు సాధిస్తారని. మీ విజయం, మీ తల్లిదండ్రులకు, పాఠశాలకు, గ్రామానికి గర్వకారణంగా నిలుస్తుంది అని తెలిపారు. ఉపాధ్యాయులుమాట్లాడుతూ,మణికంఠ ఫౌండేషన్చేపడుతున్న విద్యా ప్రోత్సాహక కార్యక్రమాలు గ్రామీణ ప్రాంతాల్లో చదువుకు ఎంతో దోహదపడుతున్నాయని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగించాలని ఆకాంక్షించారు.



## అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు..





**అక్షర విజేత మాసాయిపేట :** మెదక్ జిల్లా మాసాయి పేట మండలం చెట్ల తిమ్మాయిపల్లి గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద మాలోత్ ఆశీషి మనోహర్ ఆధ్వర్యంలో జాతీయ పథకం ఎగరవేయడం జరిగింది, అదేవిధంగా కుల సంఘాల వద్ద వారి వారి అధ్యక్షులు ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరించడం జరిగింది. గ్రామంలోని పాఠశాలలో ఘనతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. విద్యార్థుల వేశాధారణ, నృత్యాలు, స్పీచులు, అందరిని ఆకట్టుకున్నాయి. గైడ్ టీచర్ గా డాక్టర్ స్వప్నశ్రీ వ్యవహరించారు. సౌత్ ఇండియా బెస్ట్ టీచర్ గా అన్నికైనందుకు గ్రామస్థులు సన్మానించారు. గ్రామ సర్పంచ్ హంసి మనోహర్ మాట్లాడుతూ విద్యార్థుల నృత్యాలు, అభినయనాలను, ప్రశంశించారు. స్వప్నశ్రీ మేడం మా ఉరి లో భోధిస్తునందుకు గర్వ కారణం అన్నారు. గ్రామస్థులు విద్యార్థులను ప్రశంశించారు స్వప్నశ్రీ మేడం పాఠశాల అభివృద్ది కొరకు చేస్తున్న కృషని అభినందించారు. కార్యక్రమంలో గ్రామస్తుల స్పీచ్లు, పాటలు అలరించాయి. కార్యక్రమంలో సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డుమెంబర్లు, గ్రామస్థులు, ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

## రాజ్యాంగ పరిరక్షణ భారతీయులందరం కృషి చేద్దాం



**అక్షర విజేత రాయికల్:** రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలోని గ్రామమహిళ సమైఖ్యా సంఘ సభ్యులు మహిళా సంఘ భవనంలో భారత' 77'వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో మహిళ నాయకురాళ్లు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చూపించిన బాటలో భారత రాజ్యాంగ విలువలను ప్రతి ఒక్కరూ కాపాడాలని రాజ్యాంగ పరిరక్షణకై భారతీయులందరం కృషి చేద్దామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ నీరటిశ్రీనివాస్, వార్డు సభ్యులు మరియు మహిళా సమైక్య సంఘ సభ్యులు ఉట్నూరి రజిత, తాలూకా లావణ్య,రైసా,భోగ లావణ్య,ఎదురుగట్ల రాధ, తాలూకా లావణ్య,హిమవతి, గట్ల ఉషా, ఎస్ హెచ్ జి మహిళా సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రెస్ జేపీసీ లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**అక్షరవిజేత,రాయికల్ :** రాయికల్ పట్టణంలోని ప్రెస్ క్లబ్ జె ఎ సి ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని అధ్యక్షులు చింతకుంట సాయికుమార్ ప్రధాన కార్యదర్శి సింగిడి శంకరయ్య లు సంయుక్తంగా జెండా ఆవిష్కరణ చేశారు అనంతరం స్వీట్ లు పంపిణి చేశారు ఈ కార్యక్రమంలో కోశాధికారి కడకుంట్ల జగదీశ్వర్ ఉపాధ్యక్షులు సింగని శ్యామ్ సుందర్, యాచమ నెని కిరణ్ బాబు,సంయుక్త కార్యదర్శి తిరుమల శంకర్ గౌరవ అధ్యక్షులు సయ్యద్ రసూల్ మాజీ అధ్యక్షులు వాసరి రవి ,ఏనుగంటి రవి, గంగాధర సురేష్, ఎద్దండి జితేందర్,ఓరుగంటి భీమ్ రాజ్,అందె రంజిత్,గన్నవరంగంగాధర్, ఎండి షాకీర్,ఇమ్మడి విజయ్ కుమార్, తుంపేటరా జు, గట్టుపల్లీ నరేష్,మాణిక్యం గంగాధర్, అనుపురం లింబద్రి గంట్యాల ప్రవీణ్ , బాపురపు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## రెపరెపలాడిన మువ్వన్నెల జెండాలు... ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు..





**అక్షరవిజేత మామడ:** మండలవ్యాప్తంగా అన్ని గ్రామాలలో విద్యార్థుల ప్రభాతభేరి, పతాకవిష్కరణలతో పండగ వాతావరణం నెలకొంది. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, పాఠశాలల్లో జాతీయ పతకాలను ఎగరవేశారు. సంస్కృతిక ప్రదర్శనలో చిన్నారుల వేషధారణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సంస్కృతీ సంప్రదాయాలను కళ్ళకు కట్టినట్టు తమ వేషధారణల ద్వారా ప్రదర్శించారు.

## ఎంపీ డబ్ల్యూ నాగిరెడ్డిపల్లి నడికూడ యాదయ్యకు

### బెస్ట్ ఎంప్లాయి అవార్డు అందించిన రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి



**అక్షర విజేత మహేశ్వరం :** మహేశ్వరం మండల పరిధిలోని నాగిరెడ్డిపల్లి గ్రామ పంచాయతీకి చెందిన మల్టీ పర్పస్ వర్కర్ ఎంపీ డబ్ల్యూ నడికూడ యాదయ్యకు 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి చేత 'బెస్ట్ ఎంప్లాయి అవార్డు' అందుకున్నారు. జిల్లా కార్యాలయంలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఈ గౌరవాన్ని యాదయ్య, అందుకున్నారు. గ్రామీణాంధ్ర పంచాయతీల సేవల్లో అసాధారణ పనితీరు, క్రమశిక్షణ, సమయపాలనలో యాదయ్య గుర్తింపు పొందారు. గ్రామ సుస్థిరాభివృద్ధి, ఆరోగ్య, పర్యావరణ కార్యక్రమాల్లో విశేషమైన కృషి చేసినందుకు ఈ అవార్డు లభించిందని కలెక్టర్ పేర్కొన్నారు. "పంచాయతీ సిబ్బంది గ్రామాల అభివృద్ధికి వెన్నెముక" అని ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా తమ గ్రామ పంచాయతీ సిబ్బందికి బెస్ట్ ఎంప్లాయి అవార్డు రావడంతో నాగిరెడ్డిపల్లి గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. "యాదయ్య గ్రామంలో అందరివాడు, స్నేహితుడు, సమస్యల పరిష్కారకుడు. ఈ గౌరవం మాకు గర్వకారణం" అని స్థానికులు అన్నారు. ఈ అవార్డు గ్రామీణ సిబ్బందిని ప్రోత్సహించేలా ఉందని, మరిన్ని ఇటువంటి విజయాలు రావాలని ప్రజలు ఆకాంక్షించారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కును లబ్ధిదారునికి అందజేసిన ఎమ్మెల్యే జీఎస్సార్



**అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి (జనవరి 26,) :** జయశంకర్ భూపాలపల్లి మంజూరునగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో రేగొండ మండల కేంద్రానికి చెందిన కురాకుల వెంకటేష్ కు రూ.1,50,000 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కును భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి పెద్ద అండగా నిలుస్తోందన్నారు. వైద్య చికిత్సలు, అత్యవసర పరిస్థితుల్లో పేద కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోకుండా ప్రభుత్వం సీఎంఆర్ఎఫ్ ద్వారా సహాయం అందిస్తోందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలను కోరారు.

## గౌరారం గ్రామపంచాయతీలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

### గ్రామ సర్పంచ్ లోకినేని హనుమంతరావు



**అక్షర విజేత పిట్లం 26 :** కామారెడ్డి జిల్లా పిట్లం మండలంలోని గౌరారం గ్రామపంచాయతీలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను గ్రామ సర్పంచ్ లోకినేని హనుమంతరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ జాతీయ జెండాను ఆవిష్కరించి, భారత రాజ్యాంగ విలువలు, దేశభక్తి ప్రాముఖ్యతపై మాట్లాడారు. దేశ స్వాతంత్ర్యానికి తమ ప్రాణాలను అర్పించిన మహానీయులను స్మరించుకుంటూ, ప్రతి పౌరుడు రాజ్యాంగాన్ని గౌరవిస్తూ బాధ్యతతో వ్యవహరించాలని పిలుపునిచ్చారు. అనంతరం గ్రామ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుపై గ్రామస్తులకు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ కార్యదర్శి, సిబ్బంది, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

## జామిని పాఠశాల లో ఘనంగా గణతంత్ర దినోత్సవం





**అక్షర విజేత ఆదిలాబాద్ టౌన్,:** సాత్నల,మండలంలోని ప్రాథమికోన్నత పాఠశాల జామిని లో గణతంత్ర దినోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. భారత రాజ్యాంగ నిర్మత డాక్టర్ బాబ సాహెబ్ అంబెడ్కర్, మహాత్మగాంధి తదితర మహానీయులకు పూల మాలలు నివాళులు అర్పించారు. జాతియ జెండా ను ఎగరవేసి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు డాక్టర్ బాబ సాహెబ్ అంబెడ్కర్, గాంధీ, సుభాష్ చంద్రబోస్, నేహ్రూ, భారత మాత, రైతు వేషధరణతో అందరిని అలరించారు. గ్రామ విధుల గుండా ర్యాలీ నిర్వహించారు. వివిధ ఆటల పోటీల్లో గెలుపోందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉప సర్పంచ్ మరియు వార్డు మెంటల్ లను సన్మానించారు. ప్రధానోపాధ్యాయులు శరత్ కుమార్ యాదవ్, జామిని సర్పంచ్ పెందూర్ ఇస్తారి, అమ్మ అదర్శ కమిటీ చైర్మన్ నైతం దేవు బాయి, జ్యోతి, జయశ్రీ, లక్ష్మణ్, దుస గంగన్న, పెంటపర్తి ఊశన్న, మూనహిద్, పోచ్చిరాం, గ్రామ పెద్దలు మోహన్, తానాజీ, రేణుక బాయి, సోము, అవినాష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## హరితవనం కాలనీలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**అక్షర విజేత, దుండిగల్ :-** నిజాంపేట్ బాచుపల్లి హరితవనం కాలనీ గణేష్ మండపం వద్ద 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ కార్పొరేటర్ విజయలక్ష్మి సుబ్బారావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ గౌరవాన్ని చాటారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశాల సరసన నిలబెట్టేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కృషికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. తీవ్రవాదాన్ని అణచివేయడం వల్ల కొన్ని సంఘ వ్యతిరేక శక్తులు కొత్త మార్గాలను ఎంచుకుని ప్రజల మధ్యే నివసిస్తూ సామాజిక శాంతి భద్రతలకు ముప్పుగా మారుతున్నాయని ఆమె పేర్కొన్నారు. ప్రజల ఆహార భద్రత, ఆరోగ్యం, విశ్వాసాలపై దుష్ప్రభావం చూపించేలా వ్యవహరించే అంశాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనుమానాస్పద అంశాలు గమనించిన వెంటనే కాలనీ అసోసియేషన్?కు లేదా పోలీసులకు సమాచారం అందించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. అనంతరం యువత ఉత్సాహంగా "భారత్ మాతాకీ జై", "వందేమాతరం" నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీతో కాలనీ మొత్తం దేశభక్తి వాతావరణంతో మార్మోగింది. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు కొండమ నాయుడు, సెక్రటరీ సుబ్బారెడ్డి, కృష్ణమోహన్, పవన్, సతీష్, రాము పాల్గొన్నారు.

## పెద్ద కోమటి పల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ ఆవరణలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు..




### జెండా ఆవిష్కరణ చేసిన గ్రామ కార్యదర్శి ఇంద్రసేన..

**అక్షర విజేత, జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి,( జనవరి 26) :** జయ శంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలం పెద్దకోమటి పల్లి గ్రామంలో గ్రామ కార్యదర్శి ఇంద్రసేన ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. గ్రామ కార్యదర్శి ఇంద్రసేన జెండా ఎగరవేశారు. ఈ సందర్భంగా వారు గ్రామ ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సప్పిడి ఇందిరా, వార్డ్ మెంబర్లు, గ్రామపంచాయతీ సిబ్బంది,గ్రామ పెద్దలు, అంగన్వాడీ టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

## అనాజీపూర్ గ్రామ పంచాయితీ, ఆవరణలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు ..

### జెండా ఎగరవేసిన సర్పంచ్ నిర్మల ఇస్త్రారి

**అక్షర విజేత: రాయపోల్ :** సిద్దిపేట జిల్లా, రాయపోల్ మండలం, అనాజీపూర్ గ్రామంలో గ్రామపంచాయతీ ఆవరణలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సర్పంచ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ నిర్మలాఇస్త్రారి జాతీయ జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ గ్రామ ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ అంకులుగారి వేణుగోపాల్ గౌడ్, వార్డ్ మెంబర్లు కంటాయపాలెం స్వాతీమారుతి, సోమని యాదగిరి, జెగ్గ కిషన్, ఎంకనోళ్ల స్వామి, అంకులుగారి మేఘనరాజు, వెంకని లక్ష్మీ, దాసరి సత్యనారాయణ, చిన్నోళ్ల స్వామి, రాచకొండ సంగీతరవి, కార్యదర్శి పూర్ణచందర్ రావు, కారోబార్ పారునంది కరుణాకర్, గ్రామ పంచాయతీ సిబ్బంది, విద్యార్థులు, పాఠశాల ఉపాధ్యాయులు ఉపాధ్యాయురాలు, అంగన్వాడీ టీచర్స్, ఆశ వర్కర్ లు,మహిళా సంగం సి. ఏ లు, మహిళా సంఘం వివో లు మరియు గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు బ్యాండ్ వితరణ చేసిన సర్పంచ్ నక్క బంగారయ్య యాదవ్



**అక్షర విజేత గోపాల్పేట, రేవల్లి :** వనపర్తి జిల్లా గోపాల్పేట మండల పరిధిలోని పొలికేపహాడ్ గ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాలలో సోమవారం నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో సర్పంచ్ నక్క బంగారయ్య యాదవ్ పాల్గొన్ని పాఠశాలకు తన సొంత డబ్బులు 10000/- రూపాయలతో గణతంత్ర పాఠశాలకు డ్రమ్ సెట్ వితరణ చేశారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు ఆటల్లో రాణిస్తూ, ఉన్నతంగా చదువుకొని జీవితంలో ఉన్నత స్థాయిలో స్థిరపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ జంపన్న,వాడు నెంబర్లు, గ్రామ పెద్దలు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గురుకులంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు








**అక్షర విజేత ఆదిలాబాద్ టౌన్:** అదిలాబాద్ జిల్లా కేంద్రంలోని తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల బాలుర కళాశాలలో 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా ప్రిన్సిపాల్ ఆర్. గోవర్ధన్, ఆధ్వర్యంలో జరిగాయి. ముందుగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ చిత్ర పటానికి నివాళులు అర్పించి,జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. కళాశాల ఆవరణ లో పరేడ్ నిర్వహించారు. ప్రిన్సిపాల్ గోవర్ధన్ ,అధ్యక్షతన వైస్ ప్రిన్సిపల్ ఎ.రాజేంద్రప్రసాద్,స్టార్ ఫిఫ్టీ కోఆర్డినేటర్ మారుతి శర్మ, మరియు ఉపాధ్యాయ సిబ్బంది గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్,మరియు పలువురు గిరి,ప్రకాష్,సతీష్ ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. ఎందరో మహానుభావుల త్యాగాల ఫలితంగా స్వాతంత్ర్యం సిద్ధించింది, వారి మేధోకృషితోనే అంబేద్కర్ కృషి వల్ల మన రాజ్యాంగం రూపుదిద్దుకుంది. ప్రపంచంలోనే గొప్ప ప్రజాస్వామ్య దేశంగా భారత దేశం వర్ధిల్లుతుండటం మనందరికి గర్వకారణం అని అన్నారు. ప్రపంచంలో నాలుగవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారతదేశం కొనసాగుతుంది. ప్రపంచ దేశాలు భారతదేశం వైపు చూస్తున్నాయి. వెనిజులా ఇరాన్ బంగ్లాదేశ్ , పాకిస్తాన్ వంటి దేశాలు యుద్ధాలతో, ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నాయి. అగ్ర రాజ్యం అయిన అమెరికా సైతం భారత్ వెంట పరస్పర సహాయ సహకార కోసం పయనిస్తున్నాయి. అని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు , స్టార్ ఫిఫ్టీ విద్యార్థినిలు ,మరియు బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 77 గణతంత్ర దినోత్సవ వేడుకలు









**అక్షర విజేత ఎర్రుపాలెం :** భారత రాజ్యాంగం మనకు కల్పించిన హక్కులు బాధ్యతలు దేశ సమగ్రత సార్వభౌమత్వానికి నిదర్శనమని ఆ దిశగా ప్రతి పౌరుడు బాధ్యతాయుతంగా మెలగాలని వక్తలు ఉద్ఘాటించారు. సోమవారం ఎర్రుపాలెం మండల కేంద్రమైన తాసిల్దార్ కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని తాసిల్దార్ మన్నే ఉషా శారద జెండా ఆవిష్కరణ చేసి మహనీయుల త్యాగాలను కొనియాడారు. స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై ఎం రమేష్ కుమార్,ఎంపీడీవో కార్యాలయంలో సురేందర్, వనరుల కేంద్రంలో ఎంఈఓ మురళీమోహన్, వ్యవసాయ కార్యాలయంలో బోయినపల్లి సాయి శివ ,పంచాయతీ కార్యాలయంలో సర్పంచి నంద్రు అశ్విని, కాంగ్రెస్ కార్యాలయంలో మండల అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి ,తెలుగుదేశం కార్యాలయంలో గూడూరు వెంకటేశ్వర రెడ్డి పలు విద్యాసంస్థల్లో, ప్రభుత్వ కార్యాలయాలలో ఘనంగా గణతంత్ర దినోత్సవ జండా వందన కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు

# రామచంద్రపురం లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**అక్షర విజేత పటాన్చెరువు :** 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని రామచంద్రపురం లో మహమ్మద్ నజీర్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు అనంతరం జాతీయ గీతాలాపనతో పాటు తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆలపించారు మహమ్మద్ నజీర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం అందరికీ సమాన హక్కులు కల్పిస్తుందని తెలిపారు ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడంతో ప్రతి ఒక్కరిది బాధ్యత అని చెప్పారు ఈ కార్యక్రమంలో షేక్ హబీబ్ షేక్ అలీ బాబా రాంజీ షేక్ సడక్ ఎన్ నరేందర్ డాక్టర్ ఎం ఎస్ రావు డాక్టర్ మల్లేష్ ఎండి జాంగిర్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా గణతంత్ర వేడుకలు

జాతీయ జెండాలను
ఆవిష్కరించిన మున్సిపల్ మాజీ
చైర్మన్ తుమ్మల పాండురంగ రెడ్డి



**అమీన్ పూర్ అక్షర విజేత :** గణతంత్ర దినోత్సవం సందర్భంగా అమీన్?పూర్? డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలలో ఏర్పాటుచేసిన కార్యక్రమాలలో మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగా రెడ్డి పాల్గొని జాతీయ జెండాఎగురవేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ నరసింహా గౌడ్, మాజీ కౌన్సిలర్లు కృష్ణ, కల్పన ఉపేందర్ రెడ్డి, కొల్లూరు చంద్రకళ గోపాల్, మంజుల ప్రమోద్ రెడ్డి, యూసుఫ్, మాజీ కో ఆప్షన్ సభ్యులు తలారి రాములు,యూనుస్ సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, దాసు యాదవ్,కొల్లూరు యాదగిరి, తుమ్మల ప్రభాకర్ రెడ్డి,తుమ్మల ప్రతాప్ రెడ్డి,యాదగిరి,యువ నాయకులు తుమ్మల రుష్వంత్ రెడ్డి,వివిధ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



# పెద్ద శంకరంపేట్ లో ఘనంగా 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు







**అక్షర విజేత, పెద్ద శంకరంపేట్:** పెద్ద శంకరంపేట్ మండలంలో 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో ఎమ్మార్వో శ్రీనివాస్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం సమర్పించారు. పేట పోలీస్ స్టేషన్?లో ఎస్? ఐ శంకర్, ఎంపీడీఓ క్రాంతి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం సమర్పించారు. ప్రభుత్వ కార్యాలయంలో సంబంధిత అధికారులు జాతీయ జెండాను ఎగర వేశారు. మండల వ్యాప్తంగా ప్రభుత్వ విద్యాసంస్థలు ప్రభుత్వ కాళాశాల ప్రైవేట్ విద్యా సంస్థలు ,రాజకీయ పార్టీ కార్యాలయాలు, వద్ద జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమాలు నిర్వహించారు. ఆయా సంస్థల ప్రతినిధులు, నాయకులు దేశభక్తి నినాదాలతో వేడుకల్లో పాల్గొన్నారు.దేశభక్తి వాతావరణంలో సాగిన ఈ వేడుకలు పెద్ద శంకరంపేట్ మండల మంతా పండుగ వాతావరణాన్ని సంతరించుకున్నాయి. ఈ కార్యక్రమాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, విద్యార్థులు, స్థానికులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# త్రివర్ణ పతాక రూపంలో కోటగుళ్ల గణపేశ్వరుడి అలంకరణ



**అక్షర విజేత ,గణపురం :** గణపురం మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లలో 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారంత్రివర్ణ పతాకం అలంకరణలో గణపేశ్వర స్వామిని కోటగుళ్ళ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా అలంకరించారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.

# 108 బెస్ట్ ఎంప్లాయ్ గా అవార్డును అందుకున్న పైలెట్ భూమయ్య




**అక్షర విజేత, పెద్ద శంకరంపేట్ :** మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట్ మండలం బుద్ధారం గ్రామానికి చెందిన పైలట్ భూమయ్య కు మరియు ఈఎంటి వీణ 108 బెస్ట్ ఎంప్లాయ్ గా అవార్డు అందుకున్నారు.జిల్లాస్థాయి ఉత్తమ సేవ పురస్కారాలు లభించాయి అత్యవసర సమయాల్లో ప్రాణాపాయం నుండి ప్రజలనుకాపాడుతున్న పైలెట్ భూమయ్య మరియు వీణలకు కలెక్టర్ రాహుల్ రాజ్ చేతుల మీదుగా మరియు ఎస్పీ మహేందర్ ఎమ్మెల్యే ఎమ్మెల్యే రోహిత్ రావు చేతుల మీదుగా అవార్డులు ప్రధానం చేశారు.వారి విశేష సేవలను గుర్తించి ఈ గౌరవం దక్కిందని జిల్లా కోఆర్డినేటర్ రవికుమార్ తెలిపారు.

# రిపబ్లిక్ డే వేడుకల్లో విద్యుత్ కార్మికుడికి ఘన సత్కారం

ఉత్తమ ప్రతిభ
అవార్డును అందుకున్న పెద్దశంకరపేట
విద్యుత్ ఆర్టిజన్ పందికొండ గోపాల్

**అక్షర విజేత మెదక్ :** భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని మెదక్ జిల్లా వ్యాప్తంగా సోమవారం ఘనంగా నిర్వహించిన రిపబ్లిక్ డే వేడుకల్లో ప్రభుత్వ ఉద్యోగుల ప్రతిభకు గుర్తింపుగా అవార్డుల ప్రదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దశంకరపేట సెక్షన్ కు చెందిన విద్యుత్ ఆర్టిజన్ పందికొండ గోపాల్ తన నిరంతర సేవలకు గుర్తింపుగా లిఉత్తమ ప్రతిభ అవార్డును మెదక్ జిల్లా కలెక్టర్ మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు చేతుల మీదుగా అందుకున్నారు. జిల్లా కేంద్రంలో నిర్వహించిన అధికారిక గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఈ అవార్డును ప్రదానం చేయగా విద్యుత్ శాఖలో పనిచేస్తున్న కార్మికులకు ఇది గర్వకారణంగా నిలిచింది. సాధారణ ఉద్యోగిగా మొదలై, ప్రజాసేవనే లక్ష్యంగా పనిచేస్తూ, నిరంతరం బాధ్యతాయుత సేవలు అందించిన పందికొండ గోపాల్?కు ఈ గుర్తింపు రావడం జిల్లా విద్యుత్ ఉద్యోగులు జిల్లా వ్యాప్తంగా హర్షాతిరేకాలకు దారి తీసింది. విద్యుత్ శాఖలో సేవే పరమావధిగా పందికొండ గోపాల్ ప్రస్తుతం పెద్దశంకరపేట సెక్షన్?లో విద్యుత్ ఆర్టిజన్?గా విధులు నిర్వహిస్తున్నారు. వర్షం, ఎండ, రాత్రి--పగలు అనే తేడా లేకుండా విద్యుత్ సరఫరా నిరంతరంగా కొనసాగేందుకు ఆయన చేసిన సేవలు అధికారుల ప్రశంసలను అందుకున్నాయి. విద్యుత్ సరపరలో అంతరాయం వచ్చినప్పుడు వెంటనే స్పందించడం, ట్రాన్స్ఫార్మర్ సమస్యలు, లో వోల్టేజ్, లైన్ బ్రేక్?డౌన్ వంటి క్లిష్ట పరిస్థితుల్లోనూ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా వినియోగదారుల సమస్యలను పరిష్కరించడం ఆయన ప్రత్యేకతగా నిలిచింది. పెద్ద శంకరిపేట మండల కేంద్రంలో. మరియు గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం ఏర్పడితే మొదట స్పందించేది గోపాల్ అని స్థానికులు చెబుతున్నారు. ఫోన్ వస్తే చాలు, సమస్య ఉన్న ప్రాంతానికి వెంటనే చేరుకుని పని పూర్తి చేసే వ్యక్తిగా ఆయనకు మంచి పేరు ఉంది. ప్రజల మనసుల్లో ప్రత్యేక స్థానం విద్యుత్ శాఖలో ఉద్యోగం అంటే కేవలం విధులు నిర్వహించడమే కాదు, ప్రజల అవసరాలను అర్థం చేసుకుని స్పందించడమే నిజమైన సేవ అని నిరూపించారు పందికొండ గోపాల్. రైతుల మోటార్ల సమస్యలు పంటకాలంలో ట్రిప్పింగ్ సమస్యలు వర్షాకాలంలో ప్రమాదకర పరిస్థితుల్లో లైన్ రిపేర్ పండుగ రోజుల్లో నిరంతర విద్యుత్ సరఫరా ఎలాంటి ప్రతి సందర్భంలోనూ ఆయన ముందుండి పని చేశారు. ముఖ్యంగా రైతాంగానికి ఇబ్బంది కలగకుండా రాత్రివేళల్లో కూడా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేసి సమస్యలు పరిష్కరించిన ఘటనలు అనేకం ఉన్నాయి. అధికారుల ప్రశంసలు పందికొండ గోపాల్ పనితీరుపై ఉన్నతాధికారులు పలుమార్లు ప్రశంసలు వ్యక్తం చేశారు. విధి నిర్వహణలో క్రమశిక్షణ, సమయపాలన, ప్రజలతో మృదువైన ప్రవర్తన, బాధ్యతాయుతమైన సేవా దృక్పథం ఆయనను ప్రత్యేకంగా నిలబెట్టాయి. ఈ అంశాలను పరిగణనలోకి తీసుకుని, రిపబ్లిక్ డే సందర్భంగా ఉత్తమ ప్రతిభ అవార్డుకు ఆయనను ఎంపిక చేసినట్లు అధికారులు తెలిపారు. మెదక్ జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు జిల్లా స్థాయి రిపబ్లిక్ డే వేడుకల్లో జాతీయ పతాకావిష్కరణ అనంతరం నిర్వహించిన అవార్డుల ప్రదాన కార్యక్రమంలో మెదక్ జిల్లా కలెక్టర్ పందికొండ గోపాల్కు ప్రశంసా పత్రం, మెమెంటోతో పాటు ఉత్తమ ప్రతిభ అవార్డును అందజేశారు. పెద్దశంకరపేట సెక్షన్ సహచరులు, లైన్మెన్లు జూనియర్ లైన్మెన్‌లు, ఆర్టిజన్లు గోపాల్?ను అభినందనలతో



ముంచెత్తారు.

# జ్ఞాన సేవా ఫౌండేషన్ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు









**అక్షర విజేత : రాయపోల్ :** సిద్దిపేట జిల్లా రాయపోలు మండలంలోని అనాజీపూర్ గ్రామంలో జ్ఞాన సేవా ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు, పతాక ఆవిష్కరణ ఘనంగా జరిగిందనీ, ఈ వేడుకల్లో భాగంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస పోటీలను నిర్వహించి ప్రథమ ద్వితీయ తృతీయ శ్రేణులవారీగా బహుమతులను ఇవ్వడం జరిగిందనీ, అదేవిధంగా గ్రామంలో వివిధ సేవా కార్యక్రమాలకు హాజరయ్యేటువంటి సామాజికవేత్తగా, సంఘ సేవకుడిగా ఉన్న కమ్మరి కిష్టయ్య ను సత్కారించుకోవడం జరిగిందనీ జన సేవా ఫౌండేషన్ అధ్యక్షులు డా. మారుతి స్వామి తెలియపరిచారు. ఇట్టి సందర్భంలో లయన్స్ క్లబ్, గజ్వేల్ వారిచే జ్ఞాన సేవ ఫౌండేషన్ సభ్యులైన నారాయణస్వామి, అనిల్ గౌడ్, అరవింద్ రెడ్డి, అరవింద్ గౌడ్, ప్రభాకర్, మనోజ్ గౌడ్ మరియు శ్రీకాంత్ లకు సన్మానము చేయడం జరిగింది.

# రెపరెపలాడిన మువ్వన్నెల జెండా







**అక్షర విజేత మహేశ్వరం :** 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ రోజు మహేశ్వరం నియోజకవర్గం కందుకూర్ పోలీస్ స్టేషన్‌లో సీఐ శ్రీ సీతారాం, జాతీయ జెండాను ఆవిష్కరించి, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు పరమేశ్, మహేందర్?, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు,

# ఘనంగా బిచ్కుందలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

ప్రభుత్వ కార్యాలయాలలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అధికారులు





**అక్షర విజేత బిచ్కుంద :** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆయా ప్రభుత్వ కార్యాలయాలలో ఘనంగా నిర్వహించారు. తాసిహల్దార్ కార్యాలయంలో తాహసిల్దార్ వేణుగోపాల్, పోలీస్ స్టేషన్ లో సిఐ రవికుమార్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో గోపాలకృష్ణ, ఎక్సైజ్ కార్యాలయంలో ఎక్సైజ్ సీఐ సత్యనారాయణ, మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ ఖయ్యూమ్ జాతీయ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన సందర్భంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకుంటున్నామని తెలిపారు. స్వతంత్ర ఉద్యమంలో పోరాడిన మహనీయులకు నివాళులు అర్పించి, స్వతంత్ర ఫలాలు భవిష్యత్ తరాలకు అందించే విధంగా రాజ్యాంగాన్ని పరిరక్షించుకుంటూ, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలంటే అందరూ ఐక్యంగా ఉద్భవించాలని పిలుపునిచ్చారు. ఎంతోమంది మహనీయుల త్యాగఫలంతోనే భారతదేశానికి స్వతంత్రం వచ్చిందని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆ మహనీయుల అడుగుజాడల్లో నడవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, సిబ్బంది, వివిధ రాజకీయ పార్టీ నాయకులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# టీయూడబ్ల్యూజే ఐజేయు నూతన కార్యవర్గం ఎన్నిక



**అక్షరవిజేత,రాయికల్ :** రాయికల్: పట్టణంలోని టియుడబ్ల్యూ-ఐజేయు నూతన కార్యవర్గాన్ని జిల్లా ప్రధాన కార్యదర్శి బెజ్జంకి సంపూర్ణ చారి,ఉపాధ్యక్షుడు గడ్డల హరికృష్ణ,కోశాధికారి సిరిసిల్ల వేణుగోపాల్ ఆధ్వర్యంలో టీయూడబ్ల్యూజే-ఐజేయు నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది..అధ్యక్షులుగా గుర్రాల వేణుగోపాల్,ఉపాధ్యక్షులుగా వాసరి రవి,ప్రధాన కార్యదర్శిగా నాగమల్ల శ్రీకర్,సహాయ కార్యదర్శిగా గంగాధర్ సురేష్,కోశాధికారిగా మచ్చ శేఖర్,కార్యవర్గ సభ్యులుగా వాసం లింబాద్రి,అనుపురం లింబాద్రిగౌడ్, తీగుల్ల గోపి,ఎద్దండి జితేందర్, ఓరుగంటి భీమరాజు,అందే రంజిత్ కుమార్ లను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యుజే-ఐజేయు జిల్లా కార్యవర్గ సభ్యులు నాగిరెడ్డి రఘుపతి,పాత్రికేయులు సింగిడి శంకర్,ఎనుగంటి రవి,పటేల్ నరేందర్, బొంగోని శ్రీనివాస్,సింగని శ్యాంసుందర్, గన్నవరం గంగాధర్, ఉరుమడ్ల సంజీవ్, మామిడిపల్లి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# అటవీ శాఖ బీట్ అధికారిపై దాడి

ఇరు వర్గాలు పోలీస్ స్టేషన్ లో కేసులు
జిల్లా ఆస్పత్రికి ఎఫ్బిఓ తరలింపు



**అక్షర విజేత ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో చీఫ్:** కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా స్థానిక రేంజ్ పరిధిలోని తక్కలపల్లి బీట్ అధికారిగా పనిచేస్తున్న ఆయాజ్ ను కొంతమంది పోడు సాగుదారులు దాడి చేసిన సంఘటన చోటుచేసుకుంది. రెబ్బెన రేంజ్ అధికారి బానేష్ తెలిపిన వివరాల ప్రకారం బీట్ అధికారి జంతు గణన చివరి రోజు పూర్తి చేసుకొని వస్తున్న క్రమంలో అటవీ శాఖకు కేటాయించిన 336 కంపార్ట్మెంట్ భూమిలో అక్రమంగా సాగు చేస్తున్న సప్ప రాజశేఖర్ అనే వ్యక్తిని భూమి సాగుదల నిలిపివేయాలని సూచించడంతో తాను బిఎస్ఎఫ్ జవాన్ ను అని తననే అడ్డుకుంటారా అని ప్రశ్నించినట్లు తెలిపారు. దీనికి వెంటనే బీట్ అధికారి భూమికి సంబంధించిన పత్రాలతో తహసిల్దార్ కు దరఖాస్తు చేసుకోవాలని వారు జైంట్ సర్వే చేస్తారని సూచించగా సదరు సాగుదారుడు అంగీకరించలేదన్నారు. ఈ క్రమంలో బీట్ అధికారి తిరిగి వస్తున్న నేపథ్యంలో పక్కనే ఉన్న పోడు సాగుదారుని మామ పుప్పాల రమేష్, తల్లి లక్ష్మీతో కలిసి బీట్ అధికారిపై విచక్షణ రహితంగా దాడి చేశారని తెలిపారు. విషయం తెలియగానే అక్కడికి చేరుకొని బీట్ అధికారిని జిల్లా ఆసుపత్రికి చికిత్స కోసం తరలించగా పరిస్థితి తీవ్రతను బట్టి బెల్లంపల్లికి తరలించినట్లు తెలిపారు. అయితే ఇదే విషయంపై సాగుదారుడు తమపై అటవీ అధికారులు దాడులు చేస్తున్నారని తన తల్లికి గాయాలయ్యాయని తెలిపారు. ఇరు వర్గాలు ఒకరిపై ఒకరు పోలీస్ స్టేషన్ లో కంప్లైంట్ చేశారు. ఏది ఏమైనా విధి నిర్వహణలో ఉన్న వ్యక్తిపై సాగుదారులు దాడి చేయడం జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని నగరంలోని పలు ప్రభుత్వ, ప్రైవేట్, స్వచ్ఛంద కార్యాలయాల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. టీఎన్జీవో కార్యాలయంలో టీఎన్జీవో జిల్లా కార్యాలయ ఆవరణలో ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్, టిఎన్జీవో జిల్లా అధ్యక్షులు నాశెట్టి సుమన్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉద్యోగులకు, జిల్లా ప్రజలందరికీ 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. విధినిర్వాహణలో అంకితభావంతో విధులు నిర్వహించడం మూలాన రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రభుత్వ పథకాలు ప్రజల చెంతకు చేరుటలో ప్రభుత్వ ఉద్యోగుల ప్రముఖ పాత్ర అమోఘమన్నారు. ఇదే వరవడిని కొనసాగిస్తూ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.రాష్ట్ర అభివృద్ధికి వెన్నెముక అయినటువంటి ఉద్యోగుల పెండింగ్ లో గల సమస్యలను తీర్చే బాధ్యత ప్రభుత్వాలపైన ఉందని, ప్రభుత్వ ఉద్యోగుల పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ప్రభుత్వ మెడికల్ కళాశాల ఆవరణలో అడిషనల్ డీఎంఈ డా.ఎన్.క-ష్ణమోహన్ జాతీయ జండాను ఆవిష్కరించారు. ఉద్యోగులకు, సిబ్బంది 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్ డా.బి.వి.నాగమోహన్ రావు, జలగం తిరుపతిరావు, వైద్యులు డా.కిషోర్ కుమార్, రామాదేవి, మధుసూదన్, సూపరింటెండెంట్ పెద్దోళ్ళ నాగరాజు, గంగాధర్, సిబ్బంది గోవింద్, సాయి, బాబా రవిచందర్, గాయత్రి, జ్యోతి, యూజీ, పీజీ విద్యార్థులు పాల్గొన్నారు.

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com